ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కర్నూలు

మంగళవారం 29 ఆగస్టు 2017

16



వివరాలు లోపలి పేజీల్లో..
మరిన్ని ఫొటోలు సెంటర్‌స్ప్రెడ్‌లో..

భూమా కుటుంబం విజయానందం

ప్రగతికి పట్టం



నంద్యాలలో సంబరాలు

కౌంటింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ.. ఆర్వో, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

నంద్యాల ఉప ఎన్నికలో అధికారపార్టీ గెలుపు

రౌండ్ రౌండ్‌లో పరుగులు తీసిన సైకిల్

బ్రహ్మానందరెడ్డికి 27,466 ఓట్ల మెజార్టీ

సీఎం చంద్రబాబు సంక్షేమ బాటలో ఓటర్లు

వైసీపీ కంచుకోటలోనూ టీడీపీకి ఆధిక్యం

వైసీపీకి తీవ్ర పరాభవం

నోటాకు 1,216 ఓట్లు

నంద్యాల ఓటర్లు ప్రగతికి పట్టం కట్టారు. అధికారపార్టీపై ఓట్ల వర్షం కురిపించారు. చంద్రన్న సంక్షేమ బాటలోనే నడిచారు. జగన్ నవరత్నాలను తిరస్కరించారు. భూమా కుటుంబానికి బాసటగా నిలిచారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయభేరి మోగించింది. ఆ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి.. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై 27,466 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. భూమాకు 97,076 ఓట్లు వచ్చాయి. శిల్పా 69,610 ఓట్లతో సరిపుచ్చుకుని మధ్యలోనే వెళ్లి పోయారు. వైసీపీ కంచుకోటలో కూడా టీడీపీ పాగా వేసింది. కాంగ్రెస్ అభ్యర్థి 1,382 ఓట్లు మాత్రమే వచ్చాయి. బైరెడ్డి రాజశేఖరరెడ్డి రాయలసీమ వాదాన్ని బలంగా వినిపించినా ఆర్పీఎస్‌కు కేవలం 154 ఓట్లు వచ్చాయి.

మొత్తం పోలైన ఓట్లు 1,78,187.. పార్టీల వారీగా వచ్చిన ఓట్లు

భూమా బ్రహ్మానందరెడ్డి	టీడీపీ	97,076
శిల్పా మోహన్‌రెడ్డి	వైసీపీ	69,610
గడ్డం అబ్దుల్‌ఖాదర్	కాంగ్రెస్	1,382
భవనాశి పుల్లయ్య	ఆర్పీఎస్	154
కె.రాఘవేంద్ర	ఎస్పీ	75

ప్రజల భాషకు పట్టం

● వాడుక భాషకు ఎత్తిపట్టిన గొడుగు
● తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు
● నేడు తెలుగుభాషా దినోత్సవం

ఆత్మకూరు: పండితుల గ్రాంధికాన్ని తిరస్కరిస్తూ ప్రజల భాషకు పట్టం కట్టిన యోధుడు గిడుగు. వ్యవహారికమే జీవ భాష అనే నినాదంతో ఆయన జీవిత పర్యంతం కృషి చేశారు. నవర భాషకు లిపి రూపొందించా రు. గ్రాంధిక భాషావా దుల పాలిట పిడుగు అనే గుర్తింపు పొందారు. ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

గిడుగురామ్మూర్తి పంతులు శ్రీకాకుళం జిల్లాలోని పర్వాతాల పేటలో 1863 ఆగస్టు 29న వీర్రాజు, వెంకమ్మ దంపతులకు జన్మించారు. 1879లో మెట్రిక్యూలేషన్ పాసైన తర్వాత ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ.. మిగతా విద్యను కొనసాగించారు. తెలుగు



గిడుగు వెంకటరామ్మూర్తి

భాషా బోధన వ్యావహారికంలో ఉండాలన్న ఆయన ఆలోచనకు 1907లో ఉత్తర కోస్తా జిల్లాలకు స్కూళ్ల ఇన్‌స్పెక్టర్‌గా వచ్చిన జేఏ.యేట్స్ అనే ఆంగ్లేయుడి నుంచి మద్దతు లభించింది. అప్పటి ఏవీఎస్ కళాశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస అయ్యంగార్, గురజాడ అప్పారావు, యేట్స్, గిడుగు రామ్మూర్తి పంతులు కలిసి వ్యవహారిక భాషలో బోధనోద్యమానికి శ్రీకారం చుట్టారు. ఫలితంగా 1912-13 సంవత్సరంలో పాఠశాల ఫైనల్‌బోర్డు తెలుగు వ్యాసపరీక్షను గద్యంలో లేదా వ్యావహారిక భాషలో రాయవచ్చునని ఆదేశాలు జారీ చేసింది. అప్పటి నుంచి స్కూల్, కళాశాల పాఠ్యపుస్తకాలు వ్యవహారిక భాషలో వెలువడటం మొదలుపెట్టాయి. ఆ తర్వాత ప్రభుత్వం వేసిన ఓ కమిటీలో గ్రాంథిక వాదుల ఆధిపత్యంలో వ్యావహారిక భాషలో బోధనలు రద్దు చేసినా.. అనంతర కాలంలో పునరుద్దరించారు. తెలు గుభాషకు గిడుగు చేసిన సేవలకు గుర్తుగా ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకొంటున్నారు. ఉత్తరాంధ్ర అడ వుల్లోని సవరుల భాషను గిడుగు నేర్చుకుని దానికి వ్యాకరణం తయారు చేశారు. మద్రాసు ప్రభుత్వం గిడుగుకు రావుబహుద్దూర్ బిరుదు నిచ్చింది. గిడుగు రామ్మూర్తి 1940 జనవరి 22న మరణించారు. అయితే ప్రపంచీకరణ వల్ల తెలుగు మాధ్యమంలో కేవలం 27శాతం విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారు. ప్రభుత్వాలు సైతం ప్రాథమిక విద్యాస్థాయి నుంచే ఆంగ్ల పాఠశాలలను ఏర్పాటు చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

తెలుగు భాషాను విస్మరించడం దురదృష్టకరం



తెలుగు భాషను విస్మరించడం దురదృష్టకరం. తెలుగు ప్రజలు స్పందించాలి తెలుగు భాషాను కాపాడుకుందాం.

- విద్యాసాగర్, తెలుగు అధ్యాపకుడు, ఎస్ఎన్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల, వెలుగోడు

తెలుగులోనే సంతకం



తెలుగు పండితుడిగా 2000 ఏడాదిలో ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచి తెలుగులోనే సంతకాలు చేస్తున్నా. తెలుగులోనే అన్ని లేఖలు రాస్తున్నా. తెలుగుభాష మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తే తెలుగు మరింత అభివృద్ధి అవుతుంది.

- కలం ప్రహ్లాద, తెలుగు పాధ్యాయుడు, ఆదోని

తెలుగు భాషపై మమకారం తగ్గింది



పరభాష మోజులో పడి తల్లిదండ్రుల్లో సైతం నేడు అమ్మభాష పట్ల మమకారం తగ్గిపోతోంది. చాలా బాధాకరమైన విషయం. తెలుగు పండితుడిగా తెలుగు పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచుతున్నాం.

- కేసీ మల్లికార్జున, తెలుగు ఉపాధ్యాయుడు, దొడ్డనగేరి ఉన్నత పాఠశాల, ఆదోని మం.

తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తా



ప్రస్తుతం అంతా ఇంగ్లీష్ మయంగా మారిన తరుణంలో తెలుగుభాషకు జీవం పోసి బతికించుకోవాలి. కళాశాల దశ నుంచే తెలుగుభాషపై మమకారంతో తెలుగులోనే సంతకం చేస్తున్నా.

-రాజాజయచంద్రన్, తెలుగు ఉపాధ్యాయుడు, ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆలూరు

కోడిగుడ్డుపై భూమా బ్రహ్మానందరెడ్డి చిత్రం



కోడిగుడ్డుపై బ్రహ్మానందరెడ్డి చిత్రపటం

నందికొట్కూరు టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలు పొందిన భూమా బ్రహ్మానందరెడ్డి చిత్రపటాన్ని నందికొట్కూరు పట్టణానికి చెందిన కౌన్సిలర్, ప్రముఖ చిత్రకారుడు దేశెట్టి శ్రీనివాసులు చిత్రాన్ని వేశారు. కోడి గుడ్డుపై బ్రహ్మానందరెడ్డి ఫొటోతో పాటు అభివృద్ధికే మన మాఓటు అనే నినాదాన్ని పెన్సిల్‌తో రాసి సీఎం చంద్రబాబు నాయుడికి పంపిస్తున్నట్లు తెలిపారు.



కోడ్డు గుడ్డు పై అభివృద్ధికే మన ఓటు నినాదం

ఎందుకిలా జరిగింది..?

● వైసీపీ నేతల్లో అంతర్మథనం
● భారీ మెజార్టీని పసిగట్టడంలో వైఫల్యం
● జగన్, రోజాల ప్రచారం వికటించిందన్న భావన

నంద్యాల: ఉత్కంఠ రేపిన నంద్యాల ఉప ఎన్నికలో ఘోర పరాజయంతో వైసీపీ నేతలకు దిక్కుతోచడం లేదు. ఉప ఎన్నికలో ఓటమికి కారణాలను విశ్లేషించుకుంటూ వైసీపీ నేతలు అంతర్మథనంలో పడ్డారు. నామినేషన్‌కు ముందునుంచే పక్కా ప్లానింగ్‌తో అధికార పార్టీ కంటే ముందుగా వైసీపీ ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టింది. వైసీపీ ప్రచారం ప్రారంభించిన వారం రోజుల తరువాత టీడీపీ ప్రచార పర్వంలోకి అడుగు పెట్టింది. నామినేషన్ అనంతరం వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి తమ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకొని ప్రచారం చివరి రోజు వరకు అన్ని గ్రామాలు, పట్టణంలోని అన్ని వార్డుల్లో పర్యటించారు. వైసీపీ ఎమ్మెల్యే రోజా సైతం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ రెండు అంశాలూ వైసీపీకి కలిసి రాలేదని ఆ పార్టీ నేతలు గుసగుసలాడుకుంటున్నారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రిపై జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మంత్రి అఖిలప్రియ వేష ధారణపై రోజా చేసిన వ్యాఖ్యలు తమ పార్టీకి ప్రతికూలమ య్యాయని, ప్రజల్లో విపరీతమైన చర్చకు దారితీశాయని పేర్కొంటున్నారు. తల్లిదండ్రులు లేని భూమా బిడ్డలపై కక్షసాధించేందుకు జగన్ మోహన్ రెడ్డి నంద్యాలలో తిష్ట వేసి ప్రచారం చేశారని టీడీపీ నేతలు చేసిన ఆరోపణలకు ప్రజల్లో సానుకూలత లభించిందన్న అంచనాకు వారు వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు కేసులు, రౌడీషీట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో అమాయకులను వేధించారన్న టీడీపీ విమర్శలూ ఫలించాయని వైసీపీ భావిస్తోంది. బాధితులంతా వైసీపీకి వ్యతిరేకంగా పట్టణ, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. దీంతో వైసీపీ అభ్యర్థిపై వ్యతిరేకత మరింత పెరిగినట్లు అంగీకరిస్తున్నారు.

భారీ మెజార్టీని పసిగట్టలేక.. చతికిల పడి..

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి భారీ మెజార్టీ వస్తుందని వైసీపీ వర్గాలు పసిగట్టలేకపోయాయి. కేవలం తమ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, ఇతర ముఖ్య నేతల ప్రచారంపైనే ఆశలు పెట్టుకోవడంతో సీన్ రివర్స్ అయిందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఎక్కడైతే వైసీపీకి ఏకపక్షంగా పోలింగ్ జరిగి భారీ మెజార్టీ వస్తుందని ఆ పార్టీ నాయకులు భావించారో ఆ గ్రామాలు, ఆ వార్డుల్లో సైతం టీడీపీ హవా కొనసాగింది. మొదటి రౌండ్ నుంచి 19వ రౌండ్ (16వ రౌండ్ మినహా) వరకు టీడీపీ మెజార్టీ సాధిస్తూ వచ్చింది. గోస్పాడు మండలంలో 8 నుంచి 12 వేల మెజార్టీ వస్తుందని వైసీపీ నాయకులు అంచనా వేస్తూ వచ్చారు. అయితే మెజార్టీ రాకపోగా మండలం మొత్తంపైనా తెలుగుదేశం పార్టీకి 814 ఓట్ల మెజార్టీ రావడంతో వైసీపీకి షాక్ తగిలింది. నంద్యాల రూరల్‌లో సైతం మెజార్టీ వస్తుందని ఊహించిన వైసీపీ వర్గాలకు 6 వేలకుపైగా మెజార్టీ టీడీపీకి దక్కడంతో ఎందుకిలా జరిగిందని కారణాలను వెతుక్కుంటున్నారు. నంద్యాల పట్టణంలో 20 వేలకు పైగా మెజార్టీ వచ్చింది. అందులో 14 వేల మెజార్టీ 3 నుంచి 6 రౌండ్లల్లో వచ్చాయి. ఈ బూత్‌లన్నీ ముస్లిం మైనార్టీలు, బలిజ సామాజిక వర్గం ఎక్కువగా నివసించే వార్డు లవే. మిగతా వార్డుల్లో సైతం టీడీపీ ఆధిక్య త కొనసాగింది. వైసీపీకి మెజార్టీ వచ్చే ప్రాంతాలుగా అంచనా వేసిన బూత్‌లలో సైతం ఒకటి, రెండు మినహా అన్నింట్లో సైకిల్ జోరు కనిపించింది.

హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

కర్నూలు(స్పోర్ట్స్): మన జాతీయ క్రీడ హాకీ పేరు చెప్పగానే మేజర్ ధ్యాన్‌చంద్ పేరు గుర్తుకు వస్తుంది. హాకీ క్రీడా మాంత్రికుడిగా ఆయనకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ధ్యాన్‌చంద్ 1905 ఆగస్టు 29న రాజపుత్రుల వంశంలో అలహాబాద్‌లో జన్మించారు. తండ్రి సోమశేఖర్ దత్ సింగ్, ఆయన ఆర్మీలో సుబేదారుగా పని చేశారు. ధ్యాన్‌చంద్ పాఠశాల విద్యార్థిగా ఉన్న రోజుల్లో తాటి మట్టలతో హాకీ స్టిక్‌ను పాతగుడ్డలతో బంతిని తయారు చేసుకొని తన సహచరులతో హాకీ ఆడేవారు. 14వ ఏటనే హాకీలో ప్రతిభ కనబర్చి అందరిచే శభాష్ అనిపించుకున్నారు. ధ్యాన్‌చంద్ 1922లో ఆర్మీలో చేరారు. రాత్రుల్లో హాకీ ప్రాక్టీస్ చేయడంతో ఆయనకు చాంద్ అని పిలిచేవారు. 1922-26లో హాకీలో అత్యుత్తమ ప్రతిభ చాటి 1923లో భారతదేశ జట్టులో స్థానం పొందారు. 1925లో ఆర్మి ఆఫీసర్లు ఈయన ఆటను మెచ్చుకొని హాకీ మాంత్రికుడని పిలిచారు. 1926లో న్యూజిలాండ్ పర్యటనలో అద్భుతంగా ఆడి 100 గోల్స్ సాధించారు. 1928 మొదటి ఒలింపిక్‌లో మన దేశానికి బంగారు పతకం సాధించి పెట్టాడు. 1956లో భారత ప్రభుత్వం ధ్యాన్‌చంద్‌కు పద్మభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించింది. ఒలింపిక్సలో ఏడుసార్లు ఇండియాకు గోల్డ్ మెడల్ సాధించిన ధ్యాన్‌చంద్ జయంతిని కేంద్ర ప్రభుత్వం 1995 ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం ప్రకటించింది. కర్నూలు జిల్లాలో క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలను కలెక్టర్, ఎస్పీ, మంత్రులు సన్మానించి నగదు జ్ఞాపికలు ఇచ్చి గౌరవిస్తారు. అలాగే జిల్లాలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వారం ముందు అంతర్ పాఠశాలల బాల బాలికలకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి



ద్యాన్ చంద్

ఆగస్టు 29వ తేదీన సాయంత్రం విజేతలకు ట్రాక్‌షూట్, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సత్కరిస్తామని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే.జగన్నాథరెడ్డి తెలిపారు.

క్రీడాకారులను సత్కరిస్తాం

- జగన్నాథరెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి

వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన జిల్లా క్రీడాకారులను సత్కరిస్తాం. జిల్లా స్థాయిలో క్రీడాంశాలలో అంతర్ పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించాం. విజేతలకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తాం.

ధ్యాన్‌చంద్ సేవలు ప్రశంసనీయం

- డి.సుధీర్, జిల్లా హాకీ సంఘం కార్యదర్శి

భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ సేవలు చిరస్మరణీయం. ఆయన జయంతిని ఆగస్టు 29న క్రీడా దినంగా ప్రభుత్వం నిర్వహించడం హర్షణీయం. ఆయన స్ఫూర్తితో జిల్లాలో హాకీ క్రీడ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం.

అభివృద్ధికి పట్టం కట్టారు: కేఈ ప్రతాప్



డోన్: సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ టీడీపీ చేస్తున్న అభివృద్ధికి నంద్యాల ప్రజలు పట్టం కట్టారని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్ అన్నారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ నంద్యాలలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన భూమా బ్రహ్మానందరెడ్డి గెలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత మూడేళ్ల పాలనలో సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి అన్ని వర్గాల ప్రజలకు వాటి ఫలాలను అందిస్తున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ చేసిన ప్రయత్నాలను నంద్యాల ప్రజలు విజ్ఞత ప్రదర్శించి తిరస్కరించారన్నారు. నంద్యాలలోని 16, 17వ వార్డులకు తాను కూడా ఇన్‌చార్జి బాధ్యతలు చూశానని, ఈ గెలుపు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ టీడీపీ విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఎస్‌ఐ, అతని డ్రైవర్‌కు రెండేళ్ల జైలు, జరిమాన

కర్నూలు(లీగల్): సీజ్ చేసిన ఆటోను విడుదల చేయడానికి లంచం అడిగిన ఎస్‌ఐకి, లంచం తీసుకున్న అతడి డ్రైవర్‌కు జడ్జి జైలుశిక్ష, జరిమాన విధించారు. ఈ ఘటన కడప జిల్లాలో జరిగింది.

కడప జిల్లా వల్లూరుకు చెందిన సీహెచ్ శ్రీనివాసులు టాటా ఏస్ మేజిక్ ఆటోను ఆర్టీసీ ఎస్‌ఐ టి.రామచంద్రయ్య 2011 ఆగస్టు 13వ తేదీ సీజ్ చేసి జరిమానా విధించారు. రూ. 2 వేలు లంచం కూడా ఇవ్వాలని కోరడంతో శ్రీనివాసులు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు అదే ఏడాది ఆగస్టు 17వ తేదీ శ్రీనివాసులు రామచంద్రుడికి లంచం ఇచ్చేందుకు ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లాడు. ఆయన తన డ్రైవర్ టి.శ్రీనివాసులుకు డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో ఇచ్చాడు. వెంటనే ఏసీబీ అధికారులు రామచంద్రుడు, అతడి డ్రైవర్ శ్రీనివాసులును అరెస్టు చేశారు. కేసు విచారణలలో నేరం రుజువు కావడంతో కర్నూలు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి కె.సుధాకర్ రామచంద్రుడుకు రెండేళ్ల జైలు, రూ. 2 వేలు జరిమాన, అతడి డ్రైవర్‌కు రెండేళ్ల జైలు, రూ. 1000 జరిమాన విధించారు. ప్రాసిక్యూషన్ తరుపున పీపీ జీఎస్ రాంభగవాన్ వాధించారు.

కడుపు నొప్పితో విద్యార్థి ఆత్మహత్య


ఉరుకుందు (ఫైల్)

పత్తికొండటౌన్: కడుపు నొప్పి భరించలేక ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పత్తికొండ నాయిబ్రాహ్మణ కాలనీలో నివాసం ఉంటున్న నాగేష్, నాగమ్మల ఒక్కగా నొక్క కుమారుడు ఉరుకుందు (12) స్థానిక సెయింట్‌జోసెఫ్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. సోమవారం ఉదయం తల్లి పొలం పనులకు వెళ్లారు. తండ్రి బార్బర్ షాపునకు వెళ్లాడు. ఉరుకుందు బడికి వెళ్లకుండా ఇంటి తలుపులు వేసుకుని ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. మధ్యాహ్నం నాగమ్మ ఇంటికి తిరిగివచ్చారు. కొడుకును పిలిచినా పలకకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహాయంతో ఇంటి తలుపులు పగులగొట్టారు. ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని విగతజీవిగా కన్పించడంతో బోరున విలపించారు. ఎస్‌ఐ మధుసూదన్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు మృతి


అప్పటి రాష్ట్రపతి నుంచి జాతీయ అవార్డు అందుకుంటున్న చౌడయ్య (ఫైల్)

పత్తికొండ: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్‌బీ.చౌడయ్య (55) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. పత్తికొండకు చెందిన ఈయన మద్రో బాలుర పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. 2010లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. చౌడయ్యకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూనే తన ఇంటికి సమీపంలో ఉన్న చౌడమ్మ దేవాలయాన్ని సొంత ఖర్చుతో ఆధునికీకరించి ట్రస్టీగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మృతితో దేవాలయంలో నిర్వహించే జ్యోతుల ఉత్సవ కార్యక్రమాన్ని ఈ ఏడాది రద్దు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు
బీజీ మాదన్న గుండెపోటుతో మృతి


మాధన్న (ఫైల్)

ఎమ్మిగనూరు: సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న(76) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. కోర్టు కేసు విషయంలో ఆయన సోమవారం ఉదయం స్వగ్రామం తిమ్మాపురం నుం చి ఆదోని కోర్టుకు వెళ్లారు. పని ముగించుకోని సాయంత్రం ఇంటికి చేరుకున్న ఆయన పొలానికి వెళ్లి వచ్చారు. కొద్దిసేపటికే ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే ఎమ్మిగనూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ప్రత్యేక వాహనంలో కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు. విషయం తెలిసి సీపీఐ నాయకులు తిమ్మాపురానికి వెళ్లి ఆయనకు నివాళి అర్పించారు. మాధన్న భార్య లక్ష్మీదేవి ప్రస్తుతం కె. తిమ్మాపురం సర్పంచ్‌గా ఉన్నారు. మాదన్నకు కుమారుడు, కుమార్తె సంతానం. కడసారి చూపు కోసం మృతదేహాన్ని మంగళవారం పట్టణ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం వరకు ఉంచి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని పార్టీ నాయకులు తెలిపారు.



పురుగు మందు తాగి ఆత్మహత్య

మంత్రాలయం రూరల్: మంత్రాలయంలోని ఓ ప్రైవేట్ లాడ్జీలో ఉదయ్‌కుమార్‌రెడ్డి (53) ఆత్మహత్య చేసుకున్నాడు. నెల్లూరుకు చెందిన ఉదయ్‌కుమార్‌రెడ్డి ఈనెల 18న మంత్రాలయానికి వచ్చి ఓ ప్రైవేట్ లాడ్జీలో బస చేశాడు. సోమవారం మధ్యాహ్నం నుంచి గదిలోంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన యజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు గది తలుపులు పగలగొట్టారు. ఉదయ్‌కుమార్ రెడ్డి కూల్‌డ్రింక్ బాటిల్‌లో పురుగు మందు కలుపుకుని తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సిందని కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

తుగ్గలి: ఎదురెదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. మండలంలోని తుగ్గలి-జొన్నగిరి మార్గమధ్యలో జొన్నగిరికి చెందిన రమేష్ పత్తికొండ నుంచి వెళ్తుండగా, దేవనకొండకు చెందిన నవదీప్ గుత్తి నుంచి వస్తున్నాడు. అయితే ఎదురెదురుగా ఢీకొన్నారు. ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జొన్నగిరి ఎస్‌ఐ ఇన్‌చార్జి కేశవ్‌యాదవ్ తెలిపారు.

కారు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలు

ఆదోని(అగ్రికల్చర్): పత్తికొండ వైపు నుంచి వేగంగా వస్తున్న కారు ఆర్టీసీ కొత్త బస్టాండు రహదారిలో రాత్రి 10 గంటల సమయంలో ఇందిరానగర్ వాసులు లంకన్న, తాయమ్మపైకి దూసుకెళ్లింది. స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపడతామని పోలీసులు తెలిపారు.

ఓవర్‌లోడ్ ఇసుక ట్రాక్టర్లు సీజ్


సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

సి.బెళగల్: ఓవర్ లోడ్‌తో వెళ్లే ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి జరిమానా విధిస్తామని ఎస్‌ఐ శ్రీనివాసులు ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులకు హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామ సమీపాన తుంగభద్ర నది నుంచి ఇసుకను తరలిస్తున్న 8 ట్రాక్టర్లను సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు.

స్పృహ తప్పి వ్యక్తి మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురానికి చెందిన హుస్సేన్ బాషా (40) స్పృహ తప్పి సోమవారం రాత్రి కింద పడి చనిపోయాడు. ఇంట్లో తల నొప్పి రావడంతో కళ్లు తిరిగి కింద పడ్డాడు. కుటుంబసభ్యులు బేతంచెర్ల ప్రభుత్వాస్పత్రికి ఆటోలో తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు.



నౌమాన్ సోదరుడి మృతి పట్ల టీడీపీ నాయకుల సంతాపం

నంద్యాల(కల్చరల్): రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్, తెలుగుదేశం నంద్యాల మైనార్టీ నాయకుడు డాక్టర్ నౌమాన్ సోదరుడు ఎస్ఎండీ సల్మాన్‌ఖాన్ సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు చింతలపల్లె సుధాకర్‌రావు, మాజీ కౌన్సిలర్లు మిద్దె ఉసేని, రవికుమార్, సలాముల్లా, యూసుఫ్ బాష, కృష్ణారెడ్డి, పల్లెసుబ్బయ్య, చిలకల వెంకటేశ్వర్లు, తదితరులు సల్మాన్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గోస్పాడు మండలంలోనూ సైకిల్ హవా

● సంబరాల్లో నాయకులు, కార్యకర్తలు


శీలం భాస్కర్‌రెడ్డి ఇంటి వద్ద టీడీపీ నాయకుల ఆనందోత్సవం

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే గోస్పాడు మండలంలో మొదటి నుంచి తమకే ఆధిక్యం వస్తుందనుకున్న వైసీపీ నాయకులు సైకిల్ హవా కొనసాగడంతో షాక్‌కు గురయ్యారు. మండలం మొత్తం కలిపి టీడీపీ 814 మెజార్టీ సాధించింది. భారీ మెజార్టీ ఆశలు పెట్టుకున్న వైసీపీ ఆశలు ఆవిరి అయ్యాయి. వైసీపీకి దీబగుంట్ల గ్రామంలో మాత్రమే అత్యధికంగా 1498 ఓట్ల మెజార్టీ రాగా మిగిలిన గ్రామాల్లో సైకిల్ హవా కొనసాగింది. మండలంలోని గ్రామాలలో పార్టీల వారీగా పోలైన ఓట్లు, మెజార్టీ కింది విధంగా ఉన్నాయి.

సాంబవరంలో టీడీపీకి 927 ఓట్లు, వైసీపీకి 714 ఓట్లు రాగా టీడీపీ మెజార్టీ 213 సాధించింది. దీబగుంట్లలో టీడీపీకి 600 ఓట్లు, వైసీపీకి 2098 ఓట్లు రాగా వైసీపీకి 1498 ఓట్ల మెజార్టీ వచ్చింది. కానాలపల్లెలో టీడీపీకి 753 ఓట్లు, వైసీపీకి 527 ఓట్లు రాగా టీడీపీకి 226 ఓట్లు మెజార్టీ వచ్చింది. నెహ్రూనగర్‌లో టీడీపీకి 287 ఓట్లు, వైసీపీకి 500 ఓట్లు రాగా వైసీపీకి 213, ఎస్‌నాగులవరంలో టీడీపీకి 282 ఓట్లు, వైసీపీకి 353 ఓట్లు రాగా వైసీపీకి 71 ఓట్లు మెజార్టీ వచ్చింది. ఎం.చింతకుంట్లలో టీడీపీకి 565 ఓట్లు, వైసీపీకి 338 ఓట్లు రాగా టీడీపీకి 227 ఓట్లు, జూలేపల్లెలో టీడీపీకి 1070 ఓట్లు, వైసీపీకి 566 ఓట్లు రాగా టీడీపీకి 504 ఓట్ల మెజార్టీ వచ్చింది. పసురుపాడులో టీడీపీకి 698 ఓట్లు, వైసీపీకి 712 ఓట్లు రాగా వైసీపీకి 14 ఓట్లు మె జార్టీ వచ్చింది. తేళ్లపూరిలో టీడీపీకి 309 ఓట్లు, వైసీపీకి 209 ఓట్లు రాగా టీడీపీకి 100 ఓట్లు వచ్చాయి. రాయపాడులో టీడీపీకి 200, వైసీపీకి 230 ఓట్లు రాగా వైసీపీకి 30 ఓట్లు, ఎస్.కూలూరులో టీడీపీకి 169 ఓట్లు, వైసీపీకి 193 ఓట్లు రాగా వైసీపీకి 24 మెజార్టీ వచ్చింది. ఒంటివెలగల టీడీపీకి 472, వైసీపీకి 184 ఓట్లు రాగా టీడీపీకి 288 మెజార్టీ వచ్చింది. గోస్పాడులో టీడీపీకి 1394 ఓట్లు, వైసీపీకి 1100 ఓట్లు రాగా టీడీపీకి 294 ఓట్లు మెజార్టీ వచ్చింది. జిల్లెల్లలో టీడీపీకి 1705 ఓట్లు, వైసీపీకి 1198 ఓట్లు రాగా టీడీపీకి 507 ఓట్లు మెజార్టీ వచ్చింది. ఎం.కృష్ణాపురంలో టీడీపీకి 578 ఓట్లు, వైసీపీకి 627 ఓట్లు రాగా వైసీపీకి 49 ఓట్లు వచ్చాయి. యాళ్లూరులో టీడీపీకి 2807 ఓట్లు, వైసీపీకి 2453 ఓట్లు రాగా టీడీపీకి 354 ఓట్ల మె జార్టీ వచ్చింది.


కడప జిల్లా ఖాజీపేటలో భూమా బ్రహ్మానందరెడ్డి బంధువుల ఆధ్వర్యంలో సంబరాలు

నంద్యాల మండలంలోనూ సైకిల్ పరుగు

నంద్యాల టౌన్: నంద్యాల మండలంలోనూ సైకిల్ పరుగుపెట్టింది. మండలంలోని 20 గ్రామాలలో 38 వేల ఓటర్లుకాగా టీడీపీకి 21637 ఓట్లు, వైసీపీకి 15501 ఓట్లు వచ్చాయి. మిగిలిన ఓట్లు ఇతరులకు పోలయ్యాయి. ఇందులో టీడీపీకి 6132 మెజార్టీ సాధించింది. మండలంలో అత్యధికంగా అయ్యలూరు 1171 ఓట్లు టీడీపీ మెజార్టీ సాధించింది. పాండురంగాపురంలో వైసీపీకి 400ఓట్లు మెజార్టీ సాధించింది. నంద్యాల మండలంలో పాండురంగాపురం, హైస్కూల్ కొట్టాల వైసీపీకి మెజార్టీ సాధించగా మిగిలిన 18 గ్రామాల్లో టీడీపీ మెజార్టీ సాధించింది. ఇందులో టీడీపీ మెజార్టీ సాధించిన గ్రామాలిలా ఉన్నాయి. పోలూరు 118 ఓట్లు, మునగాల 50 ఓ ట్లు, రాయమాల్పురం 98 ఓట్లు, పులిమద్ది 382 ఓట్లు, భీమవరం 112, కొత్తపల్లెలో 278 ఓట్లు, బిల్లలాపురం 288 ఓట్లు, పెద్దకొట్టాల 1129 ఓట్లు, ఊడుమాల్పురం 77 ఓట్లు, పొన్నాపురం 786 ఓట్లు, చాబోలు 229, చాపిరేవుల 281, పుసులూరు 290, బ్రాహ్మణపల్లె 198, మిట్నాల 78, గుంతనాల 113, కానాల 1171, రైతునగరం 250, అయ్యలూరు 654 ఓట్లు టీడీపీ మెజార్టీ సాధించింది. రెండు గ్రామాలలో మాత్రమే పాండురంగాపురం 400, హైస్కూల్ కొట్టాల 46 ఓట్లు వైసీపీ మెజార్టీ సాధించింది. నంద్యాల మండలంలో టీడీపీ మెజార్టీ సాధించడం టీడీపీ నాయకుల్లో ఆనందం నెలకొంది.

చారిత్రక విజయం

ఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి


మాట్లాడుతున్న ఏవీ సుబ్బారెడ్డి

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి చారిత్రక విజయాన్ని అందించారని టీడీపీ నాయకుడు, ఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి అన్నారు. ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీ సాధించటంతో సోమవారం ఏవీ సుబ్బారెడ్డి నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీని గెలిపించారని అన్నారు. టీడీపీ విజయానికి రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు నిర్వహించిన ఎన్నికల ప్రచారం ప్రజల్లోకి చొచ్చుకొని పోయిందన్నారు. సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణ ఎన్నికల ప్రచారం ఎంతో ఉపయోగపడిందన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ, కృషి మరువలేనిదని కొనియాడారు. భూమా కుటుంబానికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని మరోసారి రుజువు చేశారని ఆయన పేర్కొన్నారు. త్వరలో కాకినాడలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భూమా కుటుంబాన్ని ప్రజలు ఆశీర్వదించి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి భారీ మెజార్టీ అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

● మహానందీశ్వరుడికి 101 టెంకాయలు సమర్పించిన నాయకులు


మహానందిలో టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకులు

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలవాలని మహానంది మండల టీడీపీ నాయకులు మహానందీశ్వరుడికి పూజలు నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు స్వామివారికి సమర్పించారు. స్థానిక టీడీపీ నాయకుడు భూమా సుబ్బరామయ్య ఆధ్వర్యంలో స్వామివారి ధ్వజ స్తంభం వద్ద టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా సుబ్బరామయ్య మాట్లాడుతూ టీడీపీ, వైసీపీపై 25 వేల ఓట్ల మెజార్టీతో గెలవాలని కౌంటింగ్ ప్రారంభంకంటే ముందు 6.30 గంటలకు టెంకాయలు సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, సాయిబాబా, వెంకటసుబ్బారెడ్డి, మద్దిలేటి, మౌలాలి, రామచంద్రుడు, రామయ్య పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు

ఆర్‌జీఎం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శాంతిరాముడు


కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు అని ప్రముఖ టీడీపీ నాయకుడు, ఆర్‌జీఎం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతిరాముడు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో టీడీపీ విజయోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా శాంతిరాముడు మాట్లా డుతూ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు మద్దతు అండగా నిలిచారని, చంద్రబాబుకు ప్రజలు అండగా నిలిచి పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. నంద్యాల నియోజకవర్గంలో దాదాపు 43 వేల మంది బలిజ ఓటర్లు ఉన్నారని, 85 శాతానికి పైగా టీడీపీ పక్షాన నిలబడ్డారని అన్నారు. బీసీ కమిషన్ నివేదిక రాగానే బలిజలను బీసీల్లో కలిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, టీడీపీ ప్రభుత్వంతోనే బలిజలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా సహకారం అందిందని అన్నారు. భవిష్యత్తులో కూడా టీడీపీ పక్షాన నిలబడతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు జ్వాలా తిరుమలేష్, గోరెంట్ల రామకృష్ణ, డీవీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనం


ఊరేగింపుగా తరలుతున్న గణనాథులు

గడివేముల: గడివేములలో సోమవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కుందూనదిలో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

పాణ్యంలో టీడీపీ కార్యకర్తల ర్యాలీ

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలవడంతో సోమవారం పాణ్యంలో కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో టీడీపీ జెండాలతో, మోటార్ సైకిళ్లపై వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద డప్పుల వాయిద్యాల మధ్య టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రతి పక్షాలకు ఓటర్లు ఓటుతో బుద్ధి చెప్పారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారాయణమ్మ, నాయకులు పుల్లారెడ్డి, సుభాన్, ఆదిశేషయ్య, రంగరమేష్, లాయర్ బాబు, నాగశేషుడు, ఇప్పా సుధాకర్, ఖాదర్, రఘురామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుపై హర్షం

నంద్యాల టౌన్/ పాణ్యం/గడివేముల: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపుపై పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

డబ్బుతో వచ్చిన వారికి బుద్ధి చెప్పారు



ఓటు కోసం నోటుతో వచ్చిన వైసీపీ నాయకులకు నంద్యాల నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పారు. డబ్బు రాజకీయాలు చేస్తూ నంద్యాల అభివృద్ధిని అడ్డుకున్న వారికి ఓటర్లు ఓటుతో తగిన విధంగా బుద్ధి చెప్పారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలు శాంతిని, అభివృద్ధిని కోరుకునేవారు కాబట్టి టీడీపీకి ఓటు వేసి గెలిపించారు.

- డుమావత్ నాయక్, నంద్యాల

శిల్పా రాజకీయ సన్యాసం తీసుకోవాలి



శిల్పా మోహన్‌రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకోవాలి. ఎన్నికల సమయంలో వైసీపీ ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన శిల్పా మోహన్‌రెడ్డి సన్యాసం తీసుకోవాలి. నంద్యాలను అభివృద్ధి చేయకుండా అవినీతి సొమ్ముతో రాజకీయాలు చేస్తున్నారు. నంద్యాల నియోజకవర్గ ప్ర జలు ఓటుతో తీర్పునిచ్చారు.

- అప్పాజీ, సంజీవనగర్, నంద్యాల

అభివృద్ధి నిరోధకులకు చెంపపెట్టు



నంద్యాల అభివృద్ధి నిరోధకులకు ఈ ఎన్నిక చెంపపెట్టు లాంటిది. శిల్పా సోదరులు నంద్యాల అభివృద్ధిని విస్మరించి రాజకీయ వ్యాపారం నిర్వహించడం వలన ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజలు అభివృద్ధి వైపు మొగ్గు చూపారు. టీడీపీ భారీ మెజార్టీతో గెలవడం సంతోషంగా ఉంది.

- శ్రీనివాసులు

జగన్ కోరిక నెరవేరింది



జగన్ ఎన్నికల ప్రచారంలో చేసిన విధంగా ఆయన కోరిక నెరవేరింది. జగన్ పదే పదే ధర్మానికి, న్యాయానికే ఓటు వేయాలని ప్రచారం చేశారు. దీంతో నంద్యాల ప్రజలు ధర్మానికి, న్యాయానికి ఓటు వేసి టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించారు. నంద్యాల ప్రజల అభివృద్ధి చేసే వారికి అండగా ఉంటారు.

- మద్దిలేటి,
శ్రీనివాస సెంటర్, నంద్యాల

నంద్యాలలో ధర్మమే గెలిచింది



నంద్యాల ఉప ఎన్నికలో ధర్మమే గెలిచింది. జగన్ కోరిన విదంగా ప్రజలు ధర్మానికే ఓటు వేశారు. వైసీపీ నాయకులు చేసిన కుట్రలను, మోసాలను ప్రజలు గుర్తించి టీడీపీకి ఓటు వేసి గెలిపించారు.

- చిందే నాగేశ్వరరావు, నంద్యాల

అభివృద్ధే గెలిపించింది



నంద్యాల ఉప ఎన్నిక గెలుపునకు అభివృద్ధే కారణం. సోమవారం జరిగిన ఉప ఎన్నిక కౌంటింగ్‌లో భారీ విజయం ముందే ఊహించిందే. వచ్చే 2019 ఎన్నికల్లోనూ టీడీపీ అధికారంలోకి వస్తుంది. ప్రతిపక్ష నేత జగన్ ఈ ఎన్నికల్లో ప్రత్యేక దృష్టి సారించినా ప్రజలు అభివృద్ధి వైపే మొగ్గు చూపారు.

- లాయర్‌బాబు,
టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి , పాణ్యం

వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు



నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు. సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధి, భూమా కుటుంబంపై ప్రజలు చూపిన అభిమానంతో టీడీపీ అఖండ విజయాన్ని సాధించింది. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక స్థానాలలో గెలుస్తోంది.

- రామచంద్రారెడ్డి,
టీడీపీ మండల సెక్రటరీ, గడివేముల

అభివృద్ధికి పట్టం కట్టారు



నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. నంద్యాలలో చేస్తున్న రోడ్ల విస్తరణ పనులు, చామకాలువ పనులు టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించారు. భూమా బ్రహ్మానంద రెడ్డి భారీ మెజార్టీతో గెలిచినందుకు చాలా ఆనందంగా ఉంది.

- మధుసూదన్‌గుప్త,
టీడీపీ మండల అధ్యక్షుడు, గడివేముల

గణనాథులకు ప్రత్యేక పూజలు

నంద్యాల(కల్చరల్): పట్టణంలో వినాయక మండపాలలో కొలువు తీరిన గణనాథులకు ప్రజలు, భక్తులు పూజలు నిర్వహించారు. అన్ని చోట్ల ఉదయం నుంచి స్వామి వారికి మంగళహారతులు, పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తున్నారు. కొన్ని మండపాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు రోజులుగా గణనాథులు పూజలందుకుంటున్నారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు



వినాయక ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

నంద్యాల(కల్చరల్): నంద్యాల పట్టణంలో గణేష్ మహోత్సవం ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి. మంగళవారం నిమజ్జనోత్సవానికి గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గత 4 రోజులుగా పూజలందుకున్న గణేష్ విగ్రహాల నిమజ్జనానికి పోలీసు యంత్రాంగం సమయత్తమైంది. ఆర్‌అండ్‌బీ, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖలు తమ పరిధిలోని పనులను వేగవంతం చేస్తున్నారు. చిన్న చెరువు కట్టవద్ద 3 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే బారికేడ్లను చెరువు వెంట ఏర్పాటు చేశారు. రాత్రి కూడా నిమజ్జనం చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు తగిన దీపాలంకరణ పనులు చేస్తున్నారు. ఆర్‌అండ్‌బీ విభాగం చెరువు కట్ట మీద జారిపోకుండా సన్నటి కంకరతో రోడ్డు వేస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి నిమజ్జనానికి తరలి వచ్చే వాహనాలకు గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల నుంచి విగ్రహాలను తరలించే వాహనాలు కల్పనా సెంటర్ నుంచి ఆంజనేయస్వామి గుడి మీదుగా గాంధీ చౌక్ నుంచి చెరువు కట్ట వద్దకు చేరుకునే ఏర్పాటు చేశారు.

టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రేమ జంటకు పెళ్లి

గడివేముల: టీడీపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రేమ జంటకు వివాహం జరిపించారు. గడివేములకు చెందిన మహబూబ్‌బాషా, ఆదే గ్రామానికి చెందిన తస్లీన్ గత కొద్ది సంవత్సరాల నుంచి ప్రేమించుకుంటున్నారు. వారి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో టీడీపీ నాయకులను ఆశ్రయించారు. దీంతో టీడీపీ నాయకులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్లికి ఒప్పించి వారికి పెళ్లి చేశారు.

భక్తి శ్రద్ధలతో గణపతి హోమం



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

నంద్యాల(కల్చరల్): పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపంలో గణేశ్ ఉత్సవాలలో భాగంగా సోమవారం గణపతి హోమం సురేష్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సామూహిక అర్చనలు విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అనంతరం బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపం నిర్వాహకుడు కశెట్టి కృష్ణమూర్తి దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. దుద్దేల సురేష్‌బాబు, నారాయణ కుమార్, సముద్రాల జయరామ సుబ్బయ్య, కశెట్టి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన

తుగ్గలి నాగేంద్ర

నంద్యాల: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర సోమవారం కలిశారు. నంద్యాల ఎన్నికల ఫలితాలపై సీఎం చంద్రబాబు అభినందించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలో ప్రతి ఒక్కరూ ప్రణాళికా బద్ధంగా విజయం కోసం పని చేశారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా టీడీపీ విజయ బావుటా ఎగుర వేసేందుకు కృషి చేయాలని సీఎం పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.



తుగ్గలి నాగేంద్రను అభినందిస్తున్న సీఎం

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

● సీఎం అభిమానాన్ని మరువలేం
అందరికీ కృతజ్ఞతలు
● మంత్రి అఖిలప్రియ,
నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

ఆళ్లగడ్డ: ప్రజలు, ఓటర్ల నమ్మకాలను వమ్ము చేయమని, సీఎం చంద్రబాబునాయుడు తమ కుటుంబంపై చూపిన అభిమానాన్ని మరువలేమని పర్యాటకశాఖ మంత్రి అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో అఖండ మెజార్టీతో నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన భూమా బ్రహ్మానందరెడ్డి, మంత్రి అఖిలప్రియ నేరుగా నంద్యాల నుంచి కడప రోడ్డులోగల భూమా దంపతుల ఘాట్ల వద్దకు సోమవారం చేరుకున్నారు. అక్కడ భూమా దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ పెదనాన్న వీరశేఖర్‌రెడ్డి, అమ్మా నాన్నలు భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిల ఆశయాలకు అనుగుణంగా నంద్యాల ప్రజలు ఉప ఎన్నికలో ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. భూమా దంపతులు మన మధ్య లేక పోయినప్పటికీ వారు జీవించినట్లుగానే ఆళ్లగడ్డ, నంద్యాల ప్రజలు భావించి ఓట్లు వేశారని అన్నారు. నంద్యాల అభివృద్ధిని విడనాడమని, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్యులు, నంద్యాల ఎంపీ ఎస్పీవైరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆయన సతీమణి సుజల, టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల కౌన్సిలర్లు, టీడీపీ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే నౌమన్, టీడీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో తమ వెంట నడుస్తున్న ప్రతి కార్యకర్తకు, నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టీడీపీ విజయానికి కృషి చేసిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలని అన్నారు. కార్యక్రమంలో నంద్యాల రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ చక్రపాణిగౌడ్, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, చైర్‌పర్సన్ ఉషారాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

ప్రజలు టీడీపీవైపే..

● జగన్ నోటి దురుసుకు బుద్ధి చెప్పారు.
● శిల్పా సోదరులకు ఇక రాజకీయ సన్యాసమే
● వారికి నంద్యాలలో ఉండే అర్హత లేదు
● టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు(కార్పొరేషన్): ప్రతిపక్ష నేత జగన్ నోటి దురుసుకు ప్రజలు బుద్ధి చెప్పి, తాము టీడీపీ వైపే అని తీర్పు చెప్పారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంతో పార్టీ జిల్లా కార్యాలయంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యకర్తలు పెద్దఎత్తున బాణాసంచా పేల్చి ఆనందోత్సాహంతో చిందులు వేశారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు టీడీపీ వైపే ఉన్నారనడానికి నంద్యాల ఉప ఎన్నికే నిదర్శమన్నారు. ఎన్నికల ప్రచారంలో జగన్ నోటి దురుసుతో సీఎంను నడిబజారులో కాల్చాలి.. ఉరి తీయాలి.. మంత్రి ఆదినారాయణరెడ్డి నిక్కర్ విప్పుతా అంటూ పరుష పదజాలంతో మాట్లాడి తన నేర ప్రవృత్తిని రుజువు చేసుకున్నారన్నారు. జగన్ ఎన్ని ఆరోపణలు చేసినా నంద్యాల ఓటర్లు అభివృద్ధికే పట్టం గట్టారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష నాయకుని హోదాలో నంద్యాల ఉప ఎన్నికల్లో 15 రోజుల పాటు మకాం వేసి ప్రచారం చేయడం ఎక్కడా జరగలేదన్నారు. ఈ ఎన్నికను రెఫరెండంగా భావించి రాజకీయాల నుంచి తప్పుకోవాలని, లేనిపక్షంలో 2019 నాటికి వైసీపీ కనుమరుగుకాక తప్పదని సోమిశెట్టి స్పష్టం చేశారు శిల్పా సోదరులకు ఇక రాజకీయ సన్యాసం తప్పదని, వారు హిమాలయాలకు వెళతారో మరెక్కడికి వెళతారో నిర్ణయించుకోవాలని సోమిశెట్టి సూచించారు. ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యానం చేస్తామన్న శిల్పా సోదరులు మాట నిలబెట్టుకోవాలని సూచించారు. జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌ను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. 2019 ఎన్నికల్లో మళ్లీ అధికారం టీడీపీదేనన్నారు. శిల్పా సోదరులు మాటమీద నిలబడే వారైతే ఓటమికి నైతిక బాధ్యత వహించి రాజకీయాల నుంచి తప్పుకోవాలని రాజశేఖర్ కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఆకెపోగు ప్రభాకర్, అల్లాబకాష్, జంపాల మధుసూదన్‌రావు, గడ్డం రామకృష్ణ, పార్వతమ్మ, సుశీలమ్మ, నంద్యాల నాగేంద్ర, రవిచౌదరి, తిరుపాలుబాబు, హనుమంతరావుచౌదరి పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సోమిశెట్టి

ఇది 2019 ఎన్నికలకు నాంది



టీడీపీ కార్యాలయంలో మిఠాయిలు తినిపిస్తున్న సోమిశెట్టి

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నిక ఫలితం 2019 ఎన్నికలకు నాంది అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ ఎన్నిక వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రెఫరెండంగా మారాయని, 2019లోనూ టీడీపీదే అధికారమన్నారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి కృషికి ప్రజలు మద్దతు ఇస్తున్నారన్నారు. ఈ గెలుపు ముందే ఊహించిందన్నారు. భారీ మెజార్టీ అందించిన నంద్యాల ఓటర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. భూమా కుటుంబం నంద్యాల ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ దొరబాబు, ఎస్సీ కార్పొరేషన్ సభ్యుడు ఆకెపోగు ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ప్రగతికి పట్టం

- నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ జోరు
- రౌండ్ రౌండ్‌లో పరుగులు తీసిన సైకిల్
- భూమాకు 27,466 ఓట్ల ఆధిక్యత
- చంద్రబాబు సంక్షేమ బాటలో నంద్యాల ఓటర్లు

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల ప్రజలు అభివృద్ధిని గెలిపించారు. టీడీపీ ప్రభుత్వానికి బాసటగా నిలిచారు. ఆ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని 27,466 ఓట్ల మెజార్టీతో గెలిపించారు. వైసీపీని తిరస్కరించారు. నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం జరిగిన ఉప ఎన్నిక కౌంటింగ్‌లో ఆద్యంతం టీడీపీకి మెజార్టీ కనిపించింది. రౌండ్ రౌండ్‌కూ అధికారపార్టీ ఆధిక్యం కనబర్చింది. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డితో పాటు 15మంది బరిలో నిలిచారు. మొత్తం 2,18,858 ఓట్లకు గాను 1,78,187 ఓట్లు పోలయ్యాయి. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ, రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం ఓట్ల లెక్కింపు జరిగింది. 14 టేబుళ్లు, 19 రౌండ్లలో లెక్కింపు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగింది. ఈవీఎం యంత్రాలు కావడంతో 11.30 గంటలకే కౌంటింగ్ పూర్తి అవుతుందని అందరూ భావించారు. 255 పోలింగ్ కేంద్రాలు ఉండటంతో కౌంటింగ్ కాస్త ఆలస్యం అయింది. పోలైన ఓట్లలో టీడీపీకి 97,076 ఓట్లు రాగా, వైసీపీకి 69,610 ఓట్లు వచ్చాయి. భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్ల భారీ ఆధిక్యత సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్‌ఖాదర్ 1,382 ఓట్లు మాత్రమే దక్కించుకుని డిపాజిట్ కోల్పోయారు.

అభివృద్ధి వైపు అడుగులు

పట్టణ ఓటర్లు అభివృద్ధి వైపు అడుగులు వేశారు. 30 ఏళ్లుగా రోడ్ల విస్తరణ కోసం పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. భూమా నాగిరెడ్డి వైసీపీ నుంచి టీడీపీలో చేరిన సందర్భంగా ప్రధానంగా రోడ్ల విస్తరణ, 13వేల ఇళ్ల నిర్మాణం, వెలుగోడు నుంచి తాగునీటి పైపులైన్ నిర్మాణం చేయాలని సీఎం చంద్రబాబును కోరారు. ఆ పనులు మొదలుపెట్టే దశలోనే ఆయన మరణించారు. భూమా కలలు సాకారం కోసం సీఎం చంద్రబాబు, మంత్రి అఖిలప్రియ అభివృద్ధి అజెండాను అందుకున్నారు. పట్టణంలో దాదాపు రూ.1400 కోట్లతో పనులు చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్నీ కలిపితే రూ.2,135 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. హామీలతో సరిపుచ్చి ఉంటే ఓటర్ల తీర్పు ఎలా ఉండేదో..? అయితే హామీలతో సరిపెట్టకుండా చంద్రబాబు ఆయా పనులకు నిధులు, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి పనులను ప్రారంభింపజేశారు. కళ్ల ముందు జరుగుతున్న రోడ్ల విస్తరణ చూసి జనం జై కొట్టారు. ఓటు రూపంలో స్పష్టమైన ఆధిక్యతను అందించారు. దీంతో పట్టణంలోనే టీడీపీకి 20 వేల ఓట్లకు పైగా మెజార్టీ వచ్చింది. వైసీపీకి ఓటు బ్యాంకుగా భావించే సామాజికవర్గాలు సైతం సైకిల్ వెంట పరుగులు తీశారు. గ్రామాల్లోనూ ఇదేతీరు కనిపించింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఆయా గ్రామాల్లో పర్యటించి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, తాగునీటి పథకాలకు శంకుస్థాపన చేశారు. నిన్నటి దాకా గుంతల రోడ్లలో నడిచిన జనం బీటీ రోడ్లపై సైకిల్‌ను సగర్వంగా పరుగులు తీయించారు. వైసీపీకి మెజార్టీ వస్తుందనుకున్న గోస్పాడులోనే టీడీపీకి 800 పైచిలుకు, నంద్యాల మండలంలో 6వేల పైచిలుకు ఓట్ల మెజార్టీ దక్కించుకుంది.

నేతల వ్యాఖ్యలు తిరగబడ్డాయి

ఎన్నికల ప్రచారంలో వైసీపీ నేతలు చేసిన తీవ్ర వ్యాఖ్యలు తిరగబడి వారికే శులాల్లా గుచ్చుకున్నాయి. వైసీపీ అధినేత జగన్ చంద్రబాబుపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు సాధారణ ఓటరు జీర్ణించుకోలేదు. బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి 49 వేల ఓట్లకు ఒక్క ఓటు తగ్గిన మనం మగోళ్లం కాదు.. ఆడోళ్లమే అన్న వ్యాఖ్యలు మహిళల్లో ఆగ్రహాన్ని పెంచాయి. వైసీపీ ఎమ్మెల్యే రోజా మంత్రి అఖిలప్రియ వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలు సైతం విమర్శలకు తావిచ్చాయి. అధినేత మొదలుకుని ఆ పార్టీ నాయకులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సాధారణ ఓటరును ఆలోచింపజేశాయి. ఫలితంగా వైసీపీ భారీ నష్టాన్ని చవిచూడక తప్పలేదు.

కలిసొచ్చిన చంద్రన్న ప్రచారం

పోలింగ్‌కు మూడు రోజుల ముందు సీఎం చంద్రబాబునాయుడు 19, 20వ తేదీలలో నంద్యాల పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. ఏ కూడలికి వెళ్లినా జనం జేజేలు పలికారు. అప్పుడే టీడీపీ విజయం ఖాయమైంది. ఎక్కడా ప్రతిపక్షాలపై విమర్శల జోలికి వెళ్లకుండా.. ప్రతిపక్ష నేత జగన్ అనుచిత వ్యాఖ్యలు చేసినా వాటిపై స్పందించకుండా అభివృద్ధి అస్త్రంతో చంద్రన్న జనాన్ని మెప్పించారు. ఓటుతోనే ప్రత్యర్థిని ఖతం చేద్దామని పిలుపునిచ్చారు. ఆ పిలుపునందుకున్న ఓటర్లు చంద్రన్న బాటలో నడిచి ఓటుతో ప్రతర్థిని చిత్తు చేశారు. సీఎం చంద్రబాబు పర్యటించిన ప్రతివార్డులోనూ ఓట్లు గంపగుత్తగా పడ్డాయి. చంద్రబాబు ప్రసంగానికి ఓటర్లు ఆకర్షితులయ్యారు. అదే తరహాలో హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య ప్రచారం తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపి.. ఆ జోష్ ఓట్ల రూపేణా బ్రహ్మానందరెడ్డి భారీ గెలుపునకు నాంది పలికింది. మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, కాల్వ శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డి ఇక్కడే తిష్ట వేసి వ్యూహాత్మక ఎత్తులతో ప్రచార రథాలను నడిపించారు. టీడీపీ విజయంలో కీలకపాత్ర పోషించారు. మొత్తంగా టీడీపీ నేతల సమష్టి కృషి వైసీపీ కోలుకోలేని దెబ్బ తీసింది. అదే ఉత్సాహంతో రాబోయే ఎన్నికల్లో వేగాన్ని కొనసాగిస్తామని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.

ఖంగుతిన్న కాంగ్రెస్

రాష్ట్ర విభజనతో నవ్యాంధ్రకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్‌కు నంద్యాల ఓటర్లు డిపాజిట్ కూడా అందించలేదు. ముస్లిం మైనార్టీల్లో కాంగ్రెస్ పట్టు సడలలేదని భావించి ఆ సామాజిక వర్గానికి చెందిన గడ్డం అబ్దుల్‌ఖాదర్‌ను బరిలో దింపింది. గౌరవప్రదంగా 5 వేల నుంచి 10 వేల ఓట్లు సాధిస్తామని ఆ పార్టీ నేతలు అంచనా వేశారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి సుదీర్ఘ పాదయాత్ర చేశారు. కేంద్ర మాజీ మంత్రి సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ మంత్రి శైలజనాథ్, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి తదితర ముఖ్యనేతలు ప్రచారంలో పాల్గొన్నారు. అయినా ఆ పార్టీకి దక్కిన ఓట్లు కేవలం 1,383 మాత్రమే. నవ్యాంధ్రలో ఇప్పట్లో ఆ పార్టీ

అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు:

అభ్యర్థి	పార్టీ	వచ్చిన ఓట్లు
భూమా బ్రహ్మానందరెడ్డి	టీడీపీ	97,076
శిల్పా మోహన్‌రెడ్డి	వైసీపీ	69610
గడ్డం అబ్దుల్‌ఖాదర్	కాంగ్రెస్	1,382
అబ్దుల్ సత్తార్	బీసీయుఎఫ్	338
భవనాశి పుల్లయ్య	ఆర్పీఎస్	154
కె.రాఘవేంద్ర	ఎస్పీ	75
రావు సుబ్రమణ్యం	నవతరం	94
వి.రెడ్డప్ప	రాజ్యాధికారం	108
అబ్దుల్ మహబూబ్‌బాషా	అన్నవైఎస్సార్	400
ఎస్ఎల్ కాంతారెడ్డి	స్వతంత్ర	234
పి.గురువయ్య	స్వతంత్ర	122
నరసింహమాదిగ	స్వతంత్ర	802
బాలసుబ్బయ్య	స్వతంత్ర	289
ఎం.నాగనవీన్	స్వతంత్ర	789
ఎస్.రాఘవేంద్రరెడ్డి	స్వతంత్ర	483
నోటా	--	1231
మొత్తం పోలైన ఓట్లు		1,78,187

కోలుకోవడం అసాధ్యమేనని ఈ ఎన్నికల ద్వారా తేలిపోయిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఆదరణలేని రాయలసీమ వాదం

ప్రత్యేక రాయలసీమ జెండాను రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి భుజాన ఎత్తుకున్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ఓట్లు సాధించి ప్రత్యేక రాయలసీమ సెంటిమెంట్‌ను చాటాలని ఉప ఎన్నిక వేదికగా చేసుకున్నారు. ఇదే ప్రాంతానికి చెందిన మాజీ సర్పంచ్ భవనాశి పుల్లయ్యను బరిలో దింపారు. బైరెడ్డి రోడ్‌షో, ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు. రాయలసీమ వాదాన్ని బలంగానే వినిపించారు. అయితే ఆ పార్టీకి దక్కిన ఓట్లు కేవలం 154 మాత్రమే.

నాలుగో స్థానంలో నోటా

బరిలో 15 మంది అభ్యర్థులు ఉంటే పోలైన ఓట్లలో నాలుగో స్థానాన్ని నోటా ఆక్రమించింది. టీడీపీ, వైసీపీల తర్వాత కాంగ్రెస్ 1382 ఓట్లు దక్కించుకుని మూడో స్థానంలో నిలిస్తే.. 15 మంది అభ్యర్థులలో తమకు ఒక్కరూ నచ్చలేదని 1231 మంది ఓటర్లు నోటాకు ఓటు వేశారు.

నంద్యాల టౌన్: ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే టీడీపీ, వైసీపీ వర్గీయులు టీవీల ముందు అతుక్కుపోయారు. ఒక్కో రౌండ్ ఫలితం రావడం మొదలవ్వగానే అధికారపార్టీ వారిలో ఆనందం రెట్టింపు కాగా.. వైసీపీ వర్గీయుల్లో నిరుత్సాహం నింపింది. ప్రతి రౌండ్‌లో టీడీపీ ఆధిక్యం సాధించడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు మౌనంగా వీక్షించారు. మొదటి 16 రౌండ్ల తరువాత టీడీపీ భారీ మెజార్టీ ఖరారవ్వడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలకు సిద్ధమయ్యారు. టీడీపీ నాయకుల నివాసల వద్ద సందడి పెరిగింది. పద్మావతి నగర్‌లోని టీడీపీ కార్యాలయం

టీడీపీ సంబరాలు

- టపాకాయలు పేల్చిన కార్యకర్తలు
- టీవీలకు అతుక్కుపోయిన జనం

వద్ద ఎన్నికల లెక్కింపు జరుగుతుండగానే బాణాసంచా పేల్చారు. డ్రమ్స్ వాయిస్తూ కార్యకర్తలు చిందులు వేశారు. నిలువెల్లా పసుపు దుస్తులు ధరించి, పార్టీ జెండా చేతబట్టుకుని బంగి అనంతయ్య ఆకర్షించారు. పద్మావతి నగర్ రోడ్డుపై టీడీపీ కార్యకర్తలు స్వీట్లు పంచుతూ సందడి చేశారు. ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున బాణాసంచా పేల్చారు. ఆనందం పట్టలేక పలువురు కేకలు వేస్తూ నినాదాలు చేశారు. శోభా లాడ్జిలో దిగిన పలువురు టీడీపీ నాయకులు సందడి చేశారు. శ్రీనివాస సెంటర్, సంజీవ నగర్, నూనెపల్లెలో టీడీపీ కార్యకర్తలు బాణా సంచా కాల్చి సందడి చేశారు. అన్ని ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పండ్లు, స్వీట్లు పంచుకున్నారు.

రోడ్లు నిర్మానుష్యం..

కౌంటింగ్ నేపథ్యంలో సోమవారం ఉదయం 7 గంటలకే ప్రజలందరూ టీవీలకు అతుక్కుపోయారు. దీంతో పట్టణంలో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. హోటళ్లు, టీ స్టాల్స్, దుకాణాల వద్ద ప్రజలు టీవీలు చూస్తూ కనిపించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు స్థానిక లాడ్జిలలో రూమ్‌లు బాడుగలకు తీసుకొని టీవీలు చూశారు. పట్టణం, గ్రామాల్లో ఓటింగ్ తీరుపై జరిగిన ప్రత్యేక చర్చలను ఆసక్తిగా గమనించారు.

ఇలా సానుకూలత

- రోడ్ల విస్తరణ, ఇళ్ల నిర్మాణం..
- కుందూ, చామకాలువ పూడికతీత..
- పట్టణంలో 20 వేలకు పైగా మెజార్టీ
- గ్రామాల్లో సైతం సైకిల్ హవా

నంద్యాల: నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. నంద్యాల ప్రజలు ఆశించిన రూ.కోట్ల పనులు ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపట్టింది. దీంతో ప్రజల నుంచి భారీ మద్దతు వచ్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున గెలిచిన భూమా నాగిరెడ్డి.. తదనంతరం పార్టీ వీడి టీడీపీలో చేరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని, అభివృద్ధికి బాటలు వేస్తానని, నంద్యాలలో అభివృద్ధి చేయలేకపోతే 2019 ఎన్నికల్లో పోటీ చేయనని భూమా నాగిరెడ్డి ప్రకటించారు. భూమా మరణానికి ముందు ప్రతిపాదించిన పనులన్నింటికీ ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారు. నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అభివృద్ధి పనులను ప్రారంభించడంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరిగిందని ఉప ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తోంది. నాలుగు దశాబ్దాలుగా రోడ్ల విస్తరణ సమస్య పట్టణ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఈ నేపథ్యంలో మొదటి ప్యాకేజీ కింద రూ. 68.50 కోట్లు, రెండవ ప్యాకేజీ కింద రూ.25.35 కోట్లతో రోడ్ల విస్తరణ చేపట్టారు. వారం రోజుల వ్యవధిలో గాంధీచౌక్ నుంచి సాయిబాబా సెంటర్ వరకు రోడ్ల విస్తరణ పనులు పూర్తి అయ్యాయంటే పనులు ఎంత వేగంగా జరిగాయో అర్థమవుతుంది. వరదలు వచ్చినప్పుడు పట్టణాన్ని ముంచెత్తే చామకాలువ, కుందూనదిలలో పూడిక తీశారు. ఎస్ఆర్‌బీసీ కాలనీ వద్ద 13 వేల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా శంకుస్థాపన చేశారు. వీటితోపాటు నంద్యాల గ్రామీణ ప్రాంతంల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు, నంద్యాల పట్టణానికి శాశ్వతంగా మంచినీటిని అందించేందుకు వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి చిన్న చెరువుకు భూగర్భ పైపులైన్ నిర్మాణం కోసం రూ. 140 కోట్లు మంజూరు చేశారు. నంద్యాలలో కాపు కళ్యాణ మండపానికి రూ.3 కోట్లు, కుందూపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.7 కోట్లు, షాదీఖానాల నిర్మాణానికి నిధులు, మసీదు మరమ్మతుకు నిధులు, ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలకు నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద రూ.కోట్లతో అభివృద్ధి పనులు.. ఇలా దాదాపు రూ. 1500 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేసి పనులు ప్రారంభించారు. విశాఖ, తిరుపతిల తరహాలో నంద్యాలను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు ప్రజలను మెప్పించడంలో సఫలమయ్యారు. ఇందుకు తగ్గట్టుగానే ఉప ఎన్నిక ఫలితాల్లో నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. ఎన్నికల ఫలితాల్లో నంద్యాల పట్టణంలోని 42 వార్డుల్లో 20 వేల 516 ఓట్ల మెజార్టీ టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి సాధించారు. నంద్యాల మండలంలో 6,136, గోస్పాడు మండలంలో 814 ఓట్ల మెజార్టీతో కలిపి మొత్తం 27,466 ఓట్ల భారీ మెజార్టీ సాధించారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి మెజార్టీ వస్తుందని అంచనా ఉన్న వార్డుల్లో సైతం టీడీపీ మెజార్టీ సాధించడం పరిశీలకులను విస్మయపరుస్తోంది.

వచ్చే రెండేళ్ళలో నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని, యుద్ధ ప్రాతిపదికన పనులన్నింటినీ పూర్తి చేస్తామని ఎమ్మెల్యేగా ఎన్నికైన భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ప్రగతికే పట్టం


వారసత్వ విజయం


బ్రహ్మానందరెడ్డి సతీమణి ప్రతిభ
మా ఆయన.. ఎమ్మెల్యే..


మీ ఆశీస్సులతో.. భూమా దంపతులకు నివాళి


దిక్కులు పిక్కటిల్లే సంబరం
ఆళ్లగడ్డలో భూమా ఇంటి వద్ద..


ఆశీర్వదించండి.. భూమా శేఖర్‌రెడ్డి సమాధి వద్ద


అన్నా విజయం నీదే..




హలో సార్.. గెలిచాం

ఉత్కంఠ వీడింది. వచ్చే సాధారణ ఎన్నికలకు ముందు సెమీ ఫైనల్‌గా భావించిన నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. నంద్యాల ఓటర్లు ప్రగతికి పట్టం కట్టారు. నంద్యాల, ఆళ్లగడ్డలో భూమా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు దిష్టి తీసి ఆహ్వానించారు. కొత్త ఎమ్మెల్యే అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అన్నకు అండగా నిలిచిన మంత్రి అఖిల, సోదరి మౌనిక, తమ్ముడు జగత్.. ఈ విజయంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.


నాన్న పేరు నిలబెట్టాలి


విజయం దిశగా నడక


ఇరుగు దిష్టి.. పొరుగు దిష్టి


మనం గెలిచేశాం.. ఆ.. అనూ..


ఫలితాన్ని ప్రకటిస్తున్న రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్


ఇదిగో.. గెలుపు పత్రం..


తియ్యటి విజయం.. మిఠాయి తినిపిస్తున్న మహిళ


పహారా.. హుషార్..


నంద్యాలలో టపాసులు పేలుస్తున్న అభిమానులు


పదవుల వ్యూహం ఫలించింది..


గెలుపు సందడి (ఆళ్లగడ్డలో భూమా ఇల్లు)


ఎమ్మెల్యేగా పుట్టిన రోజు... కేక్


ఇలా అయ్యిందేమిటి..? షాక్

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్‌**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్‌**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) మన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధ్రువాన్ని తరవాతి దాని దక్షిణ ధ్రువంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్ల అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధ్రువాన్ని ఉంచాల్సిన భూమి ధ్రువం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటీ ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం-------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధ్రువాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధ్రువాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధ్రువాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటీ డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) పాస్పర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటీ డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధ్రువం, మరో అయస్కాంత ధ్రువాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధ్రువసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధ్రువం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధ్రువం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధ్రువం ధ్రువసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/ 10^{4}$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi) (m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi) (m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu) (m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధ్రువం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధ్రువాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధ్రువసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధ్రువాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధ్రువం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధ్రువాల ధ్రువసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

‘చట్టాలపై అవగాహన పెంచుకోవాలి’

ఆళ్లగడ్డ: సమాజంలోని ప్రతి మనిషి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి నరేష్ అన్నారు. పట్టణంలోని సబ్‌జైలు ఆవరణంలో రిమాండ్ ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును సోమవారం నిర్వహించారు. రిమాండ్ ఖైదీగా ఉన్నవారు న్యాయవాదులను కేసులు వాదించేందుకు ఆర్థిక స్తోమత లేక పోతే ప్రభుత్వమే న్యాయవాదిని నియమిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీ దివాకర్, సబ్ జైలు సూపరింటెండెంట్ అజ్గర్‌హుసేన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

గెలుపు సంబరాలు

● నంద్యాలలో టీడీపీ విజయంపై హర్షం ● బాణసంచా కాల్చిన నాయకులు, కార్యకర్తలు

ఆళ్లగడ్డ: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందటంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. నంద్యాల ప్రజలు భూమా కుటుంబ సభ్యులను ఓటు వేసి గెలిపించినందుకు ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. భూమా కుటుంబానికి తిరుగులేని మెజార్టీ ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఉషారాణి, చాగలమర్రి టీడీపీ నాయకుడు గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించినందుకు సోమవారం చాగలమర్రి గ్రామంలో విజయోత్సవాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఘనంగా జరుపుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లను పంచి పెట్టారు. మాజీ సర్పంచ్ అన్సర్‌బాషా, టీడీపీ అధ్యక్షుడు అమీర్, ఎంపీటీసీ గయాజుద్దీన్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జమాలుద్దీన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మల్లేవేముల బస్టాండు సమీపంలో మిర్చి పూలమండి వద్ద టీడీపీ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, ఉసేన్‌పీరా, మాబువలి, వార్డు సభ్యుడు హమీద్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి విజయోత్సవాలు నిర్వహించారు. గాంధీబజార్, పెద్దమకానం, పలు వీధులలో టీడీపీ కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భూమా యువసేన సభ్యులు మాబులాల్, అజీం, నాగూర్‌వలి, బుర్రాన్‌ద్దీన్, ఇమామ్‌హుసేన్, గౌస్‌లాజం, బీసీ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, హమాలీ యూనియన్ సంఘం అధ్యక్షుడు గుత్తి నరసింహుడు నంద్యాల అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి, మంత్రి అఖిలప్రియకు అభినందనలు తెలిపారు.


దొర్నిపాడులో బాణసంచా కాలుస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఉయ్యాలవాడలో..

నంద్యాల ఉప ఎన్నికలో ఘన విజయం సాధించిన భూమా బ్రహ్మానందరెడ్డికి మండల నాయకులు అభినందనలు తెలిపారు. ఉయ్యాలవాడకు చెందిన బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, కూడాల నారాయణరెడ్డి, కార్యకర్తలు బ్రహ్మానందరెడ్డిని కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మండలంలోని హరివరం, తుడుమలదిన్నె, అల్లూరు, ఇంజేడు గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు బాణసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టుకున్నారు. బ్రహ్మానందరెడ్డి గెలవటంతో హర్షం వ్యక్తం చేశారు. న్యాయం, ధర్మం గెలిచాయని కార్యకర్తలు తెలిపారు.

రుద్రవరంలో..

టీడీపీ నాయకులు రుద్రవరంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కొల్లం పుల్లయ్య, మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండారు బాలరాజులు మాట్లాడుతూ ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తలు, నాయకుల్లో ఈ గెలుపు ఎంతో ఆనందం నింపిందన్నారు. భూమా కుటుంబంపై ఉన్న ఆదరాభిమానాలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధే టీడీపీ విజయానికి తోడ్పడ్డాయన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా పని చేసి టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి చేశారన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యోదులల బ్రహ్మానందరెడ్డి, యోదుల సుదర్శన్‌రెడ్డి, జంగ పెద్ద పుల్లారెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

దొర్నిపాడులో..

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు హర్షణీయమని దొర్నిపాడు టీడీపీ సొసైటీ అధ్యక్షుడు సిద్ధిసత్యం అన్నారు. అభివృద్ధే నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీని గెలిపించిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సహకారంతో మంత్రి అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆళ్లగడ్డ, నంద్యాలను అభివృద్ధి పరుస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బుర్రారెడ్డిపల్లె మాజీ సర్పంచ్‌అమరసాని నారాయణ, కాపు సంఘం మండల అధ్యక్షుడు పగడాల సుబ్బరాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు జిల్లా సుబ్బన్న, టీడీపీ నాయకులు ఏరువ ప్రసాదురెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త లింగుట్ల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


చాగలమర్రిలో..


రుద్రవరంలో విజయ సంకేతం చూపుతున్న నాయకులు, కార్యకర్తలు


చాగలమర్రిలో కేక్ తినిపిస్తున్న నాయకులు

కుందూనదికి జలకళ

ఉయ్యాలవాడ: మండలంలోని రూపనగుడి గ్రామ సమీపంలో ఉన్న కుందూ తీరం ఉధృతంగా ప్రవహిస్తోంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు చేరింది. నదీతీర ప్రాంతంలో ఉన్న రైతులు వరి పంటను సాగు చేయటానికి సిద్ధమయ్యారు. నారుమళ్లు వేసి 50 రోజులు దాటినప్పటికీ వరిసాగుపై మొగ్గు చూపుతున్నారు. 10 రోజుల క్రితం వర్షాలు పడక పోవటంతో రబీ సీజన్‌లో శనగ పంట సాగు చేసుకోవాలనుకున్న రైతులు కుందూకు నీళ్లు రావటంతో వరిసాగుపైనే మొగ్గు చూపుతున్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది

సారూ పట్టించుకోండి

చాగలమర్రి: కొద్దిపాటి వర్షానికే తమ వీధిలో వర్షపు నీరు నిలిచిపోయిందని కాలనీ వాసులు వాపోతున్నారు. చాగలమర్రి కొత్త ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయక పోవటంతో చిన్న వర్షం పడినా మురుగు నీరు నిలిచి దోమలు అధికమవుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ నీరు నిల్వ ఉండటం వల్ల జ్వరాల బారిన పడి అల్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల సమస్యల గురించి నాయకులు, అధికారులకు వినతి రూపంలో అందజేసినా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. తమ సమస్యలు ఇంకెవరికి చెప్పుకోవాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వర్షపు నీరు వీధుల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యల గురించి పట్టించుకోకపోతే ఆందోళన చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.


రోడ్డుపై మురుగును చూపుతున్న కాలనీవాసులు

'వ్యాధుల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు'

చాగలమర్రి: మీజిల్స్, రుబెల్లా తదితర వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ వైద్యశాఖ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తెలిపారు. చాగలమర్రి 7, 8, 10 అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఎమ్మార్ టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఇప్పటి వరకు 90 శాతం ఎమ్మార్ టీకాలు వేశామని తెలిపారు. సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఈ టీకాలు వేస్తామని తెలిపారు.

రహదారులు అధ్వానం

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు



అధ్వానంగా ఉన్న ఉమాపతినగర్‌కు వెళ్లే రహదారి



కొండాపురం గ్రామం రహదారిలో గుంతలు

దొర్నిపాడు: ఆళ్లగడ్డ నుంచి కోవెలకుంట్లకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేసీ కెనాల్ మలుపు నుంచి కొండాపురం గ్రామం వరకు 2 కి.మీ. సింగల్ రోడ్డు ఆర్‌అండ్‌బీ ఉంది. అలాగే ఎనిమిదిగాళ్ల మోరి నుంచి కంపమళ్ల మెట్ట వరకు దాదాపు 2 కి.మీ. మేర సింగల్ రోడ్డు ఉంది. ఈ రోడ్లపై భారీ వాహనాలు వెళ్లటంతో గుంతలుపడి వర్షపు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ రోడ్డుపై ప్రయాణించడానికి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అలాగే కేసీ కెనాల్ మలుపు వద్ద సూచిక బోర్డులు లేకపోవటంతో భారీ వాహనాలు ప్రమాదాలకు గురైన ఘటనుల కూడా ఉన్నాయి. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనాదారులు బెంబేలెత్తుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని వాహనదారులు వాపోతున్నారు. రహదారులు మాత్రం గుంతలు ఏర్పడి నీరు నిలిచి చిన్న చిన్న కుంటలను తలపిస్తున్నాయి.

పట్టించుకోని అధికారులు

ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ రహదారులు పట్టించుకోవటం లేదని విమర్శలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాంగ్‌మెన్‌లు రోడ్డుకు ఇరువైపులా నీరు నిల్వ ఉండకుండా కాలువల్లోకి వెళ్లేలా చూడాల్సి ఉంది. అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో సిబ్బంది కూడా పనులు సక్రమంగా నిర్వహించటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ద్విచక్రవాహనాలపై వెళ్లలేం



ఆర్‌అండ్‌బీ రహదారి గుంతలమయంగా మారింది. ద్విచక్రవాహనాలలపై వెళ్లలేని పరిస్థితి. అత్యవసర సమయాల్లో వెళ్లాలన్న రహదారి పూర్తిగా అధ్వానంగా ఉంది. కేసీ కెనాల్ మలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

- అమరసాని నారాయణ, మాజీ సర్పంచ్, బుర్రారెడ్డిపల్లె

ఒకే ఈతలో ఐదు మేక పిల్లలు

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో తుపాకుల లక్ష్మీనర్సయ్యకు చెందిన మేక ఒకే ఈతలో ఐదు మేక పిల్లలకు సోమవారం జన్మనిచ్చింది. సాధారణంగా మేకకు రెండు నుంచి నాలుగు మేక పిల్లలు ఒకే ఈతలో పుట్టడం జరుగుతుందని, ఐదు మేక పిల్లలు పుట్టడం అరుదని పశువైద్యాధికారి పుల్లయ్య తెలిపారు. 5 మేక పిల్లలు చూసేందుకు పలువురు రైతులు, పెంపకందారులు, గ్రామస్థులు తరలివచ్చారు.



మేక పిల్లలకు జన్మనిచ్చిన మేక

రైతులకు జింక్ పంపిణీ



రైతుల నుంచి వేలి ముద్రలు స్వీకరిస్తున్న ఎంపీఈవోలు

రుద్రవరం: మండలంలో వివిధ పంటలు సాగు చేసిన రైతులకు జింక్ పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో రైతుల నుంచి ఎంపీఈవోలు వేలి ముద్రలు స్కానింగ్ చేస్తున్నారు. నీటిలో కలిపి పిచికారి చేస్తే జింక్‌ను రైతులకు అందజేస్తున్నామని ఏవో తెలిపారు. గతంలో 30 టన్నులు ముడి జింక్‌ను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. జింక్ లోపం ఉన్న భూములకు మాత్రమే జింక్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. సేంద్రియ ఎరువులు పంటలకు శ్రేయస్కరమన్నారు. రైతులు రసాయనిక ఎరువులు విచ్చలవిడిగా వాడటం వల్ల భూముల్లో సారవంతం కోల్పోతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

'ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు'

చాగలమర్రి: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హెచ్ఎం రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చింతల చెరువు ఉన్నత పాఠశాల విద్యార్థిని రాజ్యలక్ష్మి ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో సోమవారం అభినందించారు. అనంతరం విద్యార్థినిని సన్మానించి బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణమూర్తి, మహబూబ్‌బాషా, ప్రసాద్, మనోజ్, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందేస్తున్న ఉపాధ్యాయులు

పారిశుధ్యం లోపిస్తే చర్యలు: ఎంపీడీవో

రుద్రవరం: గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో నీరజ హెచ్చరించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆమె అధికారులతో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపించినట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు. పైపు లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. మురికి నీరు నిల్వ ఉన్న చోట వేస్టుఆయిల్ చల్లించాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా పిచికారి చేయించాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఏఈ రామకృష్ణనాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నీరజ

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	అర్జున్‌రెడ్డి
శ్రీరామ మినీ:	మాయన్మార్
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	వీఐపీ-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	40
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	30
బీన్స్	40
కాకరకాయలు	30
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80

కూలిన మట్టి మిద్దెలు

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన పల్లె నరసింహ ప్రసాద్‌కు చెందిన మట్టిమిద్దె సోమవారం కూలిపోయింది. దీంతో రూ.లక్ష దాకా నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరాడు.



ఉయ్యాలవాడలో కూలిన మట్టి మిద్దె



చాగలమర్రిలో..

ఉయ్యాలవాడలో..

మండల కేంద్రంలో కూడూరు అమీర్ అహ్మద్ అనే వ్యక్తి మట్టి మిద్దె కూలిపోయింది. మూడు రోజులుగా ఎడతెరిపి లేనివర్షం కురుస్తోంది. పూర్తిగా నీటితో నిండిన మట్టి మిద్దె పైకప్పు కుంగి పోయింది. ఇంట్లోని ధాన్యం, వస్తువులు పాడైపోయాయి. మిద్దె కూలిపోవటంతో రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేడు రైల్వే డీఆర్ఎం కర్నూలుకు రాక

కర్నూలు(రూరల్): హైదరాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ మంగళవారం కర్నూలుకు రానున్నారు. తెల్లవారుజామున 5.30 గంటలకు డోన్‌కు వెళ్లి అక్కడి నుంచి 8 గంటలకు తిరిగి కర్నూలు బయలుదేరుతారు. మార్గమధ్యంలో పలు రైల్వేస్టేషన్‌లు, గేట్‌లను తనిఖీ చేస్తారు. ఉదయం 9 గంటలకు కర్నూలు రైల్వేస్టేషన్ చేరుకుంటారు. ఎస్‌ఎం కార్యాలయం, ఫ్లాట్‌ఫారమ్స్ శుభ్రత, వాటర్ సర్వీసు, రైల్వే కాలనీ, ఆసుపత్రిని తనిఖీ చేయనున్నారు. తనిఖీ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సికింద్రాబాద్‌కు బయలుదేరి వెళ్తారు.

సాగునీటి విడుదలపై నేడు నిర్ణయం

హాలహర్వి: తుంగభద్ర జలాశయం నుంచి సాగునీటి విడుదలపై టీబీపీ బోర్డు అధికారులు నేడు నిర్ణయం తీసుకోనున్నారు. ఏటా ఎల్లెల్సీ కాల్వ నుంచి జూలైలో నీటిని విడుదల చేసి వరి, మిరప, పత్తి పంటలకు సాగునీరు ఇచ్చేవారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, తుంగభద్ర జలాశయానికి ఆశించిన స్థాయిలో వరద నీరు చేరకపోవడంతో సాగునీటి విడుదలపై ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. మూడు సార్లు బెంగళూరులో ఏర్పాటు చేసిన ఐసీసీ సమావేశం వాయిదాలతోనే ముగిసింది. ప్రస్తుతం డ్యాంలో నీటి మట్టం 60 టీఎంసీలు ఉండగా ఇందులో 15 టీఎంసీలు తాగునీటికి, 45 టీఎంసీలు సాగునీటికి అనంతపురం, కర్నూలు, బళ్లారి జిల్లాల రైతులకు ఇవ్వాలి. దీంతో మంగళవారం జరిగే సమావేశంలో జిల్లాకు ఎన్ని టీఎంసీలు కేటాయించాలి, ఏ పంటలకు సాగునీరు ఇస్తామన్నది స్పష్టం కానుండడంతో రైతుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం తాగునీటి అవసరాలకు 400 క్యూసెక్కులను జిల్లాకు విడుదల చేశారు.

స్వైన్‌ఫ్లూ బాధితులకు వార్డు ఏర్పాటు

కర్నూలు(హాస్పిటల్): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు స్వైన్‌ఫ్లూ రోగుల కోసం వార్డు, కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ ఛైర్మన్‌గా పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ ఉంటూ కోఆర్డినేటర్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహులు, సభ్యులుగా సీఎస్ఆర్ఎంవో డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ శైలజ, డాక్టర్ ఇందిర, డాక్టర్ రమాదేవి, కైలాష్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ రామశివనాయక్, పి.మహేంద్రకుమార్, మైక్రోబయాలజీ డాక్టర్ సురేఖను ఎంపికచేశారు. తెలంగాణ, ఏపీలో స్వైన్‌ఫ్లూ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని సూపరింటెండెంట్ చెప్పారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌లో జిల్లా మూడో స్థానం

జిల్లాలో 44 డెంగ్యూ కేసులు: డీఎంహెచ్‌వో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌వో నరసింహులు

కర్నూలు(హాస్పిటల్): పిల్లల్లో తట్టు, రూబెల్లా నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయ డంలో జిల్లా మూడో స్థానంలో ఉందని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వై.నరసింహులు తెలిపారు. జిల్లాలో పిల్లలు 10.54 లక్షల మంది ఉన్నారని ఇప్పటివరకు 9.54 లక్షల మంది పిల్లలకు టీకాలు వేశామన్నారు. సోమవారం ఆయన వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో 44 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని చెప్పారు. సమావేశలో డీఐవో డాక్టర్ వెంకటరమణ, డీఎంవో డేవిడ్ రాజు, ఎస్‌వో ఉమామహేశ్వరరెడ్డి, డెమో ఎర్రంరెడ్డి, విజయరాజు పాల్గొన్నారు.

కర్నూలువ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	89	2828	4828
పొద్దుతిరుగుడు	5	2598	2598
ఉల్లి	6991	860	1920
కందులు	5	3060	3560

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	527	3367	5639
వేరుశనగ	233	2530	4829
ఆముదం	27	4132	4204
పొద్దుతిరుగుడు	3	2981	2981

ట్రాన్స్‌ఫార్మర్ల నాణ్యతపై తనిఖీ

సంతృప్తి వ్యక్తం చేసిన విద్యుత్ శాఖ డైరెక్టర్ పుల్లారెడ్డి



ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలిస్తున్న విద్యుత్ శాఖ డైరెక్టర్ పుల్లారెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్): షిర్డీసాయి, షీల్‌వెల్ కంపెనీల ట్రాన్స్‌ఫార్మర్ల నాణ్యతపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ పుల్లారెడ్డి, చీఫ్ ఇంజనీరు పీరయ్య, ఎస్‌ఈ భార్గవరాముడు సోమవారం స్థానిక విద్యుత్ భవన్ ఆవరణలోని ట్రాన్స్‌ఫార్మర్ల నాణ్యత్యను పరిశీలించారు. అనంతరం పుల్లారెడ్డి మాట్లాడుతూ నిబంధన ల ప్రకారం 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ లో అల్యూమినియం వైండింగ్ కాయిల్, 16 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ కాయిల్ వైండింగ్ ఉందని చెప్పారు. వాస్తవానికి అల్యూమినియం కాయిల్ సైజు కాపర్ కాయిల్‌కంటే పెద్దదిగా ఉంటుందని, దాన్ని 16 కేవీఏలో పెట్టేందుకు వీలుకాదన్నారు. కాపర్‌కు బదులుగా అల్యూమినియం వాడుతున్నారనడం అవాస్తవమన్నారు. 25 కేవీఏ స్థానంలో 16 కేవీఏ, 16 కేవీఏ స్థానంలో 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను మార్చేందుకు వీలు పడదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు రిపేరికి వస్తే 5 ఏళ్ల వరకు ఆ కంపెనీలే బాగు చేయాల్సి ఉంటుంద న్నారు. ఇకపై ఆయా కంపెనీలు వేసే సీలుతో పాటు విద్యుత్ సంస్థ సీలు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

డైరెక్టర్ వెంట డీఈఈలు ఉమాపతి, ప్రదీప్‌కుమార్, ఏడీఈలు రంగస్వామి, పులికొండ, ఏఈలు, ఆయా కంపెనీల ప్రతినిధులు సురేష్, నవీన్ ఉన్నారు.

15 మండలాల్లో వర్షం

● మంత్రాలయంలో 42 మి.మీ

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో ప్రస్తుతం రోజు వర్షాలు కురుస్తున్నాయి. ఆగస్టులో 135 ఎంఎం వర్షం నమోదు కావాల్సి ఉండగా శనివారానికి 161.9 ఎంఎం వర్షం కురిసింది. మంత్రాలయంలో 42.4 ఎంఎం, పగిడ్యాల 29, సీ.బెళగల్ 22.9, గూడూరు 22.4, కోసిగి 22.4, శ్రీశైలం 19.65, నందవరం 18, కల్లూరు 18.4, కొత్తపల్లి 12.2, నందికొట్కూరు 11.2 ఎంఎం వర్షం కురిసింది. మిగతా మండలాల్లో 8 నుంచి 9 ఎంఎం వర్షపాతం నమోదైంది.

తొలగనున్న కరెంటు ఇక్కట్లు

ఆర్అండ్‌బీ శాఖ ఎలక్ట్రికల్‌కు అప్పగింత

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో విద్యుత్ నిర్వహణ ఆర్అండ్‌బీ అధికారులకు అప్పజెప్పనున్నారు. అధికారులు ఇందుకు సంబంధించిన ఫైల్‌కు కలెక్టర్‌కు పంపారు. ఆయన అనుమతిస్తే విద్యుత్ నిర్వహణ బాధ్యత ఆర్అండ్‌బీ ఎలక్ట్రికల్ విభాగం చేతుల్లోకి వెళ్తుంది.

'నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి'

కర్నూలు(కల్చరల్): నవంబర్ 5న జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో తాహేరా సుల్తానా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్, ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు రూ.50లను ఎస్‌బీఐ కలెక్ట్ ద్వారా సెప్టెంబర్ 18 వ తేదీలోపు చెల్లించాలని, పరీక్ష వివరాలకు డీఈవో కార్యాలయం లేదా ప్రభుత్వ పరీక్షల కార్యాలయం వెబ్‌సైట్ www.bseap.orgలో చూడాలని విజ్ఞప్తి చేశారు.


రంగస్థలంలో నటసింహం లక్ష్మీనారాయణ

కర్నూలు (కల్చరల్): జిల్లాకు తొలి నంది అవార్డును సాధించిన ఘనత లక్ష్మీనారాయణకు దక్కుతుందని, రంగస్థలంలో ఆయన నట సింహంగా నిలిచిపోతారని పలువురు రంగస్థల కళాకారులు కొనియాడారు. సోమవారం జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆయన సంస్మరణ సభ నిర్వహించారు. కల్లూరులోని శ్రీరంగ మాధురి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు, విశ్రాంత తహసీల్దారు సయ్యద్ రోషన్ అలీ అధ్యక్షత వహించారు. తొలుత లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నటునిగా, దర్శకుడిగా అనేక పద్యనాటకాల్లో ప్రతిభ చూపిన లక్ష్మినారాయణ తనకు తానే పోటీ పడేవారని గుర్తు చేసుకున్నారు. కళారంగంపై మమకారంతో ఆయన తన జీవితకాలమంతా కళాసేవకే అంకితమయ్యారని, ఆయన లేని లోటు ఎవరూ పూడ్చలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దాసరి రంగముని, కోశాధికారి సి.అజయ్‌కుమార్, ప్రచార కార్యదర్శి పి. హనుమంతరాయ చౌదరి, సంగీత దర్శకుడు టీవీ జనార్ధన రెడ్డి, రంగస్థల నటులు డి.పుల్లయ్య, జీసీ సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అర్జున్ రెడ్డి, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, విజన్, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** వీఐపీ-2, విజన్, ఆనందో బ్రహ్మ, **భరత్ కాంప్లెక్స్:** లై, ఎ జెంటిల్‌మన్, ప్రతీకారం **విక్టరీ:** డీజే

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపాడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



టీడీపీకి కలిసొచ్చిన

భారీ ఓటింగ్ శాతం

● ప్రత్యర్థి పార్టీ అంచనాలు తారుమారు

● నంద్యాల పట్టణంతో పాటు గ్రామాల్లో సైతం సైకిల్ జోరు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించింది. భారీగా నమోదైన ఓట్ల శాతం తెలుగుదేశం పార్టీకి కలిసొచ్చింది. నువ్వా.. నేనా అన్నట్లుగా ఉత్కంఠ రేపినా.. నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలు ఏకపక్షంగా వచ్చాయి. నంద్యాల అర్బన్‌లో మొత్తం 159 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న 1,42,628 ఓట్లకు గాను 1,05,484 ఓట్లు పోలై 73.96 పోలింగ్ శాతం నమోదైంది. నంద్యాల రూరల్‌లో మొత్తం 57 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న 47,386 ఓట్లకు గాను 41,512 ఓట్లు పోలై 87.60 పోలింగ్ శాతం నమోదైంది. గోస్పాడు మండలంలో మొత్తం 39 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న 28,844 ఓట్లకు గాను 26,193 ఓట్లు పోలై 90.81 పోలింగ్ శాతం నమోదైంది. నియోజకవర్గంలోని మొత్తం 255 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న 2,18,858 ఓట్లకు గాను 1,73,189 ఓట్లు పోలై 79.13 పోలింగ్ శాతం నమోదైంది.

పెరిగిన ఓటింగ్ శాతంతో.. టీడీపీకి భారీ మెజార్టీ..

ఉప ఎన్నికలో భారీ ఓటింగ్ శాతం టీడీపీకి తిరుగులేని ఆధిక్యాన్ని కట్టబెట్టింది. కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచి టీడీపీ ఆధిక్యత కనబరిచింది. ఒక్క 16వ రౌండ్‌లో తప్ప మిగతా అన్ని రౌండ్లలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి పైచేయి సాధించారు. పెరిగిన ఓటింగ్ ఏ పార్టీకి కలిసొస్తుందో.. ఏ పార్టీకి నష్టం చేస్తుందో విశ్లేషకులు కూడా చెప్పలేని స్థితి ఉన్నింది. కానీ వైసీపీ మాత్రం అది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని, తమకే కలిసొస్తుందని భావించింది. కానీ ఓట్ల లెక్కింపులో సీన్ రివర్స్ అయింది. వైసీపీ తీవ్రంగా నష్టపోయినట్లు స్పష్టమైంది. తమకు అనుకూలమైన గ్రామాలు, అనుకూలమైన వార్డుల్లో సైతం వైసీపీ వెనుకబడింది. వైసీపీకి పక్కాగా మెజార్టీ వస్తుందని భావించిన కేంద్రాల్లో సైతం టీడీపీ ఊహించని విధంగా మెజార్టీ సాధించింది.

ఒక్క రౌండ్ మినహా.. టీడీపీ ఆధిక్యం..

విజయంపై వైసీపీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. 2019 ఎన్నికలకు ఇదే నాంది అని ప్రచారం చేసింది. అయితే ఫలితం వైసీపీ నోట్లో పచ్చి వెలక్కాయలా మారింది. మొదటి రౌండ్ నుంచే టీడీపీ హావా కొనసాగింది. మొదటి రౌండ్‌లో 1198, రెండో రౌండ్‌లో 1762, మూడో రౌండ్‌లో 3087, నాలుగో రౌండ్‌లో 3606, 5వ రౌండ్‌లో 3412, 6వ రౌండ్‌లో 3332, 7వ రౌండ్‌లో 547, 8వ రౌండ్‌లో 348, 9వ రౌండ్‌లో 879, 10వ రౌండ్‌లో 1486, 11వ రౌండ్‌లో 604, 12వ రౌండ్‌లో 1270, 13వ రౌండ్‌లో 1455, 14వ రౌండ్‌లో 987, 15వ రౌండ్‌లో 2289, 17వ రౌండ్‌లో 985, 18వ రౌండ్‌లో 506, 19వ రౌండ్‌లో 367 ఓట్ల మెజార్టీని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి సాధించారు. కేవలం 16వ రౌండ్‌లో మాత్రం వైసీపీ 654 ఓట్ల మెజార్టీని సాధించారు. మొత్తం 27,466 ఓట్ల మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించారు.

ప్రత్యర్థి పార్టీ అంచనాలు తారుమారు..

పెరిగిన ఓటింగ్ శాతంతో టీడీపీకి ఓటమి ఖాయమని వైసీపీ నాయకులు పోలింగ్ ముగిసిన నాటి నుంచి సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దీంతో బెట్టింగ్‌కు దిగేవారంతా వైసీపీ గెలుస్తుందంటకదా.. అన్న చర్చకు తెరలేపారు. ఈ ప్రచారాలతో టీడీపీ వర్గాల్లో సైతం ఎన్నికల ఫలితాలపై మొదట ఒకింత అనుమానాలు వ్యక్తమవుతూ వచ్చాయి. అయితే ఓట్ల లెక్కింపు మొదలవ్వగానే అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. భారీ ఓటింగ్ శాతం టీడీపీకి అనుకూలంగా సాగిందని తెలిసోయింది. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి భారీ మెజార్టీని కట్టబెట్టినట్లు తేటతెల్లమైంది. పెరిగిన ఓటింగ్ శాతంతో వైసీపీ కోలుకోలేని విధంగా నష్టపోయింది.

ఓటుతో కాల్చారు

● ప్రజాహితం కోరి చంద్రన్నకు పట్టం

● జగన్‌కు కోలుకోని షాక్

● టీటీడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే బీవీ



ఆంధ్రజ్యోతి - కర్నూలు: ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదని వైసీపీ అధినేత జగన్ అహంకారంతో మాట్లాడితే.. నంద్యాల ఓటర్లు విజ్ఞతతో జగన్‌ను ఓటుతోనే కాల్చేశారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం ఉహించినదేని అన్నారు. నంద్యాలలో ప్రచారానికి వెళ్లినప్పుడు.. ఇలా ప్రచారం చేయాల్సిన పని లేదని, చంద్రబాబు అభివృద్ధి చేస్తోంటే సహకరించాల్సిన ప్రతిపక్ష నాయకుడు జగన్ ఆయన్ను కాల్చండి.. ఉరి తీయండి .. అంటున్నారు.. ఆయనకు మేం ఓటుతో బుద్ధి చెబుతామన్నారని తెలిపారు. చంద్రబాబు పిలుపును అదుకొన్న నంద్యాల ప్రజలు ఓటుతోనే ఖతం చేశారని పేర్కొన్నారు. రాయలసీమ తన అడ్డా అని విర్రవీగే జగనకు కోలుకోని షాక్ అన్నారు. జగన్ నంద్యాల సందులు, గొందుల్లో తిరిగినా.. జనం తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. జగన్ 13 రోజులు నంద్యాలలో తిష్ఠవేసి నీతి, ధర్మం, న్యాయాన్ని గెలిపించమని కోరారని, నిజంగానే ఓటర్లు జగన్ చెప్పినట్లు నీతి, న్యాయం, ధర్మానికి ఓటు వేసి టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు.

నాడు బాబాయ్.. నేడు అబ్బాయ్

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో మూడున్నరేళ్లలో రెండు ఎన్నికలు జరిగాయి. రెండింటా శిల్పా మోహన్ రెడ్డి ఓటమి చవిచూశారు. 2014 సాధారణ ఎన్నికల్లో భూమా నాగిరెడ్డి చేతిలో, ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి చేతిలో ఆయనకు పరాజయం ఎదురైంది. ఈ రెండు ఎన్నికల్లో పార్టీలు వేరైనా శిల్పా, భూమా కుటుంబాలే తలపడ్డాయి. సాధారణ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా శిల్పా పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థిగా భూమా నాగిరెడ్డి బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో భూమాకు 82,194 ఓట్లు రాగా, శిల్పాకు 78,590 ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత భూమా టీడీపీలో చేరారు. ఆయన అకాల మరణంతో వచ్చిన ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డి బరిలో నిలిచారు. ఈ ఎన్నికలో భూమాకు 97,076 ఓట్లు రాగా శిల్పాకు 69,610 ఓట్లు వచ్చాయి. బాబాయి చేతిలో 3,904 ఓట్లతో తేడాతో, అబ్బాయ్ చేతిలో 27,466 ఓట్ల భారీ తేడాతో ఓడిపోయారు. 2004లో తొలిసారిగా శిల్పా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఫరూక్‌పై 48,677 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో భూమాకు అత్యంత సన్నిహితుడైన పీఆర్పీ అభ్యర్థి ఏవీ సుబ్బారెడ్డిపై 31,889 ఓట్ల ఆ ధిక్యంతో గెలుపొందారు. ఆ తర్వాత రెండు పర్యాయాలు ఓటమి చవిచూశారు.

అభివృద్ధికి పట్టం కట్టారు

●ఎంపీ ఎస్పీవై రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ ఎస్పీవైరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి, భూమా కుటుంబంపై ఉన్న అభిమానంతో టీడీపీకి భారీగా ఓట్లు వేశారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దగ్గరి నుంచి చిన్న కార్యకర్త వరకు పార్టీ గెలుపునకు కృషి చేశారని చెప్పారు. ఇది సమష్టి విజయమని, ఈ విషయంతో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని పేర్కొన్నారు. నంది గ్రూపు సంస్థల ఎండీ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ విజయంతో నంద్యాల అన్ని విధాల అభివృద్ధికి పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంది గ్రూపు సంస్థల డైరెక్టర్ సుజల, 37వ వార్డు కౌన్సిలర్ మామిడి ఉషారాణి పాల్గొన్నారు.

నోటాకు 1216 ఓట్లు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో నోటాకు 1216 ఓట్లు పోల్ అయ్యాయి. ఉప ఎన్నికలో మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 16వ స్థానంలో ఉన్న నోటాకు పోలైన ఓట్లు నాలుగో స్థానంలో ఉండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధాన పార్టీలు టీడీపీ, వైసీపీలతో పాటు జాతీయ పార్టీ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పోటీ పడ్డాయి. మూడేళ్ల అనంతరం పోటీలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన అంశంపై తప్పు జరిగిందని, భవిష్యత్తులో కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తామని ఆ పార్టీ అగ్రనాయకులు ప్రకటించారు. టీడీపీ, వైసీపీలకు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మైనార్టీ వర్గానికి చెందిన జి.అబ్దుల్‌ఖాదర్ పోటీ చేయడంతో ఓట్ల చీలిక ప్రభావం లాభిస్తుందని టీడీపీ, వైసీపీలు ఎవరికి వారు భావిస్తూ వచ్చారు. అయితే ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీని దిక్కుతోచని స్థితిలోకి నెట్టాయి. మూడో స్థానంలో కాంగ్రెస్ పార్టీ 1357 ఓట్లతో నిలిచింది. జాతీయ పార్టీ కాంగ్రెస్‌కు దీటుగా అభ్యర్థులు ఎవరూ నచ్చలేదంటూ ఓటర్లు నోటాకు ఏకంగా 1216 మంది ఓట్లు వేయడం విశేషం. మొదటి రౌండ్ నుంచి 19వ రౌండ్ వరకు ప్రతి రౌండ్‌లోనూ నోటాకు ఓట్లు పోలయ్యాయి. కాగా రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి భవనాసి పుల్లయ్య కేవలం 154 ఓట్లు పోలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన నరసింహులు మాదిగకు 788, విద్యార్థి సంఘాల నేత ముద్దం నాగనవీన్‌కు 783 ఓట్లు పోలయ్యాయి.

యువ కిశోరం



● ఎమ్మెల్యేగా ఎన్నికైన భూమా వారసుడు

● చిన్నాన్న స్థానంలో భారీ మెజార్టీతో గెలిచిన బ్రహ్మానందరెడ్డి

నంద్యాల: సరిగ్గా రెండున్నర దశాబ్దాల క్రితం ప్రత్యక్ష రాజకీయ ఆరంగ్రేటం చేసిన భూమా నాగిరెడ్డి జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సాధించారు. ఆళ్ళగడ్డ ఎమ్మెల్యేగా రెండు సార్లు, నంద్యాల పార్లమెంట్ సభ్యుడిగా వరుసగా మూడు సార్లు గెలిచి జిల్లాలో మొదటి హ్యాట్రిక్ ఎంపీగా రికార్డు సృష్టించారు. భూమా కుటుంబానికంటూ రాష్ట్రంలో ఓ ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే విధంగా భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి రాజకీయాల్లో చక్రం తిప్పారు. 1989లో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యేగా భూమా వీరశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. శేఖర్‌రెడ్డి హఠాన్మరణంతో భూమా నాగిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1992లో జరిగిన ఆళ్ళగడ్డ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగిన భూమా నాగిరెడ్డి తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రభాకర్‌రెడ్డిపై గెలిచి తొలిసారిగా శాసన సభలో అడుగుపెట్టారు. 1994లో జరిగిన ఎన్నికల్లో సైతం భూమా నాగిరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రభాకర్‌రెడ్డిపై రెండోసారి విజయం సాధించారు. 1996లో జరిగిన నంద్యాల పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి, ప్రధాని పీవీ నరసింహారావుపై బరిలోకి దిగారు. ఓ యువనేత టీడీపీ అభ్యర్థిగా పీవీపై పోటీ చేయడం అప్పట్లో సంచలనమైంది. ఆ ఎన్నికల్లో పీవీ చేతిలో భూమా నాగిరెడ్డి దాదాపు లక్ష ఓట్ల తేడాతో ఓడిపోయారు. అంతకు మునుపు 1991లో పీవీ నంద్యాల ఎంపీగా 5.80 లక్షల ఓట్లతో గెలిచారు. ఆ మెజార్టీని లక్షకు తగ్గించిన యువనేతగా భూమా రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగారు. 1996లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పీవీ రంగయ్యనాయుడుపై భూమా నాగిరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి 4.40 లక్షల భారీ మెజార్టీతో రెండో సారి ఎంపీగా గెలిపారు. 1999లో జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాపరెడ్డిపై భూమా నాగిరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి దాదాపు 73 వేల ఓట్లతో గెలుపొందారు.

శోభానాగిరెడ్డి సైతం..

నంద్యాల ఎంపీగా భూమా నాగిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుంటే భూమా శోభానాగిరెడ్డి ఆళ్ళగడ్డ రాజకీయాల్లో టీడీపీలో ఉంటూ ప్రత్యేకమైన గుర్తింపు సాధించారు. 1997లో జరిగిన ఆళ్ళగడ్డ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా భూమా శోభా నాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఇరిగెల రాంపుల్లారెడ్డిపై దాదాపు 47 వేల మెజార్టీతో గెలుపొంది తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999లో జరిగిన ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా భూమా శోభానాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రభాకర్‌రెడ్డిపై విజయం సాధించి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాప్‌రెడ్డి చేతిలో టీడీపీ అభ్యర్థిగా భూమా నాగిరెడ్డి ఓడిపోయారు. ఇదే ఎన్నికలో ఎంపీగా అభ్యర్థిగా పోటీ చేసిన శోభా నాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్పీవై రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి టీడీపీని వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009లో ఎన్నికల్లో ప్రజారాజ్యం తరుపున శోభా నాగిరెడ్డి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాప్‌రెడ్డిపై గెలిచారు. ఎంపీగా పోటీ చేసిన భూమా నాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్పీవై రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2012లో జరిగిన ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా శోభా నాగిరెడ్డి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గంగుల ప్రతాప్‌రెడ్డిపై గెలిచి ఆళ్ళగడ్డ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించారు.

విషాదాలు.. విజయాలు..

2014 ఎన్నికలకు ముందు రోడ్డు ప్రమాదంలో శోభా నాగిరెడ్డి మృతి చెదారు. ఈ ఎన్నికలో సైతం 16 వేల ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థిగా శోభా నాగిరెడ్డి గెలిచినట్లు ఎన్నిక కమిషన్ ప్రకటించింది. తల్లి మరణంతో శోభా నాగిరెడ్డి వారసురాలిగా భూమా దంపతుల పెద్దకూతురు భూమా అఖిలప్రియ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. టీడీపీ సంప్రదాయానికి విలువనిచ్చి వైసీపీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ ఏకగ్రీవానికి సహకరించారు. దీంతో అఖిలప్రియ అసెంబీల్లో అడుగుపెట్టారు. 2014 ఎన్నికలో నంద్యాల ఎమ్మెల్యే స్థానానికి వైసీపీ అభ్యర్థిగా భూమా నాగిరెడ్డి పోటీ చేసి గెలిచారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2016లో భూమా నాగిరెడ్డి, భూమా అఖిలప్రియ వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరారు. భూమా నాగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో జరిగిన ఉప ఎన్నికలో భూమా వారసుడిగా భూమా బ్రహ్మానందరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1989లో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యేగా భూమా వీరశేఖర్‌రెడ్డి పదవిలో ఉండగానే చనిపోయినప్పుడు వారసుడిగా శేఖర్‌రెడ్డి తమ్ముడు నాగిరెడ్డి రాజకీయాల్లోకి రాగా, నాగిరెడ్డి మరణంతో శేఖర్‌రెడ్డి కుమారుడు బ్రహ్మానందరెడ్డి పోటీ చేసి గెలిచారు.

'సీజన్ ఆరంభంలోపు రైతులకు మరిన్ని సౌకర్యాలు'

ఆదోని(అగ్రికల్చర్): సీజన్ ఆరంభమయ్యేలోపు మార్కెట్ యార్డులో రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని యార్డు కార్యదర్శి రామారావు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ ఏడాది బడ్జెట్‌లో రైతులకు అసౌకర్యాలు కలగకుండా నిధులు భారీగా కేటాయించామన్నారు. కవర్డ్‌షెడ్ ప్లాట్‌ఫాంలు రూ.7కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. మార్కెట్‌లో ధరలు తెలుసుకునేందుకు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశామన్నారు. పంట ఉత్పత్తులు మార్కెట్‌కు తెచ్చేలోపు రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు.

అభివృద్ధే గెలిపించింది: మీనాక్షినాయుడు

నంద్యాలలో సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు







ఆలూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, చిప్పగిరిలో స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ నాయకులు, ఆదోనిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని: సీఎం చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే భూమా బ్రహ్మానందరెడ్డి విజయమని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,456 అత్యధిక ఓట్లతో విజయం సాధించిన సందర్భంగా టీడీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వరకు చేరుకొని పూలమాలలు వేసి మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగు తమ్ముళ్లు బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి 13 రోజుల పాటు నంద్యాలలో ఉండి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా అభివృద్ధి వైపే ప్రజలు నడిచారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ ప్రజల ఆదరాభిమానాన్ని పొందారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తారని జోస్యం చెప్పారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఉమాపతినాయుడు, మదిరె భాస్కర్‌రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, రామస్వామి, బుద్ధారెడ్డి, కృష్ణారెడ్డి, ఢానాపురం శేషన్న, ఎంపీటీసీ నర్సయ్య గౌడ్, లక్ష్మీనారాయణ, నల్లన్న, మాబ్బాషా పాల్గొన్నారు. అలాగే ఇందిరానగర్, ఎల్‌బీ స్ట్రీట్‌లో కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.

ఆలూరులో..

నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు పట్ల ఆలూరులో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సర్కిల్ వద్ద బాణసంచా పేల్చారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి 13 రోజులు నంద్యాలలో మకాం పెట్టినా ప్రజలు అభివృద్ధికే పట్టంకట్టి టీడీపీ గెలుపుకు సహకరించారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామనాథ్ యాదవ్, జడ్పీటీసీ రాంభీంనాయుడు, ఎంపీపీ రామచంద్రనాయుడు, ఎంపీటీసీ భాస్కర్, టీడీపీ నాయకులు కురువ జయరామ్, శేషగిరి, మల్లయ్య, ఉచ్చీరప్ప, నర్సప్ప, నారాయణ, గోవిందు, సురేంద్ర, కేశన్న, కొమ్ము రామాంజనేయులు, రఘుప్రసాద్‌రెడ్డి, సంఘమేష్‌గౌడ్, బిల్లేకల్ వెంకటేష్ పాల్గొన్నారు.

చిప్పగిరిలో..

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయంతో జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎంపీపీ పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు వైకుంఠం నిరంజన్‌ప్రసాద్, వైస్ ఎంపీపీ వెంకటేశులు, మండల టీడీపీ కన్వీనర్, సర్పంచ్ భీమలింగప్ప టపాసులు పేల్చుతూ కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం వెలువడిన నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించారన్నారు. దీంతో చిప్పగిరి, ఏరూరు, నేమకల్లు, బెల్డోణ, రామదుర్గం తదితర గ్రామాలల్లోని టీడీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు కేట్ కట్ చేసి టపాసులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు పట్ల టీడీపీ హొళగుంద మండల కన్వీనర్ తిప్పయ్య, జిల్లా టీడీపీ కార్యదర్శి గాలివీరభద్రగౌడ్, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, గాదిలింగప్ప, ఆదామ్, డీఎస్ బాషా, సిద్ధన్నగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సంబరాలు చేసుకున్నారు.

హాలహర్విలో..

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టి అవినీతిపరులను ఓటుతో తరిమికొట్టారని మండల కన్వీనర్ సుధాకర్ అన్నారు. సోమవారం హాలహర్విలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో అవినీతిపరుడైన జగన్‌కు నంద్యాల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సమావేశంలో నాయకులు నాగరాజు, మారుతి, ఉమాకాంత్‌స్వామి, కొక్కరచేడు సర్పంచ్ బసన్నగౌడ్, నెట్రవట్టి సర్పంచ్ బసప్ప, జే హొసల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లన్న పాల్గొన్నారు.

ఆస్పరిలో..

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారని మాజీ మంత్రి మూలింటి మారెప్ప, ఆస్పరి సొసైటీ అధ్యక్షుడు నౌనేపాటిచౌదరి, మాజీ ఎంపీటీసీ అట్టేకల్ జగన్మోహన్‌బాబు అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆస్పరిలో సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి మారెప్ప స్వగృహంలో కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. స్థానిక బస్టాండు ఏరియాలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి టీడీపీ విజయానికి సంఘీభావం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నారన్నారు.





ఆస్పరిలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి మారెప్ప, ఆదోనిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చుతున్న టీడీపీ కార్యకర్తలు

ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఎన్నిక

ఆదోని(అగ్రికల్చర్): ఎస్ఎఫ్ఐ ఆదోని డివిజన్ కమిటీని జిల్లా ఉపాధ్యక్షుడు అక్బర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా షేక్షు, ఉపాధ్యక్షులుగా మురళీ, రవి, నాగరాజు, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశులు, సభ్యులుగా పవన్, హరి, వీరేంద్ర, శీను, మోహన్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షుడు షేక్షు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపట్ల ఉద్యమిస్తామని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాడుతుందని అన్నారు.

బస్సు కోసం విద్యార్థుల అవస్థలు

ఆలూరు రూరల్: చదువు కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులకు సకాలంలో బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన దాదాపు 50 మందికి పైగా విద్యార్థులు ఆలూరులోని వివిధ కళాశాలల్లో విద్యనభ్యశిస్తున్నారు. సోమవారం ఆదోని డిపోకు చెందిన బస్సు కోసం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు నిరీక్షించారు. బస్సు రాకపోవడంతో ఆలూరు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఇక నుంచైనా సకాలంలో బస్సును నడపాలని విద్యార్థులు మల్లికార్జున, గాదిలింగప్ప, వీరేష్, మాబ్బాషా అధికారులను కోరారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	అర్జున్‌రెడ్డి
శివం	జయ జానకి నాయక
రాజ్	వీఐపీ
రాజశ్రీ	జంటిల్‌మెన్
ద్వారకా	ఫిదా
ద్వారకాశ్రీ	ఆనందో బ్రహ్మ
మినీ ద్వారకా	వివేకం
సాయిబాబా	నేనే రాజు నేనే మంత్రి
ప్రభాకర్	పటేల్‌సార్

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.28, వంకాయలు రూ.20, బెండకాయ రూ.20, పచ్చిమిరప రూ.20, కాకరకాయ రూ.20, బీరకాయలు రూ.20, క్లాలిఫ్లవర్ రూ.30, క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.55, దొండకాయ రూ.26, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.24, చౌళేకాయలు రూ.16, దోసకాయ రూ.20, సోరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.32, బీన్స్ రూ.45, చిక్కుడుకాయలు రూ.20, ముల్లంగి రూ.30, నేతబీరకాయ రూ.14, దొండ మిరపకాయ రూ.32, అనపకాయ రూ.28, అల్లం రూ.28, గన్సిగడ్డ రూ.24లు పలికాయి.

'కుమార్‌గౌడ్ సేవలు మరువరానివి'

ఆదోని: ఆలూరు తెలుగుదేశం పార్టీకి కుమార్‌గౌడ్ చేసిన సేవలు మరువరానివని మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ అన్నారు. సోమవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌ను, కుమార్‌గౌడ్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. కుమార్‌గౌడ్ మరణం బాధాకరమన్నారు. అధైర్యపడవద్దని, అండగా తామంతా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఆమె వెంట మసాల గోపి ఉన్నారు.



వీరభద్రగౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ

పెద్దహోతూరులో సప్త భజనలు ప్రారంభం

ఆలూరు రూరల్: మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో వెలసిన ఉచ్చీరప్ప తాత దేవాలయంలో సోమవారం సప్త భజనలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి పుష్పాలంకరణ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. 28నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సప్త భజనలు జరుగుతాయని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో మొదటి రోజు చిన్న ఉచ్చన్న కుమారులు, రెండో రోజు రెడ్డి వారి సంఘం, మూడో రోజు పుప్పాలదొడ్డి వారి కురువ సంఘం, నాలుగో రోజు వడ్డే వారి సంఘం, ఐదో రోజు కుమ్మరి, ఆరో రోజు గొల్ల వారి సంఘం, ఏడో రోజు కమ్మవారి సంఘం, ఎనిమిదో రోజు వాల్మీకులు సప్త భజనల్లో పాల్గొంటారన్నారు. అదే రోజు మరకట్టులో వెలసిన సలవప్ప తాతను మంగళ వాయిద్యాలతో పెద్దహోతూరు గ్రామానికి చేరుస్తారన్నారు. పూజలు అనంతరం సప్త భజనలు ముగుస్తాయన్నారు.

పంచాయతీలను క్లస్టర్లుగా ఏర్పాటు: ఈవోఆర్డీ

హాలహర్వి: మండలంలో 3వేల నుంచి 10వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలను ఏబీసీడీలుగా విభజించి క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ఈవోఆర్డీ రవికిశోర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల కు కార్యదర్శులు, సిబ్బంది కొరత ఉండడం వల్ల ఉన్నతాధికారులు క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని అన్నా రు. పంచాయతీలు అభివృద్ధి దిశగా వెళ్లాలనే ఆలోచనతో ఈ ప్రక్రియ ప్రారంభించారని, వెంటనే క్లస్టర్లుగా ఏర్పాటు చేసి జిల్లా పంచాయతీ అధికారులకు నివేదిక పంపుతామ ని తెలిపారు.

శాంతియుతంగా నిమజ్జనం జరుపుకుందాం: డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఆదోని: పట్టణంలో మంగళవారం గణేశ్ నిమజ్జనం హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్ అన్నదమ్ములవలే శాంతియుతంగా జరుపుకుందామని డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కొందరు అల్లరిమూకలు అవగాహన లోపంతో కమ్యూనిటీలో గొడవలు సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నాయని, అలాంటి అపోహాలను నమ్మరాదని సూచించారు. ముఖ్యంగా సెల్‌ఫోన్‌లోని వాట్సాప్‌లు, ఫేస్ బుక్కుల్లోని మెసేజ్‌ల ద్వారా సంఘానికి, శాంతికి భంగం కలిగించే విధంగా మెసేజ్‌లు, ఫొటోస్‌ను పంపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చెడు ప్రచారం చేసిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు.

భారీ పోలీస్ బందోబస్తు

వినాయక నిమజ్జనానికి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలపారు. అడిషినల్ ఎస్పీతో పాటు ఆరుగురు డీఎస్పీలు, 21 మంది సీఐలు, 100 మంది ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, 414 మంది పోలీసులు, 2 ఏఆర్ ప్లటూన్స్, 2 స్పెషల్‌పార్టీ సిబ్బంది, 5 ఏపీఎస్‌పీ ప్లటూన్స్, 80 మంది హోంగార్డులు వీరితో పాటు మఫ్టీలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి నిఘా ఉంచామన్నారు. డీజేలకు అనుమతి లేదని, అలా పెట్టినట్లైతే వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమయవేళలు పోలీసులు చెప్పిన ప్రకారంగానే నడుచుకోవాలని, ఉదయం నుంచే ఏర్పాట్లు చేసి రాత్రి 8 గంటల్లోగా పూర్తయ్యేలా ప్లాన్ చేసినట్లు తెలిపారు. అందుకు పట్టణ ప్రజలతో పాటు అధికారులు అందరూ సహకరించాలని కోరారు.

‘కుమార్‌గౌడ్ మృతి తీరనిలోటు’



సంతాప సభకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు



కుమార్‌గౌడ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు, సంతాప సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

ఆలూరు: ఆలూరు నియోజకవర్గ టీడీపీకి కుమార్‌గౌడ్ మృతి తీరనిలోటని, ఆయన ఆశయ సాధన కోసం తామంతా కలిసికట్టుగా పని చేస్తామని ఆలూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామనాథ్‌యాదవ్, జడ్పీటీసీలు రాంభీంనాయుడు, మీనాక్షినాయుడు, సీనియర్ నాయకుడు శేషగిరి, ఏబీసీ అధ్యక్షుడు ఏరూరు చౌదరి అన్నారు. సోమవారం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ సంతాపసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుమార్‌గౌడ్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమించాడని, తాగు, సాగునీరు అందించేందుకు తీవ్ర కృషి చేశారన్నారు. అకాల మృతి బాధాకరమని, అయితే ఆయన లేనిలోటును టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌కు తామంతా సోదరులా ఉండి రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తామని అన్నారు. సమావేశంలో ఆలూరు, దేవనకొండ ఎంపీపీలు పరశన్న, రామచంద్రనాయుడు, మండల కన్వీనర్లు సుధాకర్, విజయ్, బిల్లేకల్ వెంకటేష్, తిప్పయ్య, సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, టీడీపీ నాయకులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘గ్రామాల్లో బీజేపీకి ఆదరణ పెరుగుతోంది’



బీజేపీలో చేరిన పెసలబండ గ్రామ యువకులు

ఆదోని టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ ఆదరణ పెరుగుతోందని బీజేపీ యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునిగిరి నీలకంఠ అన్నారు. సోమవారం ఆదోని మండలంలోని పెసలబండ గ్రామానికి చెందిన విరుపాక్షి, రాముడు ఆధ్వర్యంలో గ్రామ యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ ప్రధాన అంశంగా పరిగణిస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులు, గ్రామాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను గ్రామాలలో ప్రచారం చేయాల్సి ఉందన్నారు. గ్రామాలు పటిష్టంగా మారితేనే దేశాభివృద్ధి జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢంగా విశ్వశిస్తున్నారని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన గ్రామీణ యువకులకు ఆన్‌లైన్ ద్వారా పార్టీ సభ్యత్వం ఇచ్చారు. బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందితేనే కేంద్రం ఆయశం నెరవేరుతుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాకరే రాఘవేంద్ర, నగర ప్రధాన కార్యదర్శి ఆధూరి విజయకృష్ణ, మహిళా మోర్చా నగర ప్రధాన కార్యదర్శి వినీతాగుప్తా, అనూప్, తిక్కన్న, హనుమేష్, బాలరాజు, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

బహురూపాల్లో కొలువైన గణనాథులు

నాలుగో రోజు విశేష పూజలందుకున్న ఏకదంతుడు



బీరప్పనగర్‌లో దశవతారంలో వినాయకుడు



జిమ్ సర్కిల్ దగ్గర వెంకన్న అవతారంలో వినాయకుడు

ఆదోని: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రూపాలలో గణనాథులు భక్తులకు దర్శనమిచ్చారు. ఐదు రోజులు భక్తుల పూజలందుకొని మంగళవారం తుంగభద్రమ్మ ఒడిలో (ఎల్లెల్సీ కాల్వ) నిమజ్జనం కానున్నాయి. క్రాంతినగర్‌లో వెలసిన గణనాథుడికి కాలనీవాసులు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. కార్వన్‌పేటలో వెలసిన మహా వినాయకుడిని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. జిమ్ సర్కిల్ సమీపం లో తిరుమల వెంకన్న అవతారంలో ఉన్న వినాయకుడికి యువశక్తి వినాయక మిత్ర మండలి శివ, చంద్ర, నరేష్, రాజు, ఫక్రుద్దీన్ పూజలు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మరాఠిగేరిలో వెలసిన మహా గణనాథుడికి కాలనీవాసులు పూజలు నిర్వహించారు. తాయమ్మ వ్వ వినాయక మిత్ర మండలి సభ్యులు వీర న్న, విక్కి, కుమార్, పులి, నారాయణ కాలనీవాసులకు భోజన వసతి కల్పించారు.



పర్యావరణ గణనాథుడు



గరుడపక్షిపై వినాయకుడు



ప్రత్యేక ఆకర్షణగా రామ్‌బాణం వినాయకుడు

ఆ విద్యార్థినులు.. అయ్యవార్లు!

ఆలూరు: ఆలూరు ఆశ్రమ బాలికల పాఠశాలలో చదివే 6వ తరగతి విద్యార్థినులు అనువైష్ణవి, మంజుల, రోజాబాయి, విజయలక్ష్మి, శ్రీదేవి, చామంతిబాయి సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్‌పై డెమో క్లాసులు అందించారు. ఇంగ్లీష్‌లో పాఠాలు చెబుతూ గ్రామర్‌ను బోధించారు. ప్రిన్సిపాల్ సాయికిశోర్ నేతృత్వంలో విద్యార్థినులు గ్రామర్‌లోని వివిధ అంశాలను వివరించారు. ఇంగ్లీష్‌లో సులభంగా ఎలా నేర్చుకోవాలి అనే అంశాలపై వివరించారు. 6వ తరగతి విద్యార్థినులు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్‌లో బోధన చేసేవిధంగా తయారు చేసిన ప్రిన్సిపాల్ సాయికిశోర్‌ను అధ్యాపకులు అభినందించారు. విద్యార్థినులు ఇంగ్లీష్ బోధన అందించడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమంలో వార్డెన్ ఓబులేసు పాల్గొన్నారు.

'సీజన్ ఆరంభంలోపు రైతులకు మరిన్ని సౌకర్యాలు'

ఆదోని(అగ్రికల్చర్): సీజన్ ఆరంభమయ్యేలోపు మార్కెట్ యార్డులో రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని యార్డు కార్యదర్శి రామారావు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ ఏడాది బడ్జెట్‌లో రైతులకు అసౌకర్యాలు కలగకుండా నిధులు భారీగా కేటాయించామన్నారు. కవర్డ్‌షెడ్ ప్లాట్‌ఫాంలు రూ.7కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. మార్కెట్‌లో ధరలు తెలుసుకునేందుకు భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశామన్నారు. పంట ఉత్పత్తులు మార్కెట్‌కు తెచ్చేలోపు రైతులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు.

అభివృద్ధే గెలిపించింది: మీనాక్షినాయుడు

నంద్యాలలో సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు





ఆలూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, చిప్పగిరిలో స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ నాయకులు, ఆదోనిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని: సీఎం చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే భూమా బ్రహ్మానందరెడ్డి విజయమని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,456 అత్యధిక ఓట్లతో విజయం సాధించిన సందర్భంగా టీడీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వరకు చేరుకొని పూలమాలలు వేసి మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగు తమ్ముళ్లు బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి 13 రోజుల పాటు నంద్యాలలో ఉండి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా అభివృద్ధి వైపే ప్రజలు నడిచారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ ప్రజల ఆదరాభిమానాన్ని పొందారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తారని జోస్యం చెప్పారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఉమాపతినాయుడు, మదిరె భాస్కర్‌రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, రామస్వామి, బుద్దారెడ్డి, కృష్ణారెడ్డి, ఢానాపురం శేషన్న, ఎంపీటీసీ నర్సయ్య గౌడ్, లక్ష్మీనారాయణ, నల్లన్న, మాబ్బాషా పాల్గొన్నారు. అలాగే ఇందిరానగర్, ఎల్‌బీ స్ట్రీట్‌లో కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.

ఆలూరులో..

నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు పట్ల ఆలూరులో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సర్కిల్ వద్ద బాణసంచా పేల్చారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి 13 రోజులు నంద్యాలలో మకాం పెట్టినా ప్రజలు అభివృద్ధికే పట్టంకట్టి టీడీపీ గెలుపుకు సహకరించారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామనాథ్ యాదవ్, జడ్పీటీసీ రాంభీంనాయుడు, ఎంపీపీ రామచంద్రనాయుడు, ఎంపీటీసీ భాస్కర్, టీడీపీ నాయకులు కురువ జయరామ్, శేషగిరి, మల్లయ్య, ఉచ్చీరప్ప, నర్సప్ప, నారాయణ, గోవిందు, సురేంద్ర, కేశన్న, కొమ్ము రామాంజనేయులు, రఘుప్రసాద్‌రెడ్డి, సంఘమేష్‌గౌడ్, బిల్లేకల్ వెంకటేష్ పాల్గొన్నారు.

చిప్పగిరిలో..

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయంతో జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎంపీపీ పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు వైకుంఠం నిరంజన్‌ప్రసాద్, వైస్ ఎంపీపీ వెంకటేశులు, మండల టీడీపీ కన్వీనర్, సర్పంచ్ భీమలింగప్ప టపాసులు పేల్చుతూ కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం వెలువడిన నంద్యాల ఉప ఎన్నికల ఫలితాల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించారన్నారు. దీంతో చిప్పగిరి, ఏరూరు, నేమకల్లు, బెల్డోణ, రామదుర్గం తదితర గ్రామాలల్లోని టీడీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు కేట్ కట్ చేసి టపాసులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు పట్ల టీడీపీ హొళగుంద మండల కన్వీనర్ తిప్పయ్య, జిల్లా టీడీపీ కార్యదర్శి గాలివీరభద్రగౌడ్, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, గాదిలింగప్ప, ఆదామ్, డీఎస్ బాషా, సిద్ధన్నగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సంబరాలు చేసుకున్నారు.

హాలహర్విలో..

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టి అవినీతిపరులను ఓటుతో తరిమికొట్టారని మండల కన్వీనర్ సుధాకర్ అన్నారు. సోమవారం హాలహర్విలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో అవినీతిపరుడైన జగన్‌కు నంద్యాల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సమావేశంలో నాయకులు నాగరాజు, మారుతి, ఉమాకాంత్‌స్వామి, కొక్కరచేడు సర్పంచ్ బసన్నగౌడ్, నెట్రవట్టి సర్పంచ్ బసప్ప, జే హొసల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లన్న పాల్గొన్నారు.

ఆస్పరిలో..

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారని మాజీ మంత్రి మూలింటి మారెప్ప, ఆస్పరి సొసైటీ అధ్యక్షుడు నౌనేపాటిచౌదరి, మాజీ ఎంపీటీసీ అట్టేకల్ జగన్మోహన్‌బాబు అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆస్పరిలో సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి మారెప్ప స్వగృహంలో కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. స్థానిక బస్టాండు ఏరియాలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి టీడీపీ విజయానికి సంఘీభావం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నారన్నారు.




ఆస్పరిలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి మారెప్ప, ఆదోనిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చుతున్న టీడీపీ కార్యకర్తలు

ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఎన్నిక

ఆదోని(అగ్రికల్చర్): ఎస్ఎఫ్ఐ ఆదోని డివిజన్ కమిటీని జిల్లా ఉపాధ్యక్షుడు అక్బర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా షేక్షు, ఉపాధ్యక్షులుగా మురళీ, రవి, నాగరాజు, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశులు, సభ్యులుగా పవన్, హరి, వీరేంద్ర, శీను, మోహన్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షుడు షేక్షు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపట్ల ఉద్యమిస్తామని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాడుతుందని అన్నారు.

బస్సు కోసం విద్యార్థుల అవస్థలు

ఆలూరు రూరల్: చదువు కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులకు సకాలంలో బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన దాదాపు 50 మందికి పైగా విద్యార్థులు ఆలూరులోని వివిధ కళాశాలల్లో విద్యనభ్యశిస్తున్నారు. సోమవారం ఆదోని డిపోకు చెందిన బస్సు కోసం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విద్యార్థులు నిరీక్షించారు. బస్సు రాకపోవడంతో ఆలూరు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఇక నుంచైనా సకాలంలో బస్సును నడపాలని విద్యార్థులు మల్లికార్జున, గాదిలింగప్ప, వీరేష్, మాబ్బాషా అధికారులను కోరారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	: అర్జున్‌రెడ్డి
శివం	: జయ జానకి నాయక
రాజ్	: వీఐపీ
రాజశ్రీ	: జంటిల్‌మెన్
ద్వారకా	: ఫిదా
ద్వారకాశ్రీ	: ఆనందో బ్రహ్మ
మినీ ద్వారకా	: వివేకం
సాయిబాబా	: నేనే రాజు నేనే మంత్రి
ప్రభాకర్	: పటేల్‌సార్

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.28, వంకాయలు రూ.20, బెండకాయ రూ.20, పచ్చిమిరప రూ.20, కాకరకాయ రూ.20, బీరకాయలు రూ.20, క్యాలిఫ్లవర్ రూ.30, క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.55, దొండకాయ రూ.26, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ.24, చౌళేకాయలు రూ.16, దోసకాయ రూ.20, సోరకాయ రూ.10, బీట్‌రూట్ రూ.32, బీన్స్ రూ.45, చిక్కుడుకాయలు రూ.20, ముల్లంగి రూ.30, నేతబీరకాయ రూ.14, దొండ మిరపకాయ రూ.32, అనపకాయ రూ.28, అల్లం రూ.28, గన్సిగడ్డ రూ.24లు పలికాయి.

'కుమార్‌గౌడ్ సేవలు మరువరానివి'

ఆదోని: ఆలూరు తెలుగుదేశం పార్టీకి కుమార్‌గౌడ్ చేసిన సేవలు మరువరానివని మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ అన్నారు. సోమవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌ను, కుమార్‌గౌడ్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. కుమార్‌గౌడ్ మరణం బాధాకరమన్నారు. అధైర్యపడవద్దని, అండగా తామంతా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఆమె వెంట మసాల గోపి ఉన్నారు.



వీరభద్రగౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ

పెద్దహోతూరులో సప్త భజనలు ప్రారంభం

ఆలూరు రూరల్: మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో వెలసిన ఉచ్చీరప్ప తాత దేవాలయంలో సోమవారం సప్త భజనలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారికి పుష్పాలంకరణ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. 28నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సప్త భజనలు జరుగుతాయని అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో మొదటి రోజు చిన్న ఉచ్చన్న కుమారులు, రెండో రోజు రెడ్డి వారి సంఘం, మూడో రోజు పుప్పాలదొడ్డి వారి కురువ సంఘం, నాలుగో రోజు వడ్డే వారి సంఘం, ఐదో రోజు కుమ్మరి, ఆరో రోజు గొల్ల వారి సంఘం, ఏడో రోజు కమ్మవారి సంఘం, ఎనిమిదో రోజు వాల్మీకులు సప్త భజనల్లో పాల్గొంటారన్నారు. అదే రోజు మరకట్టులో వెలసిన సలవప్ప తాతను మంగళ వాయిద్యాలతో పెద్దహోతూరు గ్రామానికి చేరుస్తారన్నారు. పూజలు అనంతరం సప్త భజనలు ముగుస్తాయన్నారు.

శ్రీశైలంలో నేటి పూజలు

●**స్వామివారి ఆలయం:** మంగళవారం ఉదయం 4.00గంటలకు మంగళవాయిద్యాలు, 4.15గంటలకు సుప్రభాతసేవ, 4.30గంటలకు గోపూజ, కాలపూజ, 5గంటలకు మహామంగళహారతి, 5.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

●**అమ్మవారి ఆలయం:** ఉదయం 5.40గంటలకు మహామంగళహారతి 6గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీ సేవ జరగుతుంది.

-శ్రీశైలం

టీడీపీ సంబరాలు

ఎమ్మెల్యే బుడ్డాకు సీఎం ప్రశంస

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘనవిజయం సాధించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని ప్రశంసించారు. నంద్యాల ఉప ఎన్నిక ఫలితం పూర్తయిన వెంటనే ఎమ్మెల్యే బుడ్డా అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. నంద్యాల విజయానికి కారణాలను వివరించి సీఎంకు మిఠాయిలు తినించారు. ప్రత్యేకించి ఉప ఎన్నిక గెలుపు కోసం తనకు భీమవరం, కొత్తపల్లి, పొన్నాపురం, అయ్యలూరు, బలలాపురం, మిట్నూరు, కానాల, చాబోలు గ్రామాల బాధ్యతలు అప్పగించారని వాటన్నింటిని టీడీపీలో భారీ ఆధిక్యాన్ని ప్రదర్శించినట్లు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో సీఎం ఇదే స్ఫూర్తితో జిల్లాలో పార్టీ బలోపేతానికి పనిచేసి 2019లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి అత్యధిక స్థానాలను తీసుకురావాలని సూచించినట్లు బుడ్డా పేర్కొన్నారు. సీఎంను కలిసిన వారిలో నాయకుడు వై.యుగంధర్‌రెడ్డి ఉన్నారు.





ఆత్మకూరులో బాణసంచా కాలుస్తున్న టీడీపీ నాయకులు

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడంతో ఆత్మకూరులోని టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక గౌడ్‌సెంటర్‌లో సోమవారం మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్ మహ్మద్, టీడీపీ మండలధ్యక్షుడు కృష్ణగౌడ్, సింగి ల్‌విండో చైర్మన్ జెడ్.శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ వెంకటరాముడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇస్కాల రమేష్, టీడీపీ పట్టణ నాయకులు వరాల మాలిక్, రామ్మూర్తి, సయ్యద్‌మీర్, షాబుద్దిన్, నాగార్జునరెడ్డి, సతీష్‌బాబు, శివప్రసాదరెడ్డి, నబిరసూల్, కలాముల్లా, షంషుద్దిన్, అల్లిసా, నాగూరు, రామ్‌నర్సయ్య, రమణా, జక్కా మురళీ, కరిముల్లా, రమణారెడ్డి, సలాం, శివశంకరశర్మ, బాలస్వామి గౌడ్‌సెంటర్‌లో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకొ న్నారు.

బలిజ సంఘం ఆధ్వర్యంలో :

ఆత్మకూరు పట్టణంలో కాపు, బలిజ సంఘం నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం బలిజ నాయకులు తోటగేరిలో బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వెలిబుచ్చారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు స్వామి, తోట శ్రీనివాసులు, శ్రీనాథ్, వెంకటేశ్వర్లు, నాగలక్ష్మయ్య, గోపాల్, సుబ్రమణ్యం, భాస్కర్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధే గెలిపించింది..

శ్రీశైలంప్రాజెక్టు: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీని గెలిపించిందని శ్రీశైలం టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో టీడీపీ నాయకలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ముందుగా సులేమాన్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి, డబ్బులతో కాలనీలో తిరుగుతూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్, బస్టాండ్, రింగ్‌పార్క్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడ నుంచి ఫిల్టర్‌హౌస్‌కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు జంకె రామసుబ్బారెడ్డి, మహ్మద్ ఖాశిం, ఉమామహేశ్వరరా వు, ఎస్సీ నాయకులు అలేటి మల్లికార్జున, జీవరత్నం, అడుసుమల్లి సుబ్బారావు, మైలా శ్రీనివాసులు, ఎస్‌కె.భాషా, పీఎస్.రహంతుల్లా, అన్వర్‌భాషా, రమణ, పీరా, చిన్నబా బు, మీనిగ శ్రీనివాసులు, నాగేళ్ల సురేష్, ప్రదీప్, మల్లేష్, మత్తయ్య, చిన్నబాబు, గౌస్‌మోహిద్దిన్ పాల్గొన్నారు.

పాములపాడు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం పట్ల పాములపాడులో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. సోమవారం పాములపాడులోని బస్టాండ్ కేంద్రంలో సర్పంచ్ కురవ ఎల్లమ్మ, టీడీపీ నాయకులు కురువ ఎల్లయ్య, టీడీపీమండల కార్యదర్శి కరీం, వార్డు సభ్యులు బాలస్వామి టపాసులు పేల్చి సంబరాలు చేశారు. అలాగే మండలంలోని వేంపెంట గ్రామంలో టీడీపీ నాయకులు రామన్నగౌడ్ నంద్యాలలో టీడీపీ విజయం పట్ల బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు.

కొత్తపల్లి: నంద్యాల ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో విజయం సాధించిన భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు నంద్యాల అభివృద్ధి మలుపు కానుందని నాగంపల్లి సింగిల్ విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, బీసీ సంఘం నాయకులు నాగశేషన్న యాదవ్ హర్షం వెలిబుచ్చారు. సోమవారం టీడీపీ నాయకులు కార్యకర్తలు మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శేఖర్, శ్రీనివాసులునాయక్, గంగన్న, లక్ష్మీరెడ్డిలు ఉన్నారు.

వెలుగోడు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయం ఎదుట సోమవారం నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకొన్నారు.



సున్నిపెంటలో విజయోత్సవ సంబరాల్లో టీడీపీ నాయకులు

రాష్ట్రంలో వైసీపీకి పతనం తప్పదు

ఆత్మకూరు: రాష్ట్రంలో ఇకపై వైసీపీకి పతనం తప్పదని రాష్ట్ర హజ్‌కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్ పేర్కొన్నారు. సోమవారం స్థానికంగా ఉన్న ఆయన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. నం ద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రతిపక్ష నేత జగన్ సీఎం చంద్రబాబుపై ఉన్మాదిగా మాట్లాడటంతోనే నంద్యాల ఓటర్లు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. దేశ చరిత్రలోనే తనదైన శైలిలో ప్రత్యేకతను సంతరించుకున్న చంద్రబాబును జగన్ లేనిపోని విమర్శలు చేస్తే.. రాష్ట్ర ప్రజలు ఊరుకుండన్న విషయాన్ని గు ర్తించుకోవాలని సూచించారు. ప్రతిపక్షనేత జగన్ 13 రోజుల పాటు నంద్యాల్లోనే మకాం వేసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేసినప్పటికీ ప్రజలు 27456 ఓట్ల ఆధిక్యాన్ని టీడీపీకి కట్టబెట్టారన్నారు. టీడీపీ విజయపరంపర 2019లో కూడా కొనసాగుతోందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆ పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు నూర్‌బేగ్, రిజ్వాన్, బాబు, ఫారూక్, టీడీపీ యువజన నాయకులు నూరుల్లా ఉన్నారు.



మాట్లాడుతున్న మోమిన్ అహ్మద్‌హుసేన్

చెత్తదిబ్బల తొలగింపునకు చర్యలు

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంటలో పేరుకుపోయిన చెత్తదిబ్బల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని శానిటేషన్ అధికారి ఇ.ఉసేనమ్మ తెలిపారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో 'సున్నిపెంటలో పడకేసిన పారిశుధ్యం'అనే శీర్షిక ప్రచురితం కావడంతో శానిటేషన్ అధికారి ఇ.ఉసేనమ్మ స్పందించారు. సోమవారం అమె మాట్లాడుతూ సున్నిపెంటలో పేరుకుపోయిన చెత్తదిబ్బలను తొలగించేందుకు ఎక్స్‌కవేటర్, వాహనాలను కేటాయించాలని ఇరిగేషన్ శాఖ క్యాంప్స్ అండ్ బి ల్డింగ్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు లేక రాశామని త్వరలోనే టెండర్ పిలిచి చెత్తదిబ్బలను పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు.

శ్రీశైలం డ్యాంలో 21టీఎంసీల నీరు

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైల జలాశయ నీటినిల్వలు సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి 21.9736టీఎంసీలుగా డ్యాం నీటిమట్టం 784.10 అడుగులుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 27డిగ్రీలు, కనిష్టంగా 21డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 25క్యూసెక్కుల నీరు అవిరైపోయింది. గడచిన 24గంటల వ్యవధిలో పట్టణంలో 24.20మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

మల్లన్నకు సోమవార సేవలు

శ్రీశైలం: శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉభయ దేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో వెయ్యిదీపాలు వెలిగించి స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రబద్ధంగా సహస్రదీపార్చన సేవ నిర్వహించారు. దీపార్చనసేవలో ఆలయ అర్చకులు, వేదపండితలు ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతిపూజలు జరిపారు. తదుపరి ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారికి వెండిరథోత్సవం నిర్వహించారు. ప్రతిసోమవారం జరిగే కల్యాణోత్సవానికి ముందు సంప్రదాయబద్ధంగా వెండి రథోత్సవ సేవ జరపడం ఆనవాయితీ. ఈ క్రమంలో రాత్రి స్వామిఅమ్మవార్లను వెండిరథంలో అధిష్టింపజేసి ఆలయప్రదక్షిణ ద్వారా ఊరేగించారు. వెండిరథోత్సవంలో ఆలయాధికారులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. సోమవారం మల్లన్నకు ఎంతో ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు ఉభయరాష్ట్రాల నుంచి తరలివచ్చారు. దీంతో క్షేత్రంలో రద్దీ కొనసాగింది. ఈ క్రమంలో సుమారు 40వేల మంది భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.



ఆలయప్రాంగణంలో వెండిరథోత్సవం

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

శ్రీశైలం: శ్రీశైలం ప్రభుత్వ ఉన్నతపాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను స్థానిక పూర్వ విద్యార్థు లు ఘనంగా సన్మానించారు. పాఠశాలకు చెందిన 13మంది ఉపాధ్యాయులు జిల్లా పరిధిలోని కర్నూలు నగరం, ఆత్మకూరు, కోడుమూరు, నందికొట్కూరు, పాములపాడు తదితర ప్రాంతాలకు మూకుమ్మడి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 2010-11 పదవ తరగతి పూర్వవిద్యార్థులు అనిల్, వెంకటేష్, రాజు, రవితేజ, సాయి తదితరు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

ఉట్టి కార్యక్రమం

శ్రీశైలంప్రాజెక్టు: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని సున్నిపెంట పట్టణంలోని మెయిన్‌బజార్ వద్ద శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. లక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ సభ్యులు సుంకు ప్రేమ్‌కుమార్, టీ.సత్తిబాబు, ఎం.నాగార్జున, కాసుల పుల్లారావు, చెక్కా రఘునాథరావు, పేర్ల శ్రీనివాసరావు, బ్రదర్స్, మానేపల్లి సత్యనారాయణ, గోళ్ల శ్రీను, చల్లా కిషోర్, పి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామాల్లో సామాజిక తనిఖీ ప్రారంభం

పాములపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో 11 విడత సామాజిక తనిఖీ ప్రారంభించినట్లు స్టేట్‌రీసోర్స్‌పర్సన్ సురేంద్రరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని రుద్రవరం, చెలిమిల్ల, ఇస్కాల గ్రామాల్లో జరుగుతున్న సామాజిక తనిఖీని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1.07.2016 నుంచి 30.06.2017 వరకు మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 8 మంది డీఆర్పీలు, 35 మంది వీఎస్‌ఏలు సామాజిక తనిఖీలో పాల్గొన్నట్లు వివరించారు. 2182 పనులు, రూ.3.90కోట్ల ఖర్చుపై సామాజిక తనిఖీ చేపట్టనున్నట్లు చెప్పారు. స్త్రీశక్తి భవనం, వానాల పంచాయతీ భవనం, 4900 పింఛన్లు, ఆమ్‌ఆద్మీబీమా, అభయహస్తం కింద మంజూరైన 764 ఉపకార వేతనాలు, 52 బీమా మంజూరుపై సామాజిక తనిఖీ చేపట్టి సమగ్ర నివేదిక రూపొందించనున్నట్లు వెల్లడించారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

ఆత్మకూరురూరల్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బైర్లూటి పీహెచ్‌సీ వైద్యాధికారి కృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బైర్లూటీ పీహెచ్‌సీ పరిధిలోని ఆరు ఆరోగ్య ఉప కేంద్రాల ఏఎన్‌ఎంలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటం వల్ల గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విజృంభించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపరిశుభ్రత ప్రదేశాలను గుర్తించి పంచాయతీ కార్యదర్శుల సహకారంతో బ్లీచింగ్ పౌడర్, వేస్టాయిల్‌ను చల్లించాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారిని వైద్యశాలలకు పంపించి ఆసుపత్రులకు వచ్చి చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

'గ్రామాల్లో డంపింగ్ యార్డులకు చర్యలు'

ఆత్మకూరురూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద డంపింగ్ యార్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శశికళ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కరివేన, కృష్ణాపురం, కురుకుంద, వడ్లరామాపురం గ్రామాల్లో ఇప్పటికే డంపింగ్ యార్డుల నిర్మాణాలు జరుగుతున్నట్లు వివరించారు. అలాగే ఇందిరేశ్వరం, సిద్దాపురం, బాపనంతాపురం, నల్లకాల్వ గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణాల కోసం స్థలసేకరణ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చెత్త వ్యర్థాల నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఒక్కో కేంద్రానికి రూ.2.25లక్షలను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

'పోరాటాలకు సిద్ధం కావాలి'



అమరవీరులకు నివాళ్లర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు: విద్యుత్ రంగ కార్మిక అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధమవ్వాలని సీపీఎం నాయకులు రాజశేఖర్, ఏసురత్నం, స్వాములు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయంలో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్‌రంగ కార్మికుల పోరాటంలో భాగంగా అశువులు బాసిన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ని వాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలను అమలు పర్చడం లో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించా రు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, స్వామన్న, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు

● పశువులు బలహీనపడేందుకు టీకాలు వేయించాలి
● పాడిరైతులు అపోహలు నమ్మవద్దు



ఆత్మకూరు: వర్షాకాలంలో పశువులకు పలురకాల జబ్బులు సోకుతాయి. వ్యాధులను నివారించేందుకు పశువైద్యాధికారులు పశువులకు వ్యాక్సిన్లు వేస్తున్నారు. ఇందుకోసం పలు అవగాహన కార్యక్రమాలను కూడా చేపడుతుంది. ప్రస్తుతం గాలికుంటు వ్యాధులు సోకకుండా అధికారులు వ్యాక్సిన్లు వేస్తున్నారు. అయితే పశువుల యజమానులు ఈ వ్యాక్సిన్లు వేయించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. మూడు నెలలు దాటిన పశువులకు ఆరు నెలలకు ఓ సారి గేదెలకు, ఆవులకు, ఎద్దులకు, లేగ దూడలకు గాలికుంట్లు వ్యాక్సిన్లను వేయించాలి. అయితే గాలికుంటు వ్యాధుల పట్ల అపోహలు పెట్టుకుని వ్యాక్సిన్లు వేయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో పశువులు అనారోగ్యాలకు గురవుతున్నాయి. పశుసంవర్ధకశాఖ అధికారులు ఆయా పశువైద్యకేంద్రాల్లో ఉచితంగా టీకాలను అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ఈ విషయాన్ని గుర్తించుకుని సకాలంలో పాడిపశువులకు గాలికుంటు టీకాలను వేయించాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. ఆత్మ కూరు పశుసం వర్ధకశాఖ పరిధిలోని కొత్తపల్లి, ఆత్మకూరు, శ్రీశైలం మం డలా ల్లో 22700 పాడిప శువులకు ఈ నెల 26వ నుంచి సెప్టెంబరు 25వ తేది వరకు గాలికుంట నివారణ టీకాలను వేయించేందుకు పశుసంవర్ధకశాఖ చర్యలు తీ సుకుంటుంది.

పాలదిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

పాలు సంపూర్ణమైన పోషకవిలువలు కలిగిన ద్రవపదార్థం. రైతులు పరిశుభ్రమైన, నాణ్యమైన పాలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. పాలు కలుషితం కాకుండా కింది జాగ్రత్తలు పాటిస్తే పరిశుభ్రమైన పాల దిగుబడులు పొందవచ్చును.

●నాణ్యమైన పాల దిగుబడికి శుభ్రమైన పరిసరాల్లోనే పాలు పితకాలి. అపరిశుభ్రమైన ప్రదేశాలు పాలు పితకడం వల్ల పాలు త్వరగా చెడిపోయేందుకు అవకాశం వుంటుంది.

●ఆరోగ్యకరంగా వున్న పశువు నుంచి వచ్చే పాలు పరిశుభ్రంగా, నాణ్యతగా వుంటాయి. ఇందుకోసం పశువును ఆరోగ్యంగా వుండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి.

●పాలు పితికేముందు పశువుల పాకను శుభ్రపర్చుకోవాలి.

●పొదుగు పరిశుభ్రంగా కడిగి తెల్లటి వస్త్రంతో తుడిచిన తర్వాత పాలు పితకాలి.

●పేడ, మూత్రం, వెల్లుల్లి, క్యాబేజీ, ఉల్లిపాయ, కిరోసిన్, డీజల్ వంటి తదితర వస్తువులను, పదార్థాలను పాలు త్వరలో వాసన పసిగట్టేందుకు అవకాశం వుంటుంది. దీంతో పాలు పగిలిపోవడం వంటి నష్టాలు జరిగే అవకాశం వుంటుంది. ఇందుకోసం పాలు పితికే ప్రదేశంలో అలాంటి వాసన కలిగిన పదార్థాలే అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

●పాలు పితికే వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలి. కలరా, టైఫాయిడ్, క్షయ, న్యూమోనియా, గజ్జి వంటి మొదలగు వ్యాధులు సోకిన వ్యక్తులు పాలు పితకరాదు. దీంతో ఆయా వ్యాధులు పాడిపశువులకు సక్రమంగా అవకాశం వుంటుంది.

●పాలు పితికే సమయంలో చేతులను శుభ్రం చేసుకోవడం పాటు పాలు పట్టే పాత్రను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

●పాలు పితికేందుకు ఉపయోగించే పాత్రలు అల్యూమినీయం, స్టేయిన్‌లెస్‌స్టీల్‌తో తయారు చేసిన పాత్రలను ఉపయోగించాలి. అలాగే పాలయాత్రలను ప్రతిరోజు సోడానీటితో, వేడినీటితో శుభ్రపర్చాలి. దుమ్ము, ధూళి పడకుండా పాత్రలకు మూతలు పెట్టాలి.

●పాలల్లో వెంట్రుకలు పడకుండా జాగ్రత్తగా చూసుకోవడంతో పాటు పాలు పితికే సమయంలో పొగతాగడం, ఉమ్మివేయడం, దగ్గడం, పాన్ వేసుకోవడం, గుట్కా నమలడం వంటి చర్యలు చేయరాదు.

ఇలాంటి అన్ని రకాలు జాగ్రత్తలు పాటిస్తే.. పరిశుభ్రమైన పాలదిగుబడులు పొందవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

పాడిపశువులకు టీకాలు వేయించండి
- జయరామిరెడ్డి, పశువైద్యశాల సహాయ సంచాలకులు



పాడిపశువులకు సకాలంలో గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయించడం వల్ల పాడిపశువులకు ఎలాంటి అరోగ్య సమస్యలు తలెత్తవు. అలాగే పశువుల్లో రోగనిరోధకశక్తి పెరిగి ఏవైనా గాయాలు తగిలిన వెంటనే నయమయ్యేందుకు దోహదపడుతోంది. పాడిరైతులు అపోహలు వీడి తమ పశువులకు టీకాలు వేయించి పాడిపోషణను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

'విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తాం'


విద్యార్థులకు క్రీడాసామగ్రిని అందజేస్తున్న దృశ్యం

పాములపాడు: మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కర్నూలు న్యాసిటీ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మౌళిక వసతులను కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంతూరును, చదువుకున్న పాఠశాలను ఎప్పటికీ మరువరాదని సూచించారు. చదివిన పాఠశాల కన్నతల్లితో సమానమని అన్నారు. పాఠశాలలో బోరుకు మరమ్మతులు, రెండు ప్లాస్టిక్ ట్యాంకుల ఏర్పాటు, విద్యుదీకరణ, క్రీడాకారులకు హాకీ, టెన్నికాయిట్, స్కిప్పింగ్ రాడ్స్, వాలీబాల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో డెస్కులు, ఆంగ్ల డిన్షరీలు కావాలని ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకొచ్చారని వాటిని సమకూర్చేందుకు రోటరీ క్లబ్ ప్రయత్నిస్తోందని చెప్పారు. అనంతరం రోటరీ క్లబ్ బృందాన్ని పాఠశాల హెచ్‌ఎం పుల్లారెడ్డి, ఉపాధ్యాయ బృం దం పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు మోక్షేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, రమేష్, వెంకటేశ్వరరావులు ఉన్నారు.

'క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి'

పాములపాడు: క్షయవ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ మస్తానయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన పాములపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షయవ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మస్తానయ్య మాట్లాడుతూ.. రెండువారాలకు మించి ఎడతెరిపిలేని దగ్గుతోపాటు గళ్ల, గళ్లలో రక్తంపడడం, ఆకలిమందగించడం, బరువు తగ్గిపోవడం, సాయంత్రవేళా జ్వరం రావడం వంటి లక్షణాలు కనిపించినట్లుయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

గళ్లపరీక్షలో క్షయవ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే క్షయవ్యాధి నివారణ మందులు ఇస్తున్నామన్నారు. ప్రథమ దశలోనే క్షయ వ్యాధిని గుర్తించి డాట్స్ ద్వారా చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘నేటి నుంచి నందిపాడులో విగ్రహ ప్రతిష్ఠ పూజలు’

కొలిమిగుండ్ల: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో నిర్మించిన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ పూజలు మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు మండల ధర్మప్రచారక్ శ్రీనివాసులు సోమవారం తెలిపారు. గ్రామంలోని దళితవాడలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో కొత్త రామాలయాన్ని నిర్మించారు. 29 నుంచి 31వ తేదీ వరకు ప్రతిష్ఠ పూజలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

గంగ ఒడికి గణనాథులు



నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



బనగానపల్లె: పట్టణంలో గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు విగ్రహాల ఊరేగింపు కొనసాగింది. పట్టణంలో మొత్తం 50 విగ్రహాలను ఏర్పాటుచేశారు. పెండేకంటి నగర్, అమ్మవారి శాల, వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం, కూరగాయల మార్కెట్, తెలుగుపేట, నాయీబ్రాహ్మణ కాలనీ, బోయపేట, పంచమపేట, దళిత కాలనీ, విద్యుత్ కార్యాలయం, జీఎం టాకీసు, మంగళవారం పేట, కొండపేట, అవుకుమెట్టలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ట్రాక్టర్లు, లారీల్లో ఎక్కించారు. యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. మహిళలు మిద్దెల మీద ఉంచి విగ్రహాల ఊరేగింపును తిలకించారు. పెట్రోల్ బంక్ కూడలి, ఎల్ఐసీ కార్యాలయం, కూరగాయల మార్కెట్, పాత బస్టాండు, ఆస్థానం రోడ్డు, పెట్రోల్ బంక్, జీఎం టాకీసు మీదుగా కుందూనదిలో నిమజ్జనానికి తరలించారు. ఎస్ఐ రాకేష్, అవుకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రమాదవశాత్తూ నదిలో పడిపోయిన వారిని కాపాడేందుకు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. టంగుటూరు సమీపంలోని పెద్దమ్మ గుడి వద్ద భక్తులకు అన్నదానం చేశారు. యాగంటిపల్లెలో కూడా నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమంలో గణేష్ నిమజ్జన కమిటీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యాధ్యక్షుడు లాయర్ మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు, జగన్నాథ రెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగముని, సూరి, నాగమల్లారెడ్డి పాల్గొన్నారు.

వర్షంలోనే విగ్రహాల ఊరేగింపు

బనగానపల్లె: గణేష్ నిమజ్జనం సందర్భంగా విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం సోమవారం జరుగుతుండగా సాయంత్రం 6 గంటల నుంచి వర్షం ప్రారంభమైంది. మొదట చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం తరువాత ఎక్కువ స్థాయిలో కురుస్తున్నా ఊరేగింపుకార్యక్రమం కొనసాగించారు. యువకులు వర్షంలో మరింత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ నిమజ్జనంలో పాల్గొన్నారు. సుమారు 20 విగ్రహాలు వర్షంలోనే ముందుకు సాగాయి. ఇదిలా ఉండగా బనగానపల్లె మండలంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గత 10 సంవత్సరాల్లో ఏనాడు కూడా వర్షంలో నిమజ్జనం జరగలేదు.

బేతంచెర్ల మండలంలో..

బేతంచెర్ల: పట్టణంలో వాడవాడలా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు వాటికి పూజలు చేసి సోమవారం నిమజ్జనం చేశారు. ఉదయం 11 గంటల నుంచి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. పాతబస్టాండు మీదుగా సాయంత్రం 5 గంటలకు అమ్మవారిశాలకు చేరుకొని అక్కడి నుంచి ముద్దవరం కుంటకు తరలించారు. ఊరేగింపులో యువకులు రంగులు చల్లుకుంటూ ముందుకు సాగారు. జెండాపేట మసీదు వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా పత్తికొండ విజయ్‌సింహ, తహసీల్దారు అంజనాదేవి, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నిమజ్జనం రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. ఊరేగింపు సందర్భంగా పట్టణంలో విద్యుత్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. నిమజ్జనంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా డోన్ డీఎస్పీ బాబా ఫకృద్దీన్ ఆధ్వర్యంలో సీఐ కంబగిరరాముడు, పత్తికొండ సీఐ విజయసింహ, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ కేంద్ర కమిటీ నాయకులు కృష్ణమూర్తి, గోపాల్, అనంత రమణ, అశోక్‌కుమార్, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు మల్లు హుస్సేన్‌రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు.



బనగానపల్లెలో నిమజ్జనోత్సవంలో చెక్కభజన



బేతంచెర్లలో నిమజ్జనానికి తరలిస్తున్న గణేశులు

లడ్డూ రూ.40వేలు :

సర్వజన గణేష్ లడ్డూను రూ.40వేలకు ఎల్లనాగయ్య సోమవారం వేలంలో దక్కించుకున్నారు. వాసవీ వినాయక లడ్డూని రూ.14,900, హుండీ రూ.4400లకు ఆర్యవైశ్యులు వేలం పాడి దక్కించుకున్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోవెలకుంట్ల: కడప జిల్లా రాజంపేటలోఈ నెల 27న జరిగిన కరాటే పోటీల్లో స్థానిక ప్రగతి స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయురాలు ఆరీఫాబేగం తెలిపారు. అండర్ -12 విభాగంలో చరణ్, మహ్మద్ అఫ్రీది బంగారు పతకాలు సాధించారని, వారిని వ్యాయామ ఉపాధ్యాయుడు సుధీర్ కుమార్‌ను కరస్పాండెంట్ గఫూర్, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ గఫూర్

కురుస్తున్న వర్షాలతో రైతుల్లో హర్షం

సంజామల: మండలంలో గత 3 రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభం నుంచి ఇంతటి భారీ వర్షాలు కురవడం ఇదే ప్రథమమని రైతులు పేర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 90 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో సోమవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. వర్షాల రాకతో కుంటలు, వాగులు, వంకలు పుష్కలంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని 10 గ్రామాలకు ఆయువు పట్టు అయిన పాలేరువాగు సమృద్ధిగా ప్రవహిస్తుండడంతో పరివాహకంలో నాట్లు వేస్తూ, వేసేందుకు పరివాహక రైతులు సిద్ధం అవుతున్నారు.



పుష్కలంగా ప్రవహిస్తున్న పాలేరువాగు

‘వీఆర్‌ల జీతాలు పెంచాలి’

కోవెలకుంట్ల: వీఆర్ఏల జీతాలు పెంచి రెగ్యులర్ చేయాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యరాజు ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు రూ.10,700 వేతనాలు ఇస్తున్నారని, ఏపీలో రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నుంచి విజయవాడలో సెప్టెంబర్ 5వ తేదీ వరకు రిలే దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పక్కీర, బాషా, నాయుడు పాల్గొన్నారు.

భవిత కేంద్రం తనిఖీ

బనగానపల్లె: మండల కేంద్రంలోని భవితసెంటర్‌ను భవిత ప్రాజెక్టు అధికారులు రామచంద్రారెడ్డి, హుస్సేన్ సోమవారం తనిఖీ చేశారు. కేంద్రంలో జరిగే కార్యక్రమాలు, కేంద్రానికి వచ్చే విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఐఈఆర్టీలు శ్రీనివాస రావు, ఇందిర డీటీపీ పుల్లారెడ్డి, సీఆర్పీ సుబ్బలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

‘నిరసన దీక్షను జయప్రదం చేయండి’

బేతంచెర్ల: ఎస్టీయూ రాష్ట్ర పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ముందు నిర్వహించే నిరసన దీక్షను ఉపాధ్యాయులు, ఉద్యోగులు జయప్రదం చేయాలని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆజాంబేగ్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004లో కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులుగా నియమితులైన వారికి పింఛన్ రద్దు చేస్తూ కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం కాంట్రీబ్యూటరీ పింఛ న్ అమలు చేయడం దారుణమన్నారు. దీక్షకు మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయు లు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు. సమావేశంలో పాపారాయుడు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో

కొలిమిగుండ్ల: వ్యక్తిగత మరుగుదొడ్ల పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాల ని ఎంపీడీవో శోభారాణి కోరారు. సోమవా రం మండలంలోని కల్వటాల గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహ న కల్పించారు. మరుగుదొడ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందచేశారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు విజయరాజు, రాఘవరెడ్డి, సర్పంచు భూ లక్ష్మీ పాల్గొన్నారు.



మంజూరు పత్రాన్ని లబ్ధిదారుకు అందచేస్తున్న ఎంపీడీవో శోభారాణి

'చట్టాలపై అవగాహన పెంచుకోవాలి'

ఆళ్లగడ్డ: సమాజంలోని ప్రతి మనిషి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి నరేష్ అన్నారు. పట్టణంలోని సబ్‌జైలు ఆవరణంలో రిమాండ్ ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును సోమవారం నిర్వహించారు. రిమాండ్ ఖైదీగా ఉన్నవారు న్యాయవాదులను కేసులు వాదించేందుకు ఆర్థిక స్తోమత లేక పోతే ప్రభుత్వమే న్యాయవాదిని నియమిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీ దివాకర్, సబ్ జైలు సూపరింటెండెంట్ అజ్గర్‌హుసేన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుతో టీడీపీ నాయకుల సంబరాలు

బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టిన కార్యకర్తలు


టీడీపీ కార్యాలయ ఆవరణలో సంబరాలు జరుపుకుంటున్న పార్టీ నాయకులు


శీనయ్య కార్యాలయం వద్ద బాణసంచా పేలుస్తూ..

బనగానపల్లె: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. నాయకులు బీసీ బాలతిమ్మారెడ్డి, బీసీ రాజారెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ టీడీపీ అధ్యక్షుడు అన్వర్‌సాహెబ్, టీడీపీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్, కార్యదర్శి భూషన్న, బలనాయుడు, తిరుపతి నాయక్, బాబయ్య, నాగేశ్వర రెడ్డి, శేఖర్ రెడ్డి బాణసంచా పేల్చి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించిన వైసీపీ నాయకులకు నంద్యాల ప్రజలు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. స్థానిక శీనయ్య కార్యాలయం వద్ద నాయకులు పక్కీర్‌రెడ్డి, పక్కీర్‌రెడ్డి, మల్లారెడ్డి, శీనయ్య బాణసంచా పేల్చారు.

చంద్రబాబు సుపరిపాలనే గెలిపించింది


అన్వర్‌సాహెబ్

బనగానపల్లె: ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించిందని టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు అన్వర్‌సాహెబ్ తెలిపారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి నంద్యాల ప్రజలు టీడీపీకి పట్టం కట్టారన్నారు. గోస్పాడు మండలంలో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశారని చెప్పారు.

అవినీతి పార్టీకి గుణపాఠం చెప్పారు

● ఎమ్మెల్యే బీసీ



బనగానపల్లె: అవినీతి పార్టీ వైసీపీకి నంద్యాల ప్రజలు గుణపాఠం చెప్పారని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలే పార్టీ గెలుపునకు కారణాలని చెప్పారు. తనకు అప్పగించిన గోస్పాడు మండలంలో 1800 పైగా మెజారిటీ సాధించామన్నారు. కాకినాడ మున్సిపల్ ఎన్నికలలోనూ భారీ మెజారిటీ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

గెలుపు సంబరాలు


కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

బనగానపల్లె: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపొందడంతో రాష్ట్ర కనీస వేతనాల సంస్థ డైరెక్టర్ పీఎల్ఎన్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్షుడు పాండుయాదవ్, కార్యదర్శి భూషన్న, నాయకులు బాలనాయుడు, తిరుపతి నాయక్ సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.

కోవెలకుంట్లలో సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న భూమా కుటుంబసభ్యులు, అభిమానులు


మార్కెట్‌యార్డు చైర్మన్ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చుతున్న టీడీపీ నాయకులు

కోవెలకుంట్ల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందారెడ్డి విజయం సాధించడంతో కోవెలకుంట్లలో సోమవారం టీడీపీ నాయకులు, భూమా బంధువులు, అభిమానులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. భూమా కుటుంబానికి కోవెలకుంట్ల మండలంలో బంధుత్వం, అభిమానులు ఉండడంతో సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ మార్కెట్‌యార్డు చైర్మన్ నాగేశ్వర రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మురళి, కో ఆప్షన్ మెంబర్ కాశీం, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పూత రామచంద్ర రావు, ఆర్‌కే ఇక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షురాలు దస్తగిరమ్మ, మాజీ ఎంపీటీసీ సరోజమ్మ, మోహన్ రెడ్డి, గోస్పాడు శ్రీనివాస రెడ్డి, కానాల వీరశేఖర్ రెడ్డి, వేణు, ప్రకాష్ రెడ్డి, గుంజలపాడు కృష్ణారెడ్డి, కలుగొట్ల భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, వల్లంపాడు వెంకటరామిరెడ్డి, మాణిక్యరెడ్డి, ముదిగేడు శివారెడ్డి, గుంజలపాడు ఈశ్వర్ రెడ్డి, గోపవరం రామేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

గోస్పాడు మండలంలో టీడీపీ పట్టు

బనగానపల్లె: నంద్యాల ఉప ఎన్నికకు గోస్పాడు మండల ఇన్‌చార్జీగా వ్యవహరించిన ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టీడీపీకి మెజారిటీ వచ్చేలా కృషి చేశారు. సోమవారం వెలువడిన ఫలితాల్లో బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్లతో గెలుపొందారు. గోస్పాడు మండలంలో 17వ రౌండ్‌లో టీడీపీకి 5133, వైసీపీకి 4148 ఓట్లు రాగా, 985 ఓట్లు టీడీపీకి మెజారిటీ సాధించింది. 18వ రౌండ్‌లో 4467 ఓట్లు టీడీపీకి రాగా, 3961 ఓట్లు వైసీపీకి రాగా టీడీపీ 506 ఓట్లు మెజారిటీ సాధించింది. 19వ రౌండ్‌లో టీడీపీకి 921 ఓట్లు రాగా, వైసీపీకి 554 ఓట్లు వచ్చాయి. ఈ రౌండ్‌లో 367 ఓట్లు మెజారిటీ టీడీపీ సాధించింది. గోస్పాడు మండలంలో ఎమ్మెల్యే బీసీతో పాటు కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ప్రణాళికాబద్ధంగా ఓటర్లను ఆకట్టుకొని టీడీపీకి 1858 ఓట్లు మెజారిటీ సాధించి పెట్టారు. మొదట్నుంచి గోస్పాడు మండలం వైసీపీకి 6 వేలకు పైగా మెజారిటీ వస్తుందని ఎన్నికల సర్వేలు, విశ్లేషకులు భావించారు. గోస్పాడు మండలంలో మెజారిటీ కోసం కృషి చేసిన ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

అభివృద్ధికే పట్టం కట్టారు

సంజామల: నంద్యాల ఉప ఎన్నికలో నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని తెలుగుదేశం పార్టీ జిల్లా ఇన్‌చార్జి పెండేకంటి కిరణ్‌కుమార్, మండల ఇన్‌చార్జ్ మద్దిలేటి రెడ్డి పేర్కొన్నారు. ఉప ఎన్నికలో నంద్యాల నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని కాంక్షించి ఏకపక్షంగా ఓటు వేశారన్నారు. 27,466 ఓట్ల మెజార్టీ టీడీపీకి రావడం హర్షించదగ్గ విషయమన్నారు.

టీవీలకు అతుక్కుపోయిన జనం

బనగానపల్లె: నంద్యాల ఉప ఎన్నిక ఫలితం కోసం సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నియోజకవర్గంలోని ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. రాష్ట్రంలో ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఎన్నికలో టీడీపీ తరుపున బ్రహ్మానందరెడ్డి, వైసీపీ తరపున శిల్పా మోహన్‌రెడ్డి బరిలో దిగారు. వచ్చే సాధారణ ఎన్నికలకు ఈ ఎన్నికనే దిక్సూచిగా భావించి నియోజకవర్గంలో గెలుపు, ఓటములపై బెట్టింగ్ జరిగింది. విజయం ఏ పార్టీని వరిస్తుందోనని మధ్యాహ్నం వరకు ఎదురుచూశారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందారెడ్డి వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై 27,466 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడంతో ఉత్కంఠకు తెర పడింది.

పాఠశాలల తనిఖీ


కునుకుంట్ల ప్రాథమిక పాఠశాలలో రికార్డులను తనిఖీ చేస్తున్న ప్రాజెక్టు ఆఫీసర్ రామచంద్రారెడ్డి

అవుకు: పట్టణంలోని మెయిన్, కునుకుంట్ల ప్రాథమిక, ఐఈఆర్‌టీ పాఠశాలలను సోమవారం సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ రామచంద్రారెడ్డి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉచితంగా విద్య, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పుస్తకాలను పంపిణీ చేస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. దివ్యాంగుల కోసం భవిత కేంద్రాల్లో ఆటపాటతో కూడిన విద్యను బోధిస్తున్నారని చెప్పారు. రామచంద్రారెడ్డి వెంట ఐఈటీవో హుస్సేన్‌సాహెబ్, ఎంఈవో శ్రీధర్ రావు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగమణి, శివరంగయ్య, విజయభాస్కర్, ఐఈఆర్‌టీ రాజేశ్వర రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుబ్బరాయుడు, ఈపీసీ పరమేశ్వరయ్య, సీఆర్పీలు మహబూబ్ బాషా, రామ్మోహన్, శ్రీనివాసులు ఉన్నారు.

కుందూనదికి జలకళ


ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది

ఉయ్యాలవాడ: మండలంలోని రూపనగుడి గ్రామ సమీపంలో ఉన్న కుందూ తీరం ఉధృతంగా ప్రవహిస్తోంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు చేరింది. నదీతీర ప్రాంతంలో ఉన్న రైతులు వరి పంటను సాగు చేయటానికి సిద్ధమయ్యారు. నారుమళ్లు వేసి 50 రోజులు దాటినప్పటికీ వరిసాగుపై మొగ్గు చూపుతున్నారు. 10 రోజుల క్రితం వర్షాలు పడక పోవటంతో రబీ సీజన్‌లో శనగ పంట సాగు చేసుకోవాలనుకున్న రైతులు కుందూకు నీళ్లు రావటంతో వరిసాగుపైనే మొగ్గు చూపుతున్నారు.

ఒకే ఈతలో ఐదు మేక పిల్లలు

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో తుపాకుల లక్ష్మీనర్సయ్యకు చెందిన మేక ఒకే ఈతలో ఐదు మేక పిల్లలకు సోమవారం జన్మనిచ్చింది. సాధారణంగా మేకకు రెండు నుంచి నాలుగు మేక పిల్లలు ఒకే ఈతలో పుడతాయని, ఐదు మేక పిల్లలు పుట్టడం అరుదని పశువైద్యాధికారి పుల్లయ్య తెలిపారు. 5 మేక పిల్లలు చూసేందుకు పలువురు రైతులు, పెంపకందారులు, గ్రామస్థులు తరలివచ్చారు.

'ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించాలి'

ప్యాపిలి: ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించాలని ఎంపీడీవో అమృతరాజ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు 11వేల ఇళ్లకు సంబంధించి వివరాలు లేవన్నారు. కావునా గ్రామాలు తిరిగి ఇళ్లకు సంబంధించిన రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులను సేకరించాలన్నారు. అక్టోబరు ఆఖరులోపు తప్పకుండా డంపింగ్‌యార్డులను నిర్మించాలన్నారు. సమావేశంలో ఏపీవో షకూర్, కార్యదర్శులు జనార్దన్, నాగయ్య పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

హౌస్ సర్వే చేపట్టండి

● డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి

డోన్(రూరల్): గ్రామాల్లో హౌస్ సర్వే చేపట్టాలని డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి వైశాల్యం, చుట్టు కొలతలతోపాటు వీధిలైట్లు, రోడ్లు తదితర సమాచారాన్ని సర్వే చేసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఈ నెలాఖరులోపు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సిగ్నల్ సమస్య వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఈవోఆర్డీ మణిమంజరి పంచాయతీరాజ్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం


వీరన్నగట్టు చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

వెల్దుర్తి: పట్టణంలో సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జనం ఘనంగా ముగిసింది. వాడవాడలా కొలువుతీరిన వినాయకుడిని గత నాలుగురోజులుగా ప్రజలు భక్తి,శ్రద్ధలతో పూజలు చేశారు. పట్టణంలోని 2వవార్డులో నెలకొల్పిన మట్టి వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం 11గంటల నుంచే ఎస్ఐ ఖాజావలి ఆధ్వర్యంలో ఊరేగింపు మొదలైంది. స్థానిక వీరన్నగట్టు చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.


నిమజ్జనానికి మట్టి వినాయకుడు


విక్టరీ సంకేతం చూపుతున్న టీడీపీ నాయకులు


స్వీట్లు తినిపిస్తూ...


తెలుగుయువత నాయకుల సంబరాలు

టీడీపీ సంబరాలు

డోన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంలో సోమవారం డోన్ పట్టణంలో సంబరాలు మిన్నంటాయి. టీడీపీ నాయకుల్లో ఆనందం వెల్లివిరిసింది. మిఠాయిలు పంచుతూ.. బాణాసంచ పేలుస్తూ సందడి చేశాయి. గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున కేఈ స్వగృహానికి చేరుకున్నారు. ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ టీఈ కేశన్నగౌడ్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు తిమ్మయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ వలసల రామక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తకోట శ్రీను, మాజీ సింగిల్‌విండో చైర్మన్ సోమేష్‌యాదవ్ తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణాసంచ పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కేఈ స్వగృహం నుంచి పాతబస్టాండు వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండులో పార్టీ నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఆలా రాంకుమార్ పాతబస్టాండులో మిఠాయిలు పంపిణీ చేశారు. తెలుగు యువత నాయకులు హుస్సేన్ ఆధ్వర్యంలో మోటార్‌బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలంకొండ నబి, గౌతమ్‌కుమార్‌రెడ్డి, దేవరబండ వెంకటనారాయణ, గుమ్మకొండ రంగస్వామి, రేగటి అర్జున్‌రెడ్డి, సుధీష్, రంజిత్‌కిరణ్, నేరేడుచెర్ల వెంకటేశ్వర్లు, క్వాలిటీ అబ్దుల్లా, భాష్యం శ్రీధర్‌గౌడ్, ఆంజనేయగౌడ్, ఆలా మల్లికార్జునరెడ్డి, వెంకటనాయునిపల్లె శ్రీను, జగదుర్తి ప్రతాప్‌రెడ్డి, బావిరెడ్డి, చక్రపాణిగౌడ్, కిరణ్‌యాదవ్, నూర్‌బాష, మధుసూధన్‌రెడ్డి, కౌన్సిలర్లు రాజు, పెద్దయ్య, గోపాల్, చిన్నతిమ్మయ్యయాదవ్, తాడూరు వెంకటరమణయ్య, గోవిందరెడ్డి, వెంకటసుబ్బయ్యగౌడ్, అలేబాదు పరమేష్, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, జగదుర్తి మోహన్‌రెడ్డి, చెన్నయ్య, నాయక్, దొరపల్లి నాగరాజుగౌడ్, రంగస్వామి, కొచ్చెర్వు రామాంజనేయులు నాయుడు, అశోక్, సింగిల్‌విండో వెంకటరాముడు, ఉడుములపాడు నాగేంద్ర, రామచంద్రుడు, ఆర్‌ఎంపీ రఫీ, అ రవింద్ పాల్గొన్నారు.

ఉదయం నుంచే టీవీల ముందు:

నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలను తెలుసుకునేందుకు డోన్ పట్టణంలో ఉదయం నుంచే టీవీలకు జనం అతుక్కపోయారు. టీడీపీ ఆధిక్యం సాధించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. పట్టణంలో టీడీపీ విజయం పలువురు బెట్టింగ్‌రాయుళ్లను ఆనందం మిగిల్చగా, వైసీపీ ఓటమి పలువురు బెట్టింగ్‌రాయుళ్లను భారీ నష్టాన్ని మిగిల్చింది. పట్టణంలో పలువురు బెట్టింగ్‌రాయుళ్లు టీడీపీ 5వేలమెజార్టీ మించి రాదని బెట్టింగ్‌లు పెట్టిన వారికి ఊహించని మెజార్టీ రావడంతో రూ.లక్షల్లో నష్టపోయారు.


ప్యాపిలిలో సంబరాలు

ప్యాపిలి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో సోమవారం ప్యాపిలిలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఎదురుగా, కిందిగేరిలో బాణాసంచ పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సరస్వతి మాట్లాడుతూ నంద్యాల ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌యాదవ్, నాయకులు రమేష్, కోదండరామయ్య, హోసూరు రంగారెడ్డి, మోపూరి రాము, రాంపురం వెంకటేష్, కాంతారెడ్డి, రామదాసు, ఓబులేసు, వార్డు మెంబర్ వెంకటేష్, గోపాల్‌లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది బీసీల విజయం

డోన్(రూరల్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలవడంలో బీసీల పాత్ర ఎంతో ఉందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.ఇ.నాగరాజు అన్నారు. సోమవారం డోన్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ కేఈ కుటుంబ సభ్యులు కేఈ కృష్ణమూర్తి, కేఈ ప్రభాకర్, కేఈ ప్రతాప్ నంద్యాలలో టీడీపీ అభ్యర్థి గెలుపుకు ఎంతో శ్రమించారని కొనియాడారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సోమన్నగౌడ్, మహమ్మద్‌రఫి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

డోన్‌లో వర్షం



డోన్(రూరల్): డోన్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం కధాటిగా గంటలపాటు వర్షం కురిసింది. ఈ వర్షంతో పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాలు చిత్తడిగా మారాయి. ఆటోనగర్‌లోని వీధుల్లో నీరు నిల్వడంతో ఆ ప్రాంత వాసులు బయటకు రావడానికి అవస్థలు పడ్డారు.

'పెట్రోలు, డీజిల్ బంకు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి'

కర్నూలు(న్యూసిటీ): జిల్లాలో వాహనదారులను అనేక రకాలుగా మోసం చేస్తూ, అవినీతికి పాల్పడుతున్న పెట్రోలు, డీజిల్ బంకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రక్షణ ఆటో అండ్ ఫోర్ వీలర్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుంకన్న, బాబుఖాన్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెట్రోలు, డీజిల్లో కిరోసిన్‌తో పాటు ప్రస్తుతం నీళ్లు కూడా కలుపి పూర్తిగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి బంకులను గుర్తించ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మానసిక వికలాంగులకు న్యాయ సహాయం

లోక్ అదాలత్ జడ్జి ఎంఏ సోమశేఖర్


పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి సోమశేఖర్

కర్నూలు(కల్చరల్): మానసిక వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని లోక్ అదాలత్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ అన్నారు. సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మరియదాన్ ఛారిటబుల్ ట్రస్ట్‌లోని మానసిక వికలాంగులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ మహిళలు, పిల్లలు, రూ. లక్షలోపు వార్షిక ఆదాయం ఉన్న వారికి, విపత్తులకు గురైన వారికి, మానసిక వికలాంగులకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు తిరుపతయ్య, రవిరాజు, రాంపుల్లయ్య పాల్గొన్నారు.

'సృజనాత్మకతను ప్రతిబింభించేవే సాంస్కృతిక పోటీలు'

కర్నూలు(కల్చరల్): యవతలోని సృజనాత్మకతను ప్రతిబింబించేలా సాంస్కృతిక పోటీలు నిలుస్తాయని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ అన్నారు. సోమవారం కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, ఐఎస్‌టీఈ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రతిభ పోటీలు నిర్వహించారు. పాటలు, వక్తృత్వ, డిబేట్, సెమినార్ తదితర అంశాలు వ్యక్తిగత, బృంద విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీవీఎం మోహన్ మాట్లాడుతూ ప్రతిభా పోటీలు మానసిక వికాసంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. కళాశాల వైస్‌చైర్మన్ జీ.వంశీధర్ మాట్లాడుతూ విద్యార్థినులకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించే ఇలాంటి పోటీ ల నిర్వహణలో తమ కళాశాల ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్‌బాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి బి.శ్రీదేవి, ఐఎస్‌టీఈ కన్వీనర్ అహల్య, ప్రోగ్రామ్ ఆర్గనైజర్ అనంతలక్ష్మి, వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్


కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గిరిజన సమాఖ్య నాయకులు

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్రంలో గిరిజనులకు చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.గోవింద్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట జిల్లా ప్రధాన కార్యదర్శి రాముడు అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. అనంతరం గోవిందు మాట్లాడుతూ గిరిజన తాండాలు, గూడేలను గ్రామపంచాయతీలుగా చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి అందజేస్తామని చెప్పిన సీఎం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. వారంరోజుల కిందట కట్టమంచి విద్యా సంస్థల్లో ప్రీతిబాయి అనే గిరిజన విద్యార్థి హత్యకు గురైతే ఆ హత్యను పోలీసులు, యాజమాన్యం ఆత్మహత్యగా చిత్రీకరించి కేసును తప్పుదోవ పట్టించాయని ధ్వజమెత్తారు. ప్రీతిబాయిని హత్యచేసిన దోషులను శిక్షించే వరకు ఆమె తల్లితండ్రులకు సమాఖ్య వెన్నుదన్నుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమలింగప్ప, సీపీఐ జిల్లా కార్యదర్శి కే.రామాంజనేయులు, సీపీఐ నగర కార్యదర్శి ఎన్.రసూల్. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ మాణిక్యం, సమాఖ్య జిల్లా ఆర్గనైజర్ గరికపాటి రవి, అధ్యక్షుడు జయరామ్ నాయక్, హనుమంతు పాల్గొన్నారు.

మహిమాన్వితుడు హజ్రత్ సయ్యద్ షా

అబ్దుల్ లతీఫ్ లావుబాలి

రేపటి నుంచి లావుబాలీ దర్గాలో ఉర్సు మహోత్సవాలు


ఉర్సు మహోత్సవానికి సిద్ధమైన లావుబాలీ దర్గా

కర్నూలు(కల్చరల్): హిందూ, ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న పాతనగరంలోని హజ్రత్ సయ్యద్ షా అబ్దుల్ లతీఫ్ లావుబాలి (ర.హ) 388వ ఉర్సు మహోత్సవాలు బుధవారం నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

మూడు రోజులపాటు ఉర్సు మహోత్సవాలు

హజ్రత్ సయ్యద్ షా అబ్దుల్ లతీఫ్ లావుబాలీ ఉర్సు మహోత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ ఆరిఫ్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ మహోత్సవాలకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా హజ్రత్ సయ్యద్ షా భక్తులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉదయం 6 గంటలకు ససల్-ఎ-షరీఫ్ నిర్వహిస్తారని తెలిపారు. అసర్ నమాజ్ అనంతరం హల్‌కా-ఎ-జకీర్, రాత్రి 10 గంటలకు దర్గా సజ్జాదనీషన్ ఇంటి నుంచి గంధం ఊరేగింపు బయల్దేరి దర్గా షరీఫ్‌కు చేరుకుంటుందని తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు ఖురాన్ పఠనం, ఫాతెహా కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు ఈ ఉర్సు మహోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సీ.క్యాంప్ రైతు బజార్

సోమవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	26
వంకాయ	30-36
బెండ	12
పచ్చిమిర్చి	16-20
కాకర	14
బీర	16
క్యాలీఫ్లవర్	26
క్యారెట్	60
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	24
ఆలు	20
ఉల్లి	16-20
చౌలేకాయలు	16
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	36
ముల్లంగి	16
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2.00
అల్లం	60
చామ	40
క్యాప్సికం	50
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'అరెస్టు చేయాలి'

కర్నూలు(హాస్పిటల్): నందికొట్కూరు రోడ్డులోని బీటీఆర్ నగర్‌కు చెందిన శివకృష్ణపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కే.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితున్ని సీపీఎం ప్రతినిధి బృందం పరామర్శించింది. మారణాయుధాలతో దారుణంగా దాడి చేసిన వారిని పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడం సరి కాదని ఆయన అన్నారు.

'యథావిధిగా పల్లెపిలుపు'

కల్లూరు: మండలంలో బుధవారం నుంచి పల్లెపిలుపు కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని ఎంపీడీవో అన్వరాబేగం సోమవారం తెలిపారు. నోడల్ అధికారి ఆదేశాల మేరకు గ్రామాల్లో తప్పనిసరిగా అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.

నేడు బస్సులో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సులో		నాన్ ఏ/సీ బస్సులో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	98	34	247	173
బెంగళూరు	23	31	192	184
చెన్నై	0	66	66	32
విజయవాడ	0	0	254	165

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

ఉచిత కంప్యూటర్ శిక్షణ

కర్నూలు(కల్చరల్): నగరంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు త్రెడ్జ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోఆర్డినేటర్ జి. రేణుక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసైన వారు తమ ఆధార్, రేషన్ కార్డుతోపాటు 2 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో స్పాట్ అడ్మిషన్‌కు హాజరుకావచ్చని ఆమె పేర్కొన్నారు. సప్తగిరి నగర్‌లోని త్రెడ్జ్ ఇన్ఫర్మేషన్ కార్యాలయంలో మంగళవారం, బుధవారం సంప్రదించి, అడ్మిషన్ పొందవచ్చని, ఇతర వివరాలకు సెల్ 8977536367లో సం ప్రదించవచ్చని ఆమె తెలిపారు.

శిల్పా సోదరులు రాజకీయాల నుంచి వైదొలగాలి

- 2019 ఎన్నికల్లో అధికారం టీడీపీదే
- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్
- ఉప ముఖ్యమంత్రి కేఈ నివాసం వద్ద సంబరాలు

కర్నూలు(కార్పొరేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తామని సవాల్ విసిరిన శిల్పా సోదరులు మాటపై నిలబడాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి నివాసం వద్ద ఏపీఎస్ఐడీసీ చైర్మన్ కేఈ ప్రభాకర్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు యాదవ్, మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ పదవుల కోసం టీడీపీకి ఎగనామం పెట్టి వైసీపీలో చేరిన శిల్పా సోదరులకు నంద్యాల ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారని వారు అన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపునకు ఉపముఖ్యమంత్రి కేఈతో పాటు ఏపీఎస్ఐడీసీ చైర్మన్ కేఈ ప్రభాకర్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. వైసీపీ అధినేత నంద్యాలలో 15 రోజులు మకాం వేసి ప్రచారం నిర్వహించినా ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారని వారు తెలిపారు. టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, సుశీలమ్మ మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే, సినీ నటి రోజాకు ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు లాంటివన్నారు. సమావేశం టీడీపీ నాయకులు మంజూనాథ్ రెడ్డి, నాగరాజు, మారెన్న, సత్రం రామకృష్ణ, నాగేంద్రుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఉప ముఖ్యమంత్రి కేఈ నివాసం వద్ద కార్యకర్తల సంబరాలు

ఎమ్మెల్యే ఎస్వీ కార్యాలయం వద్ద

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంతో నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అభిమానులు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకొని ఆనందం పంచుకున్నారు.

కల్లూరులో..: నంద్యాల ఓటర్లు అభివృద్ధికి ఓటు వేశారనీ తెలుగు యువత రాష్ట్ర నాయకులు జంపాల మధుసూదన్‌రావు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కల్లూరు ఐటీసీ సెంటర్ బాణాసంచా పేల్చి కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

అభివృద్ధికి పట్టం కట్టారు

నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని టీడీపీ నగర అధ్యక్షుడు తిరుపాలు బాబు అన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెపారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. బజారి, షాబీర్, వేణు, సుంకన్న, హవిలాన్‌బాబు, జక్రియబాషా తదితరులు పాల్గొన్నారు.


రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ కార్యాలయం వద్ద కార్యకర్తల సంబరాలు



అభివృద్ధికే పట్టం కట్టిన నంద్యాల ప్రజలు

కల్లూరు: పాణ్యం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి ఏరాసు ప్రతాప్‌రెడ్డి నివాసంలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, మౌలాలి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మంచాలకట్ట భాస్కర్‌రెడ్డి, బీచుపల్లి, వెంకటస్వామి, సుంకన్న, రామ్‌లాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే కే.మార్కాపురం గ్రామంలో కల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన కేక్ కట్ చేసి ఎంపీటీసీలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉల్లిందకొండ వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, సహేరాబీ, మద్దిలేటి, ఎంపీటీసీలు యాగ ంటయ్య, లక్ష్మయ్య, రంగారెడ్డి, మస్తాన్ నాయు డు, సర్పంచ్ లక్ష్మి, అయ్యన్న పాల్గొన్నారు.



ఏరాసు ప్రతాపరెడ్డి ఇంట్లో కార్యకర్తల సంబరాలు

కల్లూరు ఐటీసీ సర్కిల్‌లో...

భూమా కుటుంబానికి నంద్యాల ప్రజలు పట్టం కట్టి అభివృద్ధి వైపు అడుగులు వేశారని కల్లూరు ఎంపీపీ వాకిటి మాధవి పేర్కొన్నారు. బ్రహ్మానందరెడ్డి భారీ విజయం కైవసం చేసుకున్న నేపథ్యంలో ఐటీసీ సర్కిల్‌లో అర్బన్, రూరల్ టీడీపీ శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.



ఐటీసీ సర్కిల్‌లో టీడీపీ కార్యకర్తల సంబరాలు

మాలమహానాడు ఆధ్వర్యంలో..

కర్నూలు(కల్చరల్): ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చేసి నంద్యాల ప్రజలు టీడీపీని గెలిపించారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి అన్నారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

'ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి'



సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ

కర్నూలు(సీ.క్యాంప్): ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మురళీకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో విద్యుత్ ఉద్యమంలో అమరులైన నా యకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సంస్మరణ సభలో మురళీకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రపం చ బ్యాంక్ విధానాల అమలుకు ఏపీ ఎలక్ట్రి సిటీ బోర్డును మూడుముక్కలు చేయటాన్ని వ్యతిరేకిస్తూ చేసిన పోరాటాల్లో ఎంతో మంది నాయకులు అమరులైనారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలకు అభివృద్ధి పేరుతో రూ. 1,700 కోట్లు కేటాయించడం ప్రజాధనం దుర్వినియోగమేనన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి ఆశయాలను నెరవేర్చాలన్నారు. బీజేపీ, టీడీపీ ప్రభుత్వం సరళీకృత విధానాల కు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

'విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి'



ధర్నా నిర్వహిస్తున్న విద్యుత్ కార్మికులు

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ శాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులతో ఆయన విద్యుత్ భవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఈ భార్గవరాముడుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రాజు, శ్రీనివాసులు, రామకృష్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

'సంఘాల సమస్య పరిష్కరించండి'



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కర్నూలు(అగ్రికల్చర్): జాతీయ అభివృద్ధి సహకార సంస్థ ద్వారా గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి కేంద్రం రూ. 275 కోట్లు కేటాయించినా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని మంజూరు చేయకపోవడం దారుణమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ధ్వజమెత్తారు. సోమవారం కలెక్టరేట్ వద్ద జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఆ సంఘం సభ్యులు ధర్నా చేశారు. తెలంగాణాలో గొర్రెలు, మేకల సహకార సంఘాలకు 75 శాతం సబ్సిడీతో గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్నారని, ఏపీలో కూడా సత్వరమే కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్య.కా.సం అధ్యక్షుడు షడ్రక్ మాట్లాడుతూ గొర్రెల, మేకల సహకార సం ఘాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాముడు, గౌరవాధ్యక్షుడు మల్లేష్, నాయకులు మద్దిలేటి, ఎల్లరాజు, పుల్లయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

'ప్రతిరోజూ దంతాలు శుభ్రం చేసుకోవాలి'



వృద్ధురాలిని పరీక్షిస్తున్న డాక్టర్ రాయపు రామచంద్రారెడ్డి

కర్నూలు(హాస్పిటల్): ప్రతిరోజు తప్పకుండా నోటిని శుభ్రం చేసుకోవాలని వెంకట సాయి మల్టీస్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు, డాక్టర్ రాయపు రామచంద్రారెడ్డి సూచించారు. ఆరోగ్యభారతి ఆధ్వర్యంలో దిన్నెదేవరపాడు మారెమ్మ దేవాలయం వద్ద డాక్టర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. దంతాల పట్ల సరైన శ్రద్ధ కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రోజు దంతాలను ఉదయం, రాత్రి శుభ్రం చేసుకోవాలని, ముఖ్యంగా చిగుళ్లకు సంబంధించిన సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సునీత, ఆర్‌వీ శేషాచార్యులు, ఆరోగ్య భారతి విభాగ్ సంయోజక్ డాక్టర్ ఆర్.రామశర్మ, ఫార్మసిస్టు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీడీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు(సీ.క్యాంప్): బీడీ కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి అంజిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుంకన్న శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన బీడీ కార్మికుల యూనియన్ సమావేశంలో అంజిబాబు మాట్లాడుతూ బీడి కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే బీడీ యజమాన్యాల నుంచి గుర్తింపు కార్డులు ఇప్పించాలన్నారు. సమావేశంలో వర్కర్స్ యూ నియన్ అధ్యక్షుడు ఇక్బాల్ హుశ్శేన్, అబ్దుల్ దేశాయ్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య పరిష్కరించాలి'

కర్నూలు(న్యూసిటీ): పోస్టల్ శాఖ కర్నూలు డివిజన్ పరిధిలోని ఆదోని, కర్నూలు పోస్టల్ కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని నేషనల్ యూనియన్ పోస్టల్ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సంఘం డివిజన్ అధ్యక్షుడు మద్దిలేటిరెడ్డి, కార్యదర్శి పుల్లారెడ్డి, ఆదోని కార్యదర్శి జయచంద్ర సోమవారం నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ.సుబ్బారావుకు సమస్యలను విన్నవించారు. ఆదోని పోస్టల్ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్క రించాలని, కర్నూలు పోస్టల్ కాలనీలో పాత ట్యాంకుల స్థానంలో కొత్తట్యాంకులు నిర్మించాలని వారు కోరారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని సూపరింటెండెంట్ సుబ్బారావు వారికి హామీ ఇచ్చారు.

క్రీడా అవార్డు గ్రహీతలు వీరే..

కర్నూలు(స్పోర్ట్స్): జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా (1.4.2016 నుంచి 31.3.2017 వరకు) జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలో ప్రతిభ కనబర్చి మెడల్ సాధించిన జిల్లా క్రీడాకారుల జాబితాను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే.జగన్నాథరెడ్డి సోమవారం ప్రకటించారు. వీరందరూ మంగళవారం సాయంత్రం డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించే క్రీడా సంబరాల్లో హాజరై క్రీడా అవార్డు స్వీకరించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ టెన్నిస్ డెఫ్ క్రీడాకారిణి షేక్ జాఫ్రీన్ జెకోస్లోవేకియాలో పాల్గొని బంగారు పతకం సాధించడం విశేషం. షేక్ అర్షద్ (బాడ్మింటన్), కే.అమృతవర్షిణి (ఫెన్సింగ్) కే.వ్యాస్ (హాకీ) ఎస్.చాందిని (ఖో-ఖో), లక్ష్మీనారాయణరెడ్డి (మాస్టర్స్ స్విమ్మింగ్) గోవిందరెడ్డి, ఎన్.లక్ష్మిదేవి, వై.వెంకటసుబ్బమ్మ (మాస్టర్స్ అథ్లెటిక్స్), కే.మధు, కేఎల్. అపర్ణ, ఎన్.మల్లేశ్వరి (సెపక్‌తక్రా), సి.పేథూ, పీ.గౌతంరాజు, పి.రుహీనా, ఎస్.సౌంధరి, కే.కళ్యాణి (సాఫ్ట్ బాల్), ఎస్.సోనియా, హెచ్. హరీష్ కుమార్ (వాలీ బాల్), కే.చంద్రుడు, జి.నాగరాజు, షేక్ అర్షద్ (వీల్ ఛైర్ ఫెన్సింగ్) ఎల్.సాయి చందన (లాన్ టెన్నిస్) ఎంపికయ్యారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ జెట్టీ హాజరై బహుమతులు అందజేస్తారు.

'డీసీవోను సస్పెండ్ చేయాలి'

కర్నూలు(న్యూసిటీ): ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్‌లో సీఈవో షకీలా, డైరెక్టర్లు అనర్హులని తెలిసినా కూడా వారిని అందలమెక్కించిన జిల్లా సహకార అధికారి సుబ్బారావును వెంటనే సస్పెండ్ చేయాలని సంఘం విచారణ కమిటీ సభ్యుడు బాలసుందరం డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. బాధితు లకు న్యాయం జరిగేదాకా పోరాడతామన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు వేల్పుల జ్యోతి, కొమ్ముపాలెం శ్రీనివాసులు, త్యాగరాజు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే బ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యం'

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్రంలోని బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటరామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో సీఎం చేస్తున్న అభివృద్ధి చూసే ప్రజలు ఇంతటి మెజారిటీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా నాగేశ్వరరెడ్డి

గూడూరు: మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం గూడూరు మండల ఎంపీడీవోగా ఉన్న షేక్ అమానుల్లా ఆరునెలలపాటు ట్రైనింగ్‌కు వెళ్లారు. దీంతో ఇన్‌చార్జి ఎంపీడీవో బాధ్యతలను ఈవోఆర్డీ నాగేశ్వరరెడ్డికి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

అభివృద్ధికే నంద్యాల ఓటర్ల పట్టం

టీడీపీ నాయకుల సంబరాలు

గూడూరు: అభివృద్ధికే నంద్యాల ఓటర్లు పట్టంకట్టారని టీడీపీ మండల అధ్యక్షుడు సురేష్, మాజీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్‌రాజు అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని పాతబస్టాండ్‌లో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై విష్ణువర్గానికి చెందిన టీడీపీ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు సురేష్, కరుణాకర్‌రాజు మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసే నంద్యాల ప్రజలు టీడీపీని గెలిపించారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామాంజనేయులు, టీడీపీ నాయకులు శేష శ్రీనివాసులు, ఎల్.వెంకటేశ్వర్లు, ఎస్‌ఈ భాస్కర్, రేమట వెంకటేశ్వర్లు, పెంచికలపాడు కృష్ణ, రవి పాల్గొన్నారు.

'వైసీపీ మూత పడటం ఖాయం'

నంద్యాలలో టీడీపీ విజయంతో రాబోవు రోజుల్లో వైసీపీ మూత పడటం ఖాయమని టీడీపీ నాయకుడు మండల దండుసుందర్‌రాజు, కౌన్సిలర్ అస్లాం అన్నారు. సోమవారం గూడూరు పట్టణంలో ఎమ్మెల్యే మణిగాంధీ వర్గానికి చెందిన టీడీపీ నాయకులు నంద్యాలలో టీడీపీ విజయంపై సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టీడీపీ నాయకులు నాగప్పయాదవ్, జులకల్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ మన్నన్‌బాషా, హనుమంతు, గిరినాయుడు పాల్గొన్నారు.

'అభివృద్ధే భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాయి'

ఓర్వకల్లు: సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధే నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలిపించాయని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల కౌంటింగ్‌లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,456 మెజార్టీతో గెలుపొందడంతో ఓర్వకల్లు ఆర్టీసీ బస్టాండ్‌కు ఎదురుగా టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేలుస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. హుసేనాపురం గ్రామంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపట్ల బాణాసంచా పేలుస్తూ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటేశ్వరరావు, ఏసేపు, కాంతయ్య, అబ్దుల్లా, నాగరాజు, వేణు, రమేష్, మనోజ్, షాలుమియ్యా పాల్గొన్నారు. మండలంలోని ఓర్వకల్లు, పూడిచర్ల, నన్నూరు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, హుసేనాపురం తదితర గ్రామాల్లో నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు టీవీలు, సెల్‌ఫోన్లకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అతుక్కుపోయారు.



గూడూరులో బాణసంచా పేలుస్తున్న టీడీపీ నాయకులు,



సంబరాల్లో నాయకులు కరుణాకర్‌రాజు, సురేష్

టీవీకి అతుక్కుపోయిన నాయకులు

కోడుమూరు(రూరల్): నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించి సోమవారం కౌంటింగ్ సందర్భంగా వివిధ గ్రామాల్లో టీడీపీ నాయకులు ఉత్కంఠగా టీవీల ముందుకు అతుక్కుపోయారు. కౌంటింగ్ 8 గంటలకు ప్రారంభమైన వెంటనే నంద్యాల ఫలితం ప్రజలు ఏ విధంగా నిర్ణయించారో తెలుసుకోవడానికి టీడీపీ నాయకులు ఆసక్తి కనబరిచారు. తొలి మూడు రౌండ్లు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఆధిక్యం కొనసాగడంతో గెలుపు నల్లేరుపై నడక అని నిర్ధారించుకొని సంతోషంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటేశ్వర్లు, తెలుగుయువత అధ్యక్షుడు మాదన్న, టీడీపీ నాయకులు అయ్యప్ప చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని సంతోషం వ్యక్తం చేశారు.

కోడుమూరులో.. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలవడం పట్ల కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డి.విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి వైఎస్ జగన్ అడుగడుగునా అడ్డు తగులుతున్నారన్నారు. నంద్యాల ఎన్నికల ఫలితాలతో ప్రజలు టీడీపీ వైపు ఉన్నారని వైసీపీ నేత జగన్ గమనించి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 మెజారిటీలో గెలుపొందడంతో కోడుమూరు మండల నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకొన్నారు. టీడీపీ మండల కన్వీనర్ కేఈ మల్లికార్జునగౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణ సంచా కాల్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్ నాయుడు, పూల శేఖర్, అయ్యప్ప, వెంకటగిరి చంద్ర, ముడుమలగుర్తి మాధవస్వామి, ఈశ్వర్ పాల్గొన్నారు.



ఓర్వకల్లులో బాణసంచా పేలుస్తున్న టీడీపీ నాయకులు



హుసేనాపురంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



కోడుమూరులో టీడీపీ నాయకుల సంబరాలు



టీవీ చూస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీ గెలుపుపై నాయకుల హర్షం



బాణసంచా పేలుస్తున్న టీడీపీ నాయకులు

సి.బెళగల్: మండలంలోని పొలకల్, బెళగల్ గ్రామాల్లో జడ్పీటీసీ చంద్రశేఖర్, ఎల్లెల్సీ వైస్ చైర్మన్ చిన్న కొండయ్య, ఎంపీపీ నాగమణి, టీడీపీ మండల అధ్యక్షుడు పాండురంగన్నగౌడ్, మార్కెట్ యార్డు డైరెక్టర్ గోవింద్ గౌడ్ బాణసంచా పేలుస్తూ స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్న కొండయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బీమన్న, పొలకల్ ఎర్రమల, సోముడు, నరసింహులు పాల్గొన్నారు.

గూడూరులో 22.4 ఎంఎం వర్షపాతం

జలమయమైన తహసీల్దార్ కార్యాలయం

గూడూరు: మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తహసీల్దార్ కార్యాలయం జలమయంగా మారింది. సోమవారం 22.4 ఎంఎం వర్షపాతం నమోదు అయినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. ఈ వర్షాలకు మండలంలోని చనుగొండ్ల, జులకల్, ఆర్.కానాపురం, గ్రామాల్లో మిద్దెలు కూలిపోవడంతో బాధితులు తహసీల్దార్ శివశంకర్ నాయక్‌కు విన్నవించారు. తహసీల్దార్ కూలిన మిద్దెలను పరిశీలించి బాధితులకు న్యాయం చేసేందుకు నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామన్నారు.

ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు సిమెంటు బస్తాల పంపిణీ

కోడుమూరు(రూరల్): మండలంలోని పులకుర్తి, కోడుమూరు, గోరంట్ల, వర్కూరు తదితర గ్రామాల్లోని ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు హౌసింగ్ అధికారులు సోమవారం సిమెంటు బస్తాలు పంపిణీ చేశారు. ఏఈ ఫారూక్‌హుసేన్ ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం సిమెంటు బస్తాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ ఎన్టీఆర్ గృహాలకు ప్రభుత్వం అదనంగా రూ. 25వేలు చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ బాషా పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక



సి.బెళగల్: సి.బెళగల్‌కు చెందిన పద్మమ్మ, శ్రీను దంపతుల కుమార్తె హేమలత ట్రిపుల్ ఐటీ నూజివీడుకు ఎంపికైంది. హేమలత కస్తూర్బా పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో 9.0 జీపీఏ సాధించింది. ఈసందర్భంగా కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి విద్యార్థిని తల్లిదండ్రులను దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఝాన్సీ, జ్యోతి, ఎంపీపీ నాగమణి, టీడీపీ మండల అధ్యక్షుడు పాండురంగన్నగౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధే టీడీపీని గెలిపించింది: ఎమ్మెల్యే బీవీ



ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని శాలువాతో సత్కరించిన టీడీపీ నాయకులు

కల్లూరు: సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రజలు నంద్యాలలో టీడీపీకి ఘన విజయాన్నందించారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని సాయిక్రిష్ణా రెసిడెన్సిలో ఎమ్మెల్యేను కలుసుకొని ఉల్లిందకొండ నాయకులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సిపాయిల్లా పని చేశారన్నారు. వైసీపీకి నంద్యాల ప్రజలు బుద్ధి చెప్పారని, తల్లిదండ్రులు లేని బిడ్డలపై పోటీ పెట్టడాన్ని సీమప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఉల్లిందకొండ టీడీపీ నాయకులు ఈవీ రమణ, కలాం, ప్రసాద్, షేక్షావలి, శ్రీకాంత్, నారాయణ, విక్రమ్, వీరేష్, నరేష్, యుగంధర్, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ

సి.బెళగల్: సి.బెళగల్‌లోని కస్తూర్బా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ అఖిల సమతా సొసైటీ వారు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమత సొసైటీ కో-ఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడారు కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఉపాధ్యాయురాళ్లు నరేంద్రమ్మ, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

'కూలీల వేతనాలను బ్యాంకు ఖాతాలలో జమ చేయాలి'

మంత్రాలయం రూరల్: ఉపాధి కూలీల వేతనాలను బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ పంట పొలాల్లో ధర్నా నిర్వహించారు. ఆయన యంత్రాలతో చేసిన ఉపాధి పనులను పరిశీలిచారు. ఉపాధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 600ల కోట్లు కేటాయించిందని, యంత్రాలతో ఉపాధి పనులు చేస్తున్నారన్నారు. రైతులకు పంటనష్ట పరిహారం కూడా పూర్తిగా రైతుల ఖాతాల్లో జమకాలేదని ఆరోపించారు. సోమేశ్వరరెడ్డి, బసన్న, బజారి, లోకప్ప, దాదా, బడేసాబ్, పాల్గొన్నారు.

అటకెక్కిన పారిశుధ్య నిర్వహణ

- బురదమయంగా గ్రామీణ రహదారులు
- పత్తాలేని పంచాయతీ అధికారులు


లక్ష్మీపేట బురద రహదారిలో పడిపోయిన వృద్ధురాలు


కోసిగి రూరల్‌లో బురదమయంగా మారిన రహదారి

పెద్దకడుబూరు: కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లోని వీధులు చిత్తడిగా మారుతున్నాయి. వర్షపునీరు రోడ్లపై నిలుస్తుండటంతో దోమలు వ్యాప్తి చెంది, రోగాలు ప్రబలుతున్నాయి. అయితే పంచాయతీ అధికారులు పత్తాలేరని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీ, లక్ష్మీపేట, కురవ వీధి, ఎస్సీ కాలనీల్లో ప్రధాన సీసీ రోడ్ల లేకపోవటంతో మురుగు గుంటలను తలపిస్తున్నాయి. చిన్న పాటి వర్షానికే కాలనీలు బురదమయం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల రోడ్డుపై మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. బస్టాండ్ ఆవరణంలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటం ప్రయాణికులు నానావస్థలు పడుతున్నారు. లక్ష్మీపేటలో సీసీ రోడ్డు లేకపోవటంతో బురదమయంగా మారి వృద్ధులు, పిల్లలు కిందపడి గాయాల పాలయ్యారు. అక్కడక్కడా మురుగు నీరు నిల్వ ఉండటంతో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టి, పందులను ఊరికి దూరంగా పంపివేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కోసిగి రూరల్..

స్థానిక కేజీ స్కూల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బాలికల హైస్కూల్ ఆవరణాలు బురదమయంగా మారి ఆపరిశుభ్రత నెలకొంది. దీంతో పందులు స్వైరవిహారం చేస్తున్నా యి. సీసీ రోడ్లు లేకపోవటంతో కొద్దిపాటి వర్షానికే ఆవరణం రహదారులు బురదమయం కావడంతో విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారు. రహదారి ఏదో, మురుగు నడవడానికి దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

'చంద్రన్న బీమా పేదలకు వరం'


మొత్తాన్ని అందిస్తున్న సర్పంచ్ చంద్ర

కౌతాళం: తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా పేదలకు వరమని సర్పంచ్ చంద్ర అన్నారు. సోమవారం కాత్రికి గ్రామంలో మృతిచెందిన లక్ష్మన్న కుటుంబానికి నామినిగా ఉన్న కమలమ్మకు తక్షణ సాయంగా రూ.5వేలను అందజేశారు. సాధారణ మరణానికి రూ.30వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షల పరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందన్నార ఎంపీటీసీ మారెన్న, వెలుగు సభ్యులు రాజేశ్వరి, ఈరన్నగౌడ్ పాల్గొన్నారు.

కౌతాళంలో భారీ వర్షం


మండల కేంద్రంలో కురుస్తున్న వర్షం

కౌతాళం: అల్పపీడన ప్రభావంతో సోమవారం కౌతాళంలోని ఆయా గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. కాలనీలు వర్షపు నీటితో జలమయమయ్యాయి. బంటకుంట, ఉరుకుంద, కామవరం, లక్ష్మీనగర్, రాజానగర్ గ్రామాల్లో వర్షం కురిసింది. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నదాతలు తెలిపారు.

హుండీ లెక్కింపు ప్రారంభం..


హుండీని లెక్కిస్తున్న దృశ్యం

మంత్రాలయం రూరల్ : పుణ్య క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు సోమవారం ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. భక్తులు కానుకలను హుండీలో వేసిన వాటిని లెక్కిస్తున్నట్లు తెలిపారు. దాదాపు రూ. 70లక్షల వరకు హుండీ ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

'కరువు మండలంగా ప్రకటించాలి'



దర్నా చేస్తున్న దృశ్యం

పెద్దకడుబూరు: ప్రభుత్వం పెద్దకడుబూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం మండలం కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో రైతులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం అన్ని రకాల విత్తనాలు ఇవ్వాలన్నారు. 2014-15, 2015-16 సంవత్సరానికి సంబంధించి పంటనష్ట పరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమచేయాలన్నారు. ఎల్లెల్సీ నుంచి రైతులకు సాగునీరివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిటీ రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామన్న, దస్తగిరి, లక్ష్మయ్య, తిక్కయ్య, రామాంజి, రైతులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు సమయపాలన తప్పనిసరి'


బోజనాన్ని పరిశీలిస్తూ..

పెద్దకడుబూరు: హెచ్ ఎం, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎంఈవో మొహినుద్దీన్ హెచ్చరించారు. సోమవారం కొత్తగొల్లలదొడ్డి, చిన్నకడుబూరు, రంగాపురం, తారాపురం గ్రామాల్లో పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని, గ్రామస్థులు ఫిర్యాదు చేశారని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించాలన్నారు. మెనూ తప్పని సరిగా పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈయన వెంట ఎంఐఎస్ కో ఆర్డినేటర్ లక్ష్మన్న ఉన్నారు.

అభివృద్ధే టీడీపీని గెలిపించింది

- నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నేతల సంబరాలు


సంబరాల్లో మాట్లాడుతున్న తిక్కారెడ్డి


కౌతాళంలో కేక్ కట్ చేస్తూ..

మంత్రాలయం రూరల్: నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి చెప్పిందే జరిగిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రైవేట్ వసతి గృహం నుంచి ర్యాలీగా వచ్చి రాఘవేంద్ర సర్కిల్‌లో బాణసంచి కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. విలేఖరులతో మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో జగన్ ఏ పార్టీ అయితే గెలుస్తుందో ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని తానే అన్నారన్నారు. అలాగే 20 సంవత్సరాల వరకు టీడీపీదే అధికారమని ధీమా వక్తం చేశారు. వైసీపీ దుకాణాన్ని మూసివేసుకోవాలని హితవు పలికారు. 27,465 ఓట్ల మెజార్టీతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో నంద్యాల ప్రజలు గెలిపించారన్నారు. వైసీపీ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. శ్రీనివాసరెడ్డి, మాధవరం రాజశేఖర్‌రెడ్డి, బూదూరు మల్లికార్జునరెడ్డి, గోపి స్వామి, అమరనాథ్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, యేబు, పాల్గొన్నారు.

కౌతాళంలో..

జగన్‌కు ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పారని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య అన్నారు. సోమవారం నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,450 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉలిగయ్య మాట్లాడుతూ వైకాపా నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా నంద్యాల ఓటర్లు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. వైకాపా అధినేత జగన్ ఇప్పటికైనా తన నోటీని అదుపులో పెట్టుకోవాలని, లేనియెడల రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. భూమా కుటుంబానికి మరోసారి నంద్యాల ప్రజలు అండగా నిలిచారన్నారు. 2019 ఎన్నికల్లోను టీడీపీ విజయం సాధించి మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. తెలుగు యువత జిల్లా కార్యదర్శి సురేష్‌నాయుడు, డీసీ -2 అధ్యక్షుడు నాగరాజు, కౌతాళం టీడీపీ అధ్యక్షుడు కాశీవిశ్వనాథ్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు వెంకటపతిరాజు, మండల నాయకులు రామలింగ, సిద్ధప్ప, శ్రీధర్, ఈరన్న, రంగస్వామి, చంద్ర, గోవిందు బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే తెలుగుదేశం పార్టీని గెలిపించాయని టీడీపీ జిల్లా కార్యదర్శి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. సోమవారం వెలువడిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిపై ఆఖండ మెజార్టీతో సాధించడం టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి బాణ సంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. కాకినాడలో జరిగే ఎన్నికల్లో కూడా టీడీపీ గెలవడం ఖాయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1వ తేది నుంచి ఇంటింటికి టీడీపీ కార్యక్రమం చేపడుతామన్నారు. ప్రతాప్‌రెడ్డి, నరసన్న, ఏసేబు, ఉరుకుందుప్ప, బుడ్డన్న,నాగప్ప పాల్గొన్నారు.

మట్టి మిద్దెల్లో నివసించేవారు ఆప్రమత్తంగా ఉండాలి: డీటీ


డీటీ రజినికాంత్‌రెడ్డి

కోసిగి రూరల్: మండలంలో వర్షాలు కురుస్తున్నందున మట్టి మిద్దెల్లో నివసించే ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ రజనికాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మాట్లాడుతూ మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయని ఆప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా చెరువులు, నదులు, వంకల వద్ద రైతులు ఆప్రమత్తంగా ఉండి తమ పొలాల్లో వర్షపు నీరు వస్తే సంబంధిత వీఆర్వోకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం వల్ల మట్టి మిద్దెలు పడిపోయిన వారికి ప్రభుత్వం రూ.6వేల ఆర్థిక సాయం అందజేస్తుందని ఆయన తెలిపారు.

80 బన్నూరులో వైద్యశిబిరం

జూపాడుబంగ్లా: మండలంలోని 80బన్నూరు గ్రామంలో కర్నూలు మైక్యూర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు శ్రీకాంత్ రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులకు మైక్యూర్ హాస్పటల్‌లో సెప్టెంబరు 1 నుంచి 10వ తేదీ వరకు అన్ని వ్యాధులకు కన్సల్టేషన్, వ్యాధి నిర్ధారణ పరీక్షలపై 50శాతం రాయితీ కల్పిస్తామని తెలిపారు. గ్రామంలో 80మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు.

చినుకు పడితే చిత్తడే..

వర్షపు నీరు నిలిచి మడుగులను తలపిస్తున్న వీధులు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు



తంగడంచలో సిమెంట్ రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

జూపాడుబంగ్లా: గ్రామాల్లో చిన్నపాటి వర్షానికే వీధులన్నీ చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లపైనే నీరు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతి ఏటా రూ.లక్షల నిధులు మంజూరు చేస్తోంది. దీనికి తోడు గృహ, కొళాయి, వాణిజ్య పన్నులు వసూలు చేస్తున్నారు. పంచాయతీల్లో నిధులు ఉన్నా అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల, 80బన్నూరు, తంగడంచ, తర్తూరు, తరిగోపుల గ్రామాల్లోని రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సిమెంట్ రోడ్లు నిర్మించి మురుగు కాల్వలు ఏర్పాటు చేయకపోవడంతో నీరు వెళ్లేందుకు దారులు లేక రోడ్లపై నిలుస్తోంది. ప్రతి ఏటా వర్షాకాలంలో వర్షపునీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాల బారిన పడాల్సి వస్తోందని చెబుతున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినప్పుడు మాత్రమే గ్రామాల్లో అధికారులు పర్యటిస్తున్నారని, మిగతా సమయంలో రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని పారుమంచాల గ్రామంలో వీధుల్లో వర్షపునీరు నిల్వ ఉండడంతో ఎస్సీ కాలనీవాసులు వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు తమ కాలనీలో సమస్యలు పట్టించుకోవడం లేదని తెలిపారు. సమస్యలపై వ్య.కా.స ఆధ్వర్యంలో 30, 31వ తేదీల్లో ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం చెందారు. చిన్నపాటి వర్షానికే వీధులు మురికి కూపాలుగా మారుతున్నాయి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలుతున్నాయి.

- కర్ణ, పారుమంచాల

టీడీపీ అభ్యర్థి విజయంతో సంబరాలు



పటేల్‌సెంటర్‌లో సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం నుంచి పటేల్ సెంటర్ వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు ర్యాలీ నిర్వహించి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బాణ సంచా కాల్చి, మిఠాయిలను పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు టీడీపీ అభ్యర్థిని గెలిపించాయన్నారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం టీడీపీ అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. నంద్యాలలో భూమా 27వేల మెజార్టీతో గెలుపొందడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు శ్రీనివాసులు, భాస్కరరెడ్డి, సురేంద్ర, జాకీర్, మద్దిలేటి, వేణు, పలుచాని మహేశ్వరరెడ్డి, జయసూర్య, ఖలీలుల్లాబేగ్ పాల్గొన్నారు.

జూపాడుబంగ్లాలో..

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో జూపాడుబంగ్లాలో సోమవారం టీడీపీ శ్రేణులు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. జూపాడుబంగ్లా టీడీపీ మాజీ ఎంపీటీసీ ఆనందమ్మ భర్త ప్రసాద్, టీడీపీ నాయకులు ప్రసాద్, యేసు, రవి, క్రిష్టన్న, హమాలి కాశిం, సాంబశివాగౌడు, భూషన్న గ్రామంలో స్వీట్లను పంచారు. టీడీపీ గెలుపొందడంపై ఆనందం వ్యక్తం చేశారు.



జూపాడుబంగ్లాలో స్వీట్లు పంచుకుంటున్న టీడీపీ నాయకులు

నంద్యాల ఓటర్లు ప్రగతికి పట్టం కట్టారు: మాండ్ర



మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

నందికొట్కూరు రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు టీడీపీ చేస్తున్న అభివృద్ధి పనులకు పట్టం కట్టారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ అధినేత జగన్ 13రోజుల పాటు ప్రచారం నిర్వహించినప్పటికీ ఆ పార్టీ అభ్యర్థి ఘోరంగా ఓటమి చెందారన్నారు. ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపాలన్న మాటలపై ఓటర్లల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. భూమా గెలుపుతో 2019 ఎన్నికల్లో టీడీపీ తిరిగి అధికారంలోకి రావడం తథ్యమన్నారు.

'నేడు జాతీయ క్రీడా దినోత్సవం'

నందికొట్కూరు టౌన్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీనవనంది పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ తెలిపారు. ఉదయం 7గంటలకు క్రీడా జ్యోతితో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

'నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

నందికొట్కూరు టౌన్: పట్టణంలో మంగళవారం నిర్వహించే గణేశ్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ వెంకటరమణ సూచించారు. సోమవారం వాసవీ కళ్యాణ మండపంలో నిర్వహించిన గణేశ్ నిమజ్జన సమావేశానికి ఆయన హాజయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలోని వినాయక విగ్రహాలను ఉదయం 10గంటల నుంచి తరలించాలన్నారు. నిమజ్జనానికి పగిడ్యాల మండలంలోని ముచ్చుమర్రి, పాములపాడు వద్ద ఎస్‌ఆర్‌బీసీ ప్రధాన కాలువలో అనువైన ప్రాంతంగా గుర్తించామన్నారు. ఊరేగింపులో రంగులు చల్లుతూ, బాణసంచాలు పేల్చడం, కోడి గ్రుడ్లు వేసుకోవడం పూర్తిగా నిషేధమన్నారు. మద్యం తాగి గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ లక్ష్మీనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, పట్టణ వినాయక కమిటీ సభ్యులు శ్రీకాంత్, రఘురామమూర్తి, శ్రీధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమల్లో ప్రభుత్వాలు విఫలం: సీపీఎం



జీపుజాతా సభలో మాట్లాడుతున్న షడ్రక్

నందికొట్కూరు రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.షడ్రక్ విమర్శించారు. మండలంలోని కొణిదేల గ్రామంలో జీపుజాతాను సోమవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల పాలనలో చేపట్టిన పనులు, వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ఈ యాత్ర చేపట్టామన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని సీఎం ప్రారంభించి నెల రోజులకే నిలిపి వేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధ, గురువారాల్లో మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబరు 8న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, భాస్కరరెడ్డి, నాగేశ్వరరావు, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

'ప్రీతిబాయికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం'



వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నందికొట్కూరు టౌన్: కట్టమంచి పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని ప్రీతిబాయికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మర్రిస్వామి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థిని తల్లిదండ్రులు తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, అధికారులకు తెలియజేశారన్నారు. విద్యార్థిని మృతిపై సీబీసీఐడీ ద్వారా విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, సందీప్, దీపక్, రమేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు: ఎస్ఐ



కేజీ రోడ్డులో టెంట్లను తొలగించిన పోలీసులు

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని కేజీరోడ్డుకు ఇరువైపుల అనుమతి లేకుండా దుకాణాలు, వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. సోమవారం పటేల్ సెంటర్ సమీపంలో అనుమతి లేకుండా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే లా వేసుకున్న టెంట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ నుంచి జమ్మిచెట్టు వరకు రోడ్డుకు ఇరువైపుల దుకాణాలను ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే అపరాధ రుసుము విధిస్తామన్నారు.

పాణ్యంలో టీడీపీ కార్యకర్తల ర్యాలీ

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలవడంతో సోమవారం పాణ్యంలో కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో టీడీపీ జెండాలతో, మోటార్ సైకిళ్లపై వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద డప్పుల వాయిద్యాల మధ్య టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రతి పక్షాలకు ఓటర్లు ఓటుతో బుద్ధి చెప్పారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారాయణమ్మ, నాయకులు పుల్లారెడ్డి, సుభాన్, ఆదిశేషయ్య, రంగరమేష్, లాయర్ బాబు, నాగేషుడు, ఇప్పా సుధాకర్, ఖాదర్, రఘురామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుపై హర్షం

నంద్యాల టౌన్/ పాణ్యం/గడివేముల: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపుపై పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

డబ్బుతో వచ్చిన వారికి బుద్ధి చెప్పారు



ఓటు కోసం నోటుతో వచ్చిన వైసీపీ నాయకులకు నంద్యాల నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పారు. డబ్బు రాజకీయాలు చేస్తూ నంద్యాల అభివృద్ధిని అడ్డుకున్న వారికి ఓటర్లు ఓటుతో తగిన విధంగా బుద్ధి చెప్పారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలు శాంతిని, అభివృద్ధిని కోరుకునేవారు కాబట్టి టీడీపీకి ఓటు వేసి గెలిపించారు.

- ఢుమావత్ నాయక్, నంద్యాల

శిల్పా రాజకీయ సన్యాసం తీసుకోవాలి



శిల్పా మోహన్‌రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకోవాలి. ఎన్నికల సమయంలో వైసీపీ ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన శిల్పా మోహన్‌రెడ్డి సన్యాసం తీసుకోవాలి. నంద్యాలను అభివృద్ధి చేయకుండా అవినీతి సొమ్ముతో రాజకీయాలు చేస్తున్నారు. నంద్యాల నియోజకవర్గ ప్ర జలు ఓటుతో తీర్పునిచ్చారు.

- అప్పాజీ, సంజీవనగర్, నంద్యాల

అభివృద్ధి నిరోధకులకు చెంపపెట్టు



నంద్యాల అభివృద్ధి నిరోధకులకు ఈ ఎన్నిక చెంపపెట్టు లాంటిది. శిల్పా సోదరులు నంద్యాల అభివృద్ధిని విస్మరించి రాజకీయ వ్యాపారం నిర్వహించడం వలన ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజలు అభివృద్ధి వైపు మొగ్గు చూపారు. టీడీపీ భారీ మెజార్టీతో గెలవడం సంతోషంగా ఉంది.

- శ్రీనివాసులు

జగన్ కోరిక నెరవేరింది



జగన్ ఎన్నికల ప్రచారంలో చేసిన విధంగా ఆయన కోరిక నెరవేరింది. జగన్ పదే పదే ధర్మానికి, న్యాయానికే ఓటు వేయాలని ప్రచారం చేశారు. దీంతో నంద్యాల ప్రజలు ధర్మానికి, న్యాయానికి ఓటు వేసి టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించారు. నంద్యాల ప్రజల అభివృద్ధి చేసే వారికి అండగా ఉంటారు.

- మద్దిలేటి,
శ్రీనివాస సెంటర్, నంద్యాల

నంద్యాలలో ధర్మమే గెలిచింది



నంద్యాల ఉప ఎన్నికలో ధర్మమే గెలిచింది. జగన్ కోరిన విదంగా ప్రజలు ధర్మానికే ఓటు వేశారు. వైసీపీ నాయకులు చేసిన కుట్రలను, మోసాలను ప్రజలు గుర్తించి టీడీపీకి ఓటు వేసి గెలిపించారు.

- చిందే నాగేశ్వరరావు, నంద్యాల

అభివృద్ధే గెలిపించింది



నంద్యాల ఉప ఎన్నిక గెలుపునకు అభివృద్ధే కారణం. సోమవారం జరిగిన ఉప ఎన్నిక కౌంటింగ్‌లో భారీ విజయం ముందే ఊహించిందే. వచ్చే 2019 ఎన్నికల్లోనూ టీడీపీ అధికారంలోకి వస్తుంది. ప్రతిపక్ష నేత జగన్ ఈ ఎన్నికల్లో ప్రత్యేక దృష్టి సారించినా ప్రజలు అభివృద్ధి వైపే మొగ్గు చూపారు.

- లాయర్‌బాబు,
టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి , పాణ్యం

వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు



నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారు. సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధి, భూమా కుటుంబంపై ప్రజలు చూపిన అభిమానంతో టీడీపీ అఖండ విజయాన్ని సాధించింది. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక స్థానాలలో గెలుస్తోంది.

- రామచంద్రారెడ్డి,
టీడీపీ మండల సెక్రటరీ, గడివేముల

అభివృద్ధికి పట్టం కట్టారు



నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. నంద్యాలలో చేస్తున్న రోడ్ల విస్తరణ పనులు, చామకాలువ పనులు టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించారు. భూమా బ్రహ్మానంద రెడ్డి భారీ మెజార్టీతో గెలిచినందుకు చాలా ఆనందంగా ఉంది.

- మధుసూదన్‌గుప్త,
టీడీపీ మండల అధ్యక్షుడు, గడివేముల

గణనాథులకు ప్రత్యేక పూజలు

నంద్యాల(కల్చరల్): పట్టణంలో వినాయక మండపాలలో కొలువు తీరిన గణనాథులకు ప్రజలు, భక్తులు పూజలు నిర్వహించారు. అన్ని చోట్ల ఉదయం నుంచి స్వామి వారికి మంగళహారతులు, పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తున్నారు. కొన్ని మండపాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు రోజులుగా గణనాథులు పూజలందుకుంటున్నారు.

టీడీపీ భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

- మహానందీశ్వరుడికి 101 టెంకాయలు సమర్పించిన నాయకులు



మహానందిలో టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకులు

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలవాలని మహానంది మండల టీడీపీ నాయకులు మహానందీశ్వరుడికి పూజలు నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు స్వామివారికి సమర్పించారు. స్థానిక టీడీపీ నాయకుడు భూమా సుబ్బరామయ్య ఆధ్వర్యంలో స్వామి వారి ధ్వజ స్తం భం వద్ద టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా సుబ్బరామయ్య మాట్లాడుతూ టీడీపీ, వైసీపీపై 25 వేల ఓట్ల మెజార్టీతో గెలవాలని కౌంటింగ్ ప్రారంభంకంటే ముందు 6.30 గంటలకు టెంకాయలు సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, సాయిబాబా, వెంకటసుబ్బారెడ్డి, మద్దిలేటి, మౌలాలి, రామచంద్రుడు, రామయ్య పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు



వినాయక ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

నంద్యాల(కల్చరల్): నంద్యాల పట్టణంలో గణేష్ మహోత్సవం ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి. మంగళవారం నిమజ్జనోత్సవానికి గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గత 4 రోజులుగా పూజలందుకున్న గణేష్ విగ్రహాల నిమజ్జనానికి పోలీసు యంత్రాంగం సమయత్తమైంది. ఆర్అండ్‌బీ, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖలు తమ పరిధిలోని పనులను వేగవంతం చేస్తున్నారు. చిన్న చెరువు కట్టవద్ద 3 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే బారికేడ్లను చెరువు వెంట ఏర్పాటు చేశారు. రాత్రి కూడా నిమజ్జనం చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు తగిన దీపాలంకరణ పనులు చేస్తున్నారు. ఆర్అండ్‌బీ విభాగం చెరువు కట్ట మీద జారిపోకుండా సన్నటి కంకరతో రోడ్డు వేస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి నిమజ్జనానికి తరలి వచ్చే వాహనాలకు గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల నుంచి విగ్రహాలను తరలించే వాహనాలు కల్పనా సెంటర్ నుంచి ఆంజనేయస్వామి గుడి మీదుగా గాంధీ చౌక్ నుంచి చెరువు కట్ట వద్దకు చేరుకునే ఏర్పాటు చేశారు.

టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రేమ జంటకు పెళ్లి

గడివేముల: టీడీపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రేమ జంటకు వివాహం జరిపించారు. గడివేములకు చెందిన మహబూబ్‌బాషా, ఆదే గ్రామానికి చెందిన తస్లీన్ గత కొద్ది సంవత్సరాల నుంచి ప్రేమించుకుంటున్నారు. వారి ప్రేమను పెద్దలు అంగీకరించకపోవడంతో టీడీపీ నాయకులను ఆశ్రయించారు. దీంతో టీడీపీ నాయకులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్లికి ఒప్పించి వారికి పెళ్లి చేశారు.

భక్తి శ్రద్ధలతో గణపతి హోమం



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

నంద్యాల(కల్చరల్): పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపంలో గణేశ్ ఉత్సవాలలో భాగంగా సోమవారం గణపతి హోమం సురేష్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సామూహిక అర్చనలు విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అనంతరం బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపం నిర్వాహకుడు కశెట్టి కృష్ణమూర్తి దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. దుద్దేల సురేష్‌బాబు, నారాయణ కుమార్, సముద్రాల జయరామ సుబ్బయ్య, కశెట్టి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు

ఆర్‌జీఎం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శాంతిరాముడు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు అని ప్రముఖ టీడీపీ నాయకుడు, ఆర్‌జీఎం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతిరాముడు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో టీడీపీ విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిరాముడు మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు మద్దతు అండగా నిలిచారని, చంద్రబాబుకు ప్రజలు అండగా నిలిచి పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. నంద్యాల నియోజకవర్గంలో దాదాపు 43 వేల మంది బలిజ ఓటర్లు ఉన్నారని, 85 శాతానికి పైగా టీడీపీ పక్షాన నిలబడ్డారని అన్నారు. బీసీ కమిషన్ నివేదిక రాగానే బలిజలను బీసీల్లో కలిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉం దని, టీడీపీ ప్రభుత్వంతోనే బలిజలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా సహకారం అందిందని అన్నారు. భవిష్యత్తులో కూడా టీడీపీ పక్షాన నిలబడతామని అన్నారు. నాయకులు జ్వాలా తిరుమలేష్, గోరెంట్ల రామకృష్ణ, డీవీ గిరిబాబు పాల్గొన్నారు.

రోడ్లు వెడల్పు చేయాలి: డీవైఎఫ్ఐ

పత్తికొండటౌన్: పట్టణంలో రోడ్లను వెడల్పు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు రాజశేఖర్ కోరారు. ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లను వెడల్పు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, ప్రభాకర్, రాజశేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవం

- నంద్యాలలో గెలవడంతో సంబరాలు జరుపుకున్న టీడీపీ కార్యకర్తలు
- కేక్ కట్ చేసిన నాయకులు

పత్తికొండటౌన్: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ విజయకేతనం ఎగురవేయడంతో సోమవారం పత్తికొండలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంభాల కూడలిలో బాణసంచా పేల్చి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ బీసీ సెల్ జిల్లా నాయకుడు రామానాయుడు, టీడీపీ నాయకులు అంజినయ్యగౌడ్, రామానాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు చల్లా రవి, సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి లోక్‌నాథ్, పత్తికొండ, తుగ్గలి మండల కన్వీనర్లు చెన్నంనాయుడు, తిమ్మయ్యచౌదరి, పట్టణ అధ్యక్షుడు నరసింహులు, మండల ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈరన్న, సురేంద్ర, శ్రీనివాసులుగౌడ్, సర్పంచ్‌లు తిప్పన్న, వెంకటపతి, చంద్ర, రంగప్ప, వెంకోబ, వీరేష్, పులికొండ దేవస్థానం చైర్మన్ వరదరాజులనాయుడు, మాజీ కో-ఆప్షన్ మెంబర్ మీరాహుసేన్ పాల్గొన్నారు.



పత్తికొండలో నాయకుల సంబరాలు



దేవనకొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో..

బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగంశ్రీనివాసులు నేతృత్వంలో అభిమానులు తేరుబజారులో బాణసంచాపేలుస్తూ మిఠాయిలు తినిపిస్తూ సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామానాయుడు, బీటీ గోవింద్, బాలకృష్ణ ఫ్యాన్స్ నాయకులు మీరాహుసేన్, రంగస్వామి, రామలింగ, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించడంతో పార్టీ మండల నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా పేల్చారు. అలాగే కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు.

తెలుగుభాష ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు

పత్తికొండటౌన్: తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యువస్పందన ఆధ్వర్యంలో తెలుగుభాష ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. స్థానిక ప్రతిభా పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువస్పందన సభ్యులు లక్ష్మన్న మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం హుమతులను అందజేస్తామని తెలిపారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

'వనిత కార్డుతో రాయితీ పొందండి'

మద్దికెర: ఆర్టీసీ అమలు చేసిన వనిత కార్డును తీసుకుని చార్జీలో రాయితీ పొందాలని ఆర్టీసీ ఉద్యోగి చంద్రశేఖర్ సూచించారు. మద్దికెరలో సోమవారం వనిత కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ.100 చెల్లించి రెండేళ్ల పాటు కుటుంబంలో ఐదుగురు టికెట్‌పై 10శాతం రాయితీతో ప్రయాణించవచ్చని తెలిపారు. అలాగే రూ.లక్ష బీమా సౌకర్యం కూడా ఉంటుందని ఆయన తెలిపారు.



వనిత కార్డు అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగి

'సుకన్య యోజనతో బాలికల అభివృద్ధి'



కరపత్రాలు చూపుతున్న విద్యార్థులు

తుగ్గలి: కేంద్ర ప్రభుత్వం బాలికల అభివృద్ధి కోసం తపాలాశాఖ ఆధ్వర్యంలో సుకన్య యోజన పథకంతో బాలికల అభివృద్ధి పథకం ప్రవేశపెట్టిందని, ఇది బాలికల అభివృద్ధికి తోడ్పడుతుందని ఐపీవో విజయమోహన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థుతో సుకన్య యోజన పథకం కరపత్రాలను విడుదల చేయించారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ఈ పథకం కింద బాలికల పేర్లమీద అకౌంట్లను ఓపెన్ చేసి వీలైన మొత్తాన్ని అకౌంట్లలో జమ చేస్తే బాలికల ఉన్నత చదువులకు, వారి వివాహాలకు ఉయోగపడతాయన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ పథకం గురించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లి, పోస్టుమాస్టర్ రంగన్న, గోపాల్, అప్పా వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం సప్త భజనలు

మద్దికెర: మండలంలో వర్షాలు రాకపోవడంతో మండలంలోని ఎం.అగ్రహారంలో గ్రామస్తులు సప్తభజనలు చేపట్టారు. సోమవారం దొనపాడులోని శివాలయంలో సప్తభజనలు ప్రారంభించారు. ఏడు రోజుల పాటు ఈ సప్తభజనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురిసి పంటలు పండాలని సప్త భజనలు చేస్తున్నామని, జయప్రదం చేయలని వారు కోరారు.

బిల్లులు చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తాం

- ఏడీ రంగయ్య



తుగ్గలి: వినియోగదారులు సక్రమంగా బిల్లులు చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని ఏడీ రంగయ్య హెచ్చరించరు. మండలంలోని జొన్నగిరిలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల వసూళ్లు సోమవారం చేపట్టారు. బిల్లులు చెల్లించని వారి ఇళ్లకు ఉన్న విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండతో పాటు దేవనకొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లో ఈనెలకు పెండింగ్‌లో మొత్తం రూ.63 లక్షలు ఉన్నాయని, ఆ బిలులు మొత్తం చెల్లించకపోతే కనెక్షన్‌ను తొలగిస్తామని హెచ్చరించారు. అలాగే అక్రమ కనెక్షన్లు ఉంటే వాటిని తొలగించడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

'పంటల బీమాను ఖాతాల్లో జమచేయాలి'

దేవనకొండ: 2016 సంవత్సరం పంటల బీమాను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర సమితి సభ్యుడు జగదీశ్ డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పత్తికొండ, మద్దికెర, తుగ్గలి మండలాలకు ఎకరాకు రూ.8వేలు ప్రకటించి దేవనకొండకు మాత్రం రూ.3800లు మాత్రమే ప్రకటించడం చాలా దారుణమన్నారు. ప్రకటించిన పంటల బీమా కూడా ఇంతవరకు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమకాలేదన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మల్లన్న, ఆంజనేయులు, బసవరాజు, వెంకటేశ్వర్లు, మహమ్మషరీఫ్, కౌలుట్ల, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

నిమజ్జనానికి నీరు కరువాయె

మద్దికెర: మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం చేశారు. కాలువలు, కుంటల్లో నీరు లేక పోవడంతో ఒట్టి నేలల్లోనే వినాయకులను నిమజ్జనం చేశారు. మరికొంత మంది సుదూర ప్రాంతాల్లోని వ్యవసాయ కాలువల్లో నిమజ్జనం చేశారు.



కాలువలో నీరు లేక ఇలా..

'ఆదాయం పెంచేందుకు కృషి'

మద్దికెర: పెరవలి గ్రామంలోని రంగనాథస్వామి దేవాలయ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని దేవాలయ చైర్మన్ బారిక అంజినయ్య, సర్పంచ్ వెంకటవర్మ అన్నారు. సోమవారం పెరవలి దేవాలయ ప్రాంగణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ ఏడాది మొదటి సారిగా టెంకాయ వేలం పాట నిర్వహించారు. టెంకాయ వేలంపాటలో నాగరాజు అనే వ్యక్తి రూ.1.74 లక్షలకు పాట పాడాడు. అలాగే దేవాలయంలో క్యాంటిన్‌కు రూ.6వేలు చంద్రశేఖర్ అనే వ్యాపారి పాట పాడారు. టెంకాయ వేలంపాటదారుడు 2017-18 సంబంధించి ఈనెల వేలం నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో వేలం పాటలు

రోడ్లు వెడల్పు చేయాలి: డీవైఎఫ్ఐ

పత్తికొండటౌన్: పట్టణంలో రోడ్లను వెడల్పు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు రాజశేఖర్ కోరారు. ఈశ్వర్‌రెడ్డి భవన్‌లో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లను వెడల్పు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, ప్రభాకర్, రాజశేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవం

- నంద్యాలలో గెలవడంతో సంబరాలు జరుపుకున్న టీడీపీ కార్యకర్తలు
- కేక్ కట్ చేసిన నాయకులు

పత్తికొండటౌన్: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ విజయకేతనం ఎగురవేయడంతో సోమవారం పత్తికొండలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంభాల కూడలిలో బాణసంచా పేల్చి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ బీసీ సెల్ జిల్లా నాయకుడు రామానాయుడు, టీడీపీ నాయకులు అంజినయ్యగౌడ్, రామానాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు చల్లా రవి, సర్పంచ్‌ల సంఘం జిల్లా కార్యదర్శి లోక్‌నాథ్, పత్తికొండ, తుగ్గలి మండల కన్వీనర్లు చెన్నంనాయుడు, తిమ్మయ్యచౌదరి, పట్టణ అధ్యక్షుడు నరసింహులు, మండల ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈరన్న, సురేంద్ర, శ్రీనివాసులుగౌడ్, సర్పంచ్‌లు తిప్పన్న, వెంకటపతి, చంద్ర, రంగప్ప, వెంకోబ, వీరేష్, పులికొండ దేవస్థానం చైర్మన్ వరదరాజులనాయుడు, మాజీ కో-ఆప్షన్ మెంబర్ మీరాహుసేన్ పాల్గొన్నారు.


పత్తికొండలో నాయకుల సంబరాలు


దేవనకొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో..

బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం శ్రీనివాసులు నేతృత్వంలో అభిమానులు తేరుబజారులో బాణసంచా పేలుస్తూ మిఠాయిలు తినిపిస్తూ సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామానాయుడు, బీటీ గోవింద్, బాలకృష్ణ ఫ్యాన్స్ నాయకులు మీరాహుసేన్, రంగస్వామి, రామలింగ, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించడంతో పార్టీ మండల నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణా సంచా పేల్చారు. అలాగే కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు.

తెలుగుభాష ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు

పత్తికొండటౌన్: తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యువస్పందన ఆధ్వర్యంలో తెలుగుభాష ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. స్థానిక ప్రతిభా పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువస్పందన సభ్యులు లక్ష్మన్న మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం సందర్భంగా మంగళవారం హుమతులను అందజేస్తామని తెలిపారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

'వనిత కార్డుతో రాయితీ పొందండి'

మద్దికెర: ఆర్టీసీ అమలు చేసిన వనిత కార్డును తీసుకుని చార్జీలో రాయితీ పొందాలని ఆర్టీసీ ఉద్యోగి చంద్రశేఖర్ సూచించారు. మద్దికెరలో సోమవారం వనిత కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ.100 చెల్లించి రెండేళ్ల పాటు కుటుంబంలో ఐదుగురు టికెట్‌పై 10శాతం రాయితీతో ప్రయాణించవచ్చని తెలిపారు. అలాగే రూ.లక్ష బీమా సౌకర్యం కూడా ఉంటుందని ఆయన తెలిపారు.


వనిత కార్డు అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగి

'సుకన్య యోజనతో బాలికల అభివృద్ధి'


కరపత్రాలు చూపుతున్న విద్యార్థులు

తుగ్గలి: కేంద్ర ప్రభుత్వం బాలికల అభివృద్ధి కోసం తపాలాశాఖ ఆధ్వర్యంలో సుకన్య యోజన పథకంతో బాలికల అభివృద్ధి పథకం ప్రవేశపెట్టిందని, ఇది బాలికల అభివృద్ధికి తోడ్పడుతుందని ఐపీవో విజయమోహన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థుతో సుకన్య యోజన పథకం కరపత్రాలను విడుదల చేయించారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ఈ పథకం కింద బాలికల పేర్లమీద అకౌంట్లను ఓపెన్ చేసి వీలైన మొత్తాన్ని అకౌంట్లలో జమ చేస్తే బాలికల ఉన్నత చదువులకు, వారి వివాహాలకు ఉయోగపడతాయన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ పథకం గురించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లి, పోస్టుమాస్టర్ రంగన్న, గోపాల్, అప్పా వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం సప్త భజనలు

మద్దికెర: మండలంలో వర్షాలు రాకపోవడంతో మండలంలోని ఎం.అగ్రహారంలో గ్రామస్థులు సప్తభజనలు చేపట్టారు. సోమవారం దొనపాడులోని శివాలయంలో సప్తభజనలు ప్రారంభించారు. ఏడు రోజుల పాటు ఈ సప్తభజనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురిసి పంటలు పండాలని సప్త భజనలు చేస్తున్నామని, జయప్రదం చేయలని వారు కోరారు.

బిల్లులు చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తాం

- ఏడీ రంగయ్య



తుగ్గలి: వినియోగదారులు సక్రమంగా బిలులు చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని ఏడీ రంగయ్య హెచ్చరించరు. మండలంలోని జొన్నగిరిలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల వసూళ్లు సోమవారం చేపట్టారు. బిల్లులు చెల్లించని వారి ఇళ్లకు ఉన్న విద్యుత్ కనెక్షన్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండతో పాటు దేవనకొండ, తుగ్గలి, మద్దికెర మండలాల్లో ఈనెలకు పెండింగ్‌లో మొత్తం రూ.63 లక్షలు ఉన్నాయని, ఆ బిలులు మొత్తం చెల్లించకపోతే కనెక్షన్‌ను తొలగిస్తామని హెచ్చరించారు. అలాగే అక్రమ కనెక్షన్లు ఉంటే వాటిని తొలగించడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

'పంటల బీమాను ఖాతాల్లో జమచేయాలి'

దేవనకొండ: 2016 సంవత్సరం పంటల బీమాను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర సమితి సభ్యుడు జగదీశ్ డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పత్తికొండ, మద్దికెర, తుగ్గలి మండలాలకు ఎకరాకు రూ.8వేలు ప్రకటించి దేవనకొండకు మాత్రం రూ.3800లు మాత్రమే ప్రకటించడం చాలా దారుణమన్నారు. ప్రకటించిన పంటల బీమా కూడా ఇంతవరకు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమకాలేదన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మల్లన్న, ఆంజనేయులు, బసవరాజు, వెంకటేశ్వర్లు, మహమ్మషరీఫ్, కౌలుట్ల, వీరన్న తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

నిమజ్జనానికి నీరు కరువాయె

మద్దికెర: మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం చేశారు. కాలువలు, కుంటల్లో నీరు లేక పోవడంతో ఒట్టి నేలల్లోనే వినాయకులను నిమజ్జనం చేశారు. మరికొంత మంది సుదూర ప్రాంతాల్లోని వ్యవసాయ కాలువల్లో నిమజ్జనం చేశారు.


కాలువలో నీరు లేక ఇలా..

'ఆదాయం పెంచేందుకు కృషి'

మద్దికెర: పెరవలి గ్రామంలోని రంగనాథస్వామి దేవాలయ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని దేవాలయ చైర్మన్ బారిక అంజినయ్య, సర్పంచ్ వెంకటవర్మ అన్నారు. సోమవారం పెరవలి దేవాలయ ప్రాంగణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ ఏడాది మొదటి సారిగా టెంకాయ వేలం పాట నిర్వహించారు. టెంకాయ వేలంపాటలో నాగరాజు అనే వ్యక్తి రూ.1.74 లక్షలకు పాట పాడాడు. అలాగే దేవాలయంలో క్యాంటిన్‌కు రూ.6వేలు చంద్రశేఖర్ అనే వ్యాపారి పాట పాడారు. టెంకాయ వేలంపాటదారుడు 2017-18 సంబంధించి ఈనెల వేలం నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో వేలం పాటలు

పోలీసులను బెదిరించినవారిపై కేసు నమోదు : ఎస్ఐ

గోనెగండ్ల: గోనెగండ్ల పోలీసులను చంపుతామని బెదిరించినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. అల్వాల గ్రామంలో వినాయక భక్త బృందం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఆదివారం రాత్రి పోలీసుల అనుమతి లేకుండా డీజేలను ఏర్పాటు చేయటంతో కానిస్టేబుళ్లు వీరేష్, వెంకటేశ్వర్లు అడ్డుకున్నారన్నారు. ఆగ్రహించిన గ్రావస్థులు మిమ్మల్ని చంపుతాని, గ్రామం దాటి ఎలా వెళ్తారో చూస్తామని బెదరించారని తెలిపారు. విషయం తెలుసుకున్న తాను అల్వాలకు చేరుకొని వినాయక బృందం సభ్యులతో మాట్లాడినా వినకపోవటంతో కేసు నమోదు చేశామన్నారు.

చినుకు పడితే చిత్తడే..!

- డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేక ఇబ్బందులు
- నీటిమూటలు గానే మారిన హామీలు

గ్రామాల్లోని వీధులు వర్షం కురిస్తే చాలు చిత్తడిగా మారుతున్నాయి. నందవరంలో మండలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవటంతో ఇబ్బందులు తప్పటం లేదు. ప్రజాప్రతినిధుల హామీలు నీటి మూటలుగా మిగిలాయి. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు.


జగ్గాపురంలో జలమయమైన ప్రధాన రహదారి

నందవరం: చినుకు పడితే చాలు పల్లెల్లోని వీధులు చిత్తడిగా మారుతున్నాయి. మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేవు దీంతో కొద్దిపాటి వర్షానికే రోడ్లు మురుగు కాలువలను తలిపిస్తున్నాయి. వర్షపు నీరు రోడ్లపైనే నిలిచిపోతోంది, దీనికి తోడు డ్రైనేజీ నీరు కూడా కలుస్తుండటంతో దోమలు వ్యాప్తి చెంది గ్రామస్థులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇటీవల మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు నిర్మిస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇచ్చిన హామీలు నీటిమూట లుగానే మిగిలిపోయాయి.

ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

మండలంలోని హాలహర్వి, జగ్గాపురం, బాపురం, నాగలదిన్నె, ఇబ్రహీంపురం, నదికైరవాడి గ్రామాల్లో వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగ్గాపురం గ్రామంలోని ప్రధాన రహదారి దుస్థితిని చూసిన ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అందుకు నిధులను కూడా విడుదల చేస్తున్నట్లు గ్రామ సభలో బహిరంగంగానే పేర్కొన్నారు. ఇంతవరకు నిధులు రాలేదు, దంతో రోడ్ల నిర్మాణం మొదలుకాలేదు.

రహదారి మురికి గుంటలా మారింది



చినుకు పడితే చాలు మా గ్రామ ప్రధాన రహదారులన్నీ బురదమయంగా మారుతున్నాయి, సీసీ రోడ్డు, డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోంది. అధికారులు డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి.
- చిన్న ఈరన్న, మాజీ ఎంపీటీసీ జగ్గాపురం.

దోమల బెడద ఎక్కువ

గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద ఎక్కువైంది. అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలి.**- నరసరాజు, జగ్గాపురం**

ఇటీవల వర్షాలకు..

మండలంలో 73 మీ.మీ వర్షపాతం నమోదైంది. వర్షపునీరు రోడ్లపై నిలిచిపోవటంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు నాయకుడు బీజీ మాదన్న మృతి

ఎమ్మిగనూరు: సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న(76) సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. మండలంలోని కె. తిమ్మాపురం గ్రామానికి చెందిన బీజీ మాదన్న వ్యవసాయ నేపథ్యంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. ఐదో తరగతి వరకు చదివారు. 1972వ దశకంలో కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడయ్యారు. 1975 నుంచి పూర్తి స్థాయి కార్యకర్తగా పనిచేస్తూ గ్రామస్థాయి నాయకుడిగా, రైతు సంఘం నాయకుడిగా గుర్తింపు పొందారు. అంతేగాక ఈ ప్రాంత వాసులకు పాల మాదన్నగా సుపరిచితుడిగా పేరుగాంచాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తాలుక, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపు పొందారు. పార్టీలో చేరినప్పటీ నుంచి ఇప్పటీ వరకు కార్మికుల, కర్షకుల, రైతుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ ఎంతోమంది కిందిస్థాయి కార్యకర్తలను కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా తయారు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ వచ్చారు. ఈయన మృతి పట్ల సీపీఐ నాయకులు మునిస్వామిగౌడు, సత్యన్న, బసన్న, భాస్కర్ యాదవ్, ప్రకాష్, బషీర్‌ఆహ్మద్, తిమ్మగురుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తమ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, విజేంద్ర, రంగస్వామి తెలిపారు.

పట్టణంలో జీఐఎస్ సర్వే..


జీఐఎస్ సర్వే చేస్తున్న మున్సిపల్ అధికారులు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో అధికారులు సోమవారం జీఐఎస్ సర్వే చేపట్టారు. మున్సిప కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘం సమగ్రాభివృద్ధి కోసం, ప్రకృతి వైఫరీత్యాలను ఎదుర్కోనేందుకు ఉపగ్రహ ఛాయచిత్రం ఉప యోగించి జీఐఎస్ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు, సేవలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రజలు సర్వే కోసం వచ్చే అధికా రులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజరు రంగస్వామి, టీపీఎస్ నాగరాజు, ఇన్‌చార్జీ ఆర్వో రంగన్న, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

అయ్యో.. వినాయకా


తేలిన వినాయక విగ్రహాలు

మూడు రోజులుగా పూజలందుకున్న వినాయకున్ని ఆదివారం నిర్వాహకులు దిగువ కాలువలో నిమ జ్జనం చేశారు. అయితే ఈ విగ్రహాలు పెద్దవిగా ఉండటంతో కాలువలో మునగలేకపోయాయి. ఉదయం విగ్రహాలన్నీ బయటకు తేలుతూ కనిపించాయి.
- ఎమ్మిగనూరు టౌన్

'యుక్తవయస్సు బాలికలకు అవగాహన కల్పించాలి'

నందవరం: యుక్త వయస్సులో ఆరోగ్యం పట్ల బాలికల కు అవగాహన కల్పించాలని సమతా సొసైటీ జిల్లా రీసోస్ పర్సన్ కళావతి, సభ్యురాలు శివమ్మ తెలిపారు. సోమవారం ముగతి జెడ్పిహెచ్ స్కూల్‌లో బాల సంఘం మీటింగ్ జరిగింది. యుక్త వయస్సులో ఆరోగ్యం, వెరెంటేషన్, జెండర్ ట్యాగింగ్ అనే మూడు అంశాలపై పాఠశాల స్థాయిలో 285మంది విద్యార్థులకు ఆమె అవగాహన కల్పించారు. బహిష్టు సమస్యల గురించి , వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పౌష్టికాహారం గురించి బాలికలకు వివరించారు. రక్తహీనత వల్ల వచ్చే వ్యాధుల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

నంద్యాలలో గెలుపుతో టీడీపీ నాయకుల సంబరాలు

మిఠాయిలు పంచిన నాయకులు, కార్యకర్తలు

ఎమ్మిగనూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఆదోని రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద బాణ సంచా పేల్చారు. టీడీపీ జిందాబాద్, చంద్రబాబు నాయకత్వం వర్ధిలాల్లి, బీవీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కోండయ్యచౌదరి, టీడీపీ పట్టణ నాయకులు రాందాస్‌గౌడు, నరసింహులు మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ పథకాలు భారీ మెజారిటీకీ సంకేతమన్నారు.


విక్టరీ సింబల్‌ను చూపుతున్న టీడీపీ నాయకులు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ఫలితం : గడ్డం


గడ్డం నారాయణరెడ్డి

నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం విజయం 2019 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతమవుతుందని ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ జిమ్మిక్కులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇందుకు నంద్యాల ఉప ఎన్నిక నిదర్శనమన్నారు. దాదాపు 15రోజులు నియోజకవర్గంలో తిష్ట వేసి గ్రామ గ్రామంలో పర్యటించినప్పటికీ లెక్కింపు జరిగిన ప్రతి రౌండులోను తెలుగుదేశం పార్టీ అధిక్యత సాధించడం జగన్‌కు చెంపపెట్టు లాంటిదన్నారు.

నందవరంలో..

నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ప్రజా విజయమని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు చిన్న నరసింహారెడ్డి, రఘుమూర్తి స్వామి, మాజీ జెడ్పిటీసీ ఈరన్నగౌడు, దేశాయి మాధవరావు, రైస్‌మిల్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎల్లెల్సీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల కన్వీనర్ చిన్నరాముడు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, పెద్దరాముడు, లచ్చప్ప నాయుడు, షరీఫ్, విద్యా కమిటీ చైర్మన్ వడ్డె గోపాల్, తెలుగు శీను, సాగునీటి సంఘం అధ్యక్షుడు సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

గోనెగండ్లలో.

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దనేలటూరు, హెచ్. కైరవాడి, వేముగోడు, గాజులదిన్నె, బైలుప్పల, ఆగ్రహారం, గంజహళ్లి, అల్వాల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ప్రభాకర్ నాయుడు, బేతాళ బడేసాబ్, సాగునీటి సంఘం అధ్యక్షులు దరగల మాబు, నూరహ్మద్, కౌలుట్లయ్య నాయుడు, పి.రాముడు, రామాంజినేయుల పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ :

2019లోను తెలుగుదేశం పార్టీదే విజయమని మున్సిపల్ వైస్ చైర్మన్ వైపీఎం కొండయ్య చౌదరి పేర్కొన్నారు. నంద్యాల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపు నిలిచి తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని ఆఖండ మెజారిటీతో గెలిపించా రని తెలిపారు. వైసీపీ మునిగిపోయే పార్టీ అని వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం కలలో మాత్రమేనని స్పష్టం చేశారు.

గిడుగు రామ్మూర్తికి సలాం


గిడుగు రామ మూర్తి

ఎమ్మిగనూరు:
తెలుగు ఆషోద్యమానికి
వెన్నుదన్నుగా..
నిలిచిన ఓ గిడుగు
రామమూర్తీ..
మీకిదే మా వందనం..
తెలుగు వ్యవహారిక భాష వ్యాప్తికై..
కృషి సల్పిన ధీరా !

పండితుల రచనలోని వ్యాకరణ - విరుద్ధ
ప్రయోగాలను ఎత్తిచూపిన వీరా !
ఓ గిడుగు గ్రాంథిక భాషావాదుల పాలిట..
పిడుగు అందుకో మా జోహార్లు !
సంఘసంస్కరణాభిలాష గల మీ
ఇల్లు మాకు పాఠశాలయ్యా !
నవజాతి ఆదివాసీల అభివృద్ధికై కృషి
సల్పారు మీరు
నవర లిపిని, నిఘంటువుని తయారు
చేశారు మీరు
ఓ రామమూర్తీ మీకు మా సలాం

- డి. హసీనాబీ, ఉపాధ్యాయురాలు
ఎంపీపీఎస్, రాంపురం గ్రామం,
మంత్రాలయం మండలం.

పోలీసులను బెదిరించినవారిపై కేసు నమోదు : ఎస్ఐ

గోనెగండ్ల: గోనెగండ్ల పోలీసులను చంపుతామని బెదిరించినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. అల్వాల గ్రామంలో వినాయక భక్త బృందం విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఆదివారం రాత్రి పోలీసుల అనుమతి లేకుండా డీజేలను ఏర్పాటు చేయటంతో కానిస్టేబుళ్ల వీరేష్, వెంకటేశ్వర్లు అడ్డుకున్నారన్నారు. ఆగ్రహించిన గ్రామస్తులు మిమ్మల్ని చంపుతాని, గ్రామం దాటి ఎలా వెళ్తారో చూస్తామని బెదిరించారని తెలిపారు. విషయం తెలుసుకున్న తాను అల్వాలకు చేరుకొని వినాయక బృందం సభ్యులతో మాట్లాడినా వినకపోవటంతో కేసు నమోదు చేశామన్నారు.

చినుకు పడితే చిత్తడే..!

● డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేక ఇబ్బందులు
● నీటిమూటలు గానే మారిన హామీలు

గ్రామాల్లోని వీధులు వర్షం కురిస్తే చాలు చిత్తడిగా మారుతున్నాయి. నందవరంలో మండలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవటంతో ఇబ్బందులు తప్పటం లేదు. ప్రజాప్రతినిధుల హామీలు నీటి మూటలుగా మిగిలాయి. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు.


జగ్గాపురంలో జలమయమైన ప్రధాన రహదారి

నందవరం: చినుకు పడితే చాలు పల్లెల్లోని వీధులు చిత్తడిగా మారుతున్నాయి. మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేవు దీంతో కొద్దిపాటి వర్షానికే రోడ్లు మురుగు కాలువలను తలిపిస్తున్నాయి. వర్షపు నీరు రోడ్లపైనే నిలిచిపోతోంది, దీనికి తోడు డ్రైనేజీ నీరు కూడా కలుస్తుండటంతో దోమలు వ్యాప్తి చెంది గ్రామస్తులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇటీవల మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు నిర్మిస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇచ్చిన హామీలు నీటిమూట లుగానే మిగిలిపోయాయి.

ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

మండలంలోని హాలహర్వి, జగ్గాపురం, బాపురం, నాగలదిన్నె, ఇబ్రహీంపురం, నదికైరవాడి గ్రామాల్లో వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగ్గాపురం గ్రామంలోని ప్రధాన రహదారి దుస్థితిని చూసిన ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అందుకు నిధులను కూడా విడుదల చేస్తున్నట్లు గ్రామ సభలో బహిరంగంగానే పేర్కొన్నారు. ఇంతవరకు నిధులు రాలేదు, దంతో రోడ్ల నిర్మాణం మొదలుకాలేదు.

రహదారి మురికి గుంటలా మారింది



చినుకు పడితే చాలు మా గ్రామ ప్రధాన రహదారులన్నీ బురదమయంగా మారుతున్నాయి, సీసీ రోడ్డు, డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోంది. అధికారులు డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి.
- చిన్న ఈరన్న, మాజీ ఎంపీటీసీ జగ్గాపురం.

దోమల బెడద ఎక్కువ

గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద ఎక్కువైంది. అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలి.- **నరసరాజు, జగ్గాపురం**

ఇటీవల వర్షాలకు..

మండలంలో 73 మీ.మీ వర్షపాతం నమోదైంది. వర్షపునీరు రోడ్లపై నిలిచిపోవటంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు నాయకుడు బీజీ మాదన్న మృతి

ఎమ్మిగనూరు: సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న(76) సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. మండలంలోని కె. తిమ్మాపురం గ్రామానికి చెందిన బీజీ మాదన్న వ్యవసాయ నేపథ్యంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. ఐదో తరగతి వరకు చదివారు. 1972వ దశకంలో కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడయ్యారు. 1975 నుంచి పూర్తి స్థాయి కార్యకర్తగా పనిచేస్తూ గ్రామస్థాయి నాయకుడిగా, రైతు సంఘం నాయకుడిగా గుర్తింపు పొందారు. అంతేగాక ఈ ప్రాంత వాసులకు పాల మాదన్నగా సుపరిచితుడిగా పేరుగాంచాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తాలుక, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపు పొందారు. పార్టీలో చేరినప్పటి నుంచి ఇప్పటి వరకు కార్మికుల, కర్షకుల, రైతుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ ఎంతోమంది కిందిస్థాయి కార్యకర్తలను కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా తయారు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ వచ్చారు. ఈయన మృతి పట్ల సీపీఐ నాయకులు మునిస్వామిగౌడు, సత్యన్న, బసన్న, భాస్కర్ యాదవ్, ప్రకాష్, బషీర్అహ్మద్, తిమ్మగురుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తమ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, విజేంద్ర, రంగస్వామి తెలిపారు.

పట్టణంలో జీఐఎస్ సర్వే..


జీఐఎస్ సర్వే చేస్తున్న మున్సిపల్ అధికారులు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో అధికారులు సోమవారం జీఐఎస్ సర్వే చేపట్టారు. మున్సిప కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘం సమగ్రాభివృద్ధి కోసం, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోనేందుకు ఉపగ్రహ ఛాయచిత్రం ఉప యోగించి జీఐఎస్ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు, సేవలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రజలు సర్వే కోసం వచ్చే అధికా రులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజరు రంగస్వామి, టీపీఎస్ నాగరాజు, ఇన్‌చార్జీ ఆర్వో రంగన్న, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

అయ్యో.. వినాయకా


తేలిన వినాయక విగ్రహాలు

మూడు రోజులుగా పూజలందుకున్న వినాయకున్ని ఆదివారం నిర్వాహకులు దిగువ కాలువలో నిమ జ్జనం చేశారు. అయితే ఈ విగ్రహాలు పెద్దవిగా ఉండటంతో కాలువలో మునగలేకపోయాయి. ఉదయం విగ్రహాలన్నీ బయటకు తేలుతూ కనిపించాయి.
- ఎమ్మిగనూరు టౌన్

'యుక్తవయస్సు బాలికలకు అవగాహన కల్పించాలి'

నందవరం: యుక్త వయస్సులో ఆరోగ్యం పట్ల బాలికల కు అవగాహన కల్పించాలని సమతా సొసైటి జిల్లా రీసోస్ పర్సన్ కళావతి, సభ్యురాలు శివమ్మ తెలిపారు. సోమవారం ముగతి జెడ్పిహెచ్ స్కూల్‌లో బాల సంఘం మీటింగ్ జరిగింది. యుక్త వయస్సులో ఆరోగ్యం, వెరెంటేషన్, జెండర్ ట్యాగింగ్ అనే మూడు అంశాలపై పాఠశాల స్థాయిలో 285మంది విద్యార్థులకు ఆమె అవగాహన కల్పించారు. బహిష్టు సమస్యల గురించి , వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పౌష్టికాహారం గురించి బాలికలకు వివరించారు. రక్తహీనత వల్ల వచ్చే వ్యాధుల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

నంద్యాలలో గెలుపుతో టీడీపీ నాయకుల సంబరాలు

మిఠాయిలు పంచిన నాయకులు, కార్యకర్తలు

ఎమ్మిగనూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఆదోని రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద బాణ సంచా పేల్చారు. టీడీపీ జిందాబాద్, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, బీవీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొండయ్యచౌదరి, టీడీపీ పట్టణ నాయకులు రాందాస్‌గౌడు, నరసింహులు మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి , సంక్షేమ పథకాలు భారీ మెజారిటీకి సంకేతమన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ఫలితం : గడ్డం


గడ్డం నారాయణరెడ్డి

నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం విజయం 2019 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతమవుతుందని ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ జిమ్మిక్కులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇందుకు నంద్యాల ఉప ఎన్నిక నిదర్శనమన్నారు. దాదాపు 15రోజులు నియోజకవర్గంలో తిష్ట వేసి గ్రామ గ్రామంలో పర్యటించినప్పటికీ లెక్కింపు జరిగిన ప్రతి రౌండులోను తెలుగుదేశం పార్టీ అధిక్యత సాధించడం జగన్‌కు చెంపపెట్టులాంటిదన్నారు.


విక్టరీ సింబల్‌ను చూపుతున్న టీడీపీ నాయకులు

నందవరంలో..

నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ప్రజా విజయమని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు చిన్న నరసింహారెడ్డి, రఘుమూర్తి స్వామి, మాజీ జెడ్పిటీసీ ఈరన్నగౌడు, దేశాయి మాధవరావు, రైస్‌మిల్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎల్లెల్సీ డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల కన్వీనర్ చిన్నరాముడు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, పెద్దరాముడు, లచ్చప్ప నాయుడు, షరీఫ్, విద్యా కమిటీ ఛైర్మన్ వడ్డె గోపాల్, తెలుగు శీను, సాగునీటి సంఘం అధ్యక్షుడు సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

గోనెగండ్లలో..

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్దనేలటూరు, హెచ్. కైరవాడి, వేముగోడు, గాజులదిన్నె, బైలుప్పల, ఆగ్రహారం, గంజహళ్లి, అల్వాల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ప్రభాకర్ నాయుడు, బేతాళ బడేసాబ్, సాగునీటి సంఘం అధ్యక్షులు దరగల మాబు, నూరహ్మద్, కౌలుట్లయ్య నాయుడు, పి.రాముడు, రామాంజినేయులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ :

2019లోను తెలుగుదేశం పార్టీదే విజయమని మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైపీఎం కొండయ్య చౌదరి పేర్కొన్నారు. నంద్యాల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపు నిలిచి తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. వైసీపీ మునిగిపోయే పార్టీ అని వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం కలలో మాత్రమేనని స్పష్టం చేశారు.

గిడుగు రామ్మూర్తికి సలాం


గిడుగు రామ మూర్తి

ఎమ్మిగనూరు:
తెలుగు ఆషోద్యమానికి వెన్నుదన్నుగా..
నిలిచిన ఓ గిడుగు రామమూర్తి..
మీకిదే మా వందనం..
తెలుగు వ్యవహారిక భాష వ్యాప్తికై..
కృషి సల్పిన ధీరా !

పండితుల రచనలోని వ్యాకరణ - విరుద్ధ ప్రయోగాలను ఎత్తిచూపిన వీరా !
ఓ గిడుగు గ్రాంధిక భాషావాదుల పాలిట..
పిడుగు అందుకో మా జోహర్లు !
సంఘసంస్కరణాభిలాష గల మీ
ఇల్లు మాకు పాఠశాలయ్యా !
నవజాతి ఆదివాసీల అభివృద్ధికై కృషి సల్పారు మీరు
నవర లిపిని, నిఘంటువుని తయారు చేశారు మీరు
ఓ రామమూర్తి మీకు మా సలాం
- డి. హుసేనాబీ, ఉపాధ్యాయురాలు ఎంపీపీఎస్, రాంపురం గ్రామం, మంత్రాలయం మండలం.